అమృతాంజనవారి
తామరమంధు
Amrutanjan
RING WORM OINTMENT
— అన్ని చర్మ వ్యాధులకు

ఆంధ్రపత్రిక

అమృతాంజనము
అన్ని నొప్పులకు దివ్యామృతము
AMRUTANJAN

319485

The Andhra Patrika - Madras సంపుటం 44. సంచిక 37 - FOUNDER: DESODHARAKA K NAGESWARA RAO - గురువారం 9-5-1957 Reg. No. M. 1118 6 పేజీలు 7 నయాపైసలు

ఆంధ్రప్రదేశ్ అంతటికీ ఒకే కాంగ్రెసు సంఘం

ఎన్నికలలో బలపరచిన వారికి సంస్థలో స్థానం

విరుద్ధంగా ప్రచారంచేసిన కాంగ్రెసు వారిమీద క్రమశిక్షణ చర్య

25, 26 తేదీలలో అధిష్ఠానవర్గ నిర్ణయం

("ఆంధ్ర పత్రిక" ప్రతినిధి)

న్యూఢిల్లీ, మే 7: క్రిందటి ఎన్నికలలో కాంగ్రెసుకు అనుకూలంగా పనిచేసిన కాంగ్రెసేతరులను సంస్థలో కార్యకర్త సభ్యులుగా చేర్చుకునే విషయమై, ఈ నెల 25, 26 తేదీలలో ఇక్కడ సమావేశం అయ్యే కాంగ్రెసు అధిష్ఠానవర్గం నిర్ణయం జరుపుతుందని తెలుస్తున్నది. కొత్తవారిని కార్యకర్త సభ్యులుగా చేర్చుకొనే విషయంలో అమలులో ఉన్న నిర్బంధాలు సడలించడం గురించి, కాంగ్రెసు సంస్థ పటిష్టం చేయడానికి మార్గాలు అన్వేషించడానికి అధిష్ఠానవర్గంవారు సమాలోచనలు జరుపుతారు.

క్రిందటి ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులకు విరుద్ధంగా పనిచేసిన కాంగ్రెసువారిమీద క్రమశిక్షణ చర్య జరిపే విషయంకూడా అధిష్ఠానవర్గం పరిశీలించనున్నారు.

అఖిల భారత కాంగ్రెసు సంఘం న్యూఢిల్లీలో జూన్ 1, 2 తేదీలలో సమావేశం అవుతుందని కాంగ్రెసు సంఘ కార్యాలయం ప్రకటించింది.

ప్రదేశ్ కాంగ్రెసు సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు మే 30, 31 తేదీలలోఇక్కడ ఉమ్మడి సమావేశం కానున్నారని కూడా ఆ ప్రకటనలో ఉన్నది.

పటిష్టం చేయడానికి మార్గాలు

ఈ సమావేశాలలో క్రిందటి ఎన్నికల ఫలితాలు కూలంకషంగా పరిశీలించడం జరుగుతుంది. దేశంలో వివిధ ప్రాంతాలలో కాంగ్రెసు అభ్యర్థులకు ఓటులు పంచబడించిన పరిస్థితి దృష్ట్యా కాంగ్రెసు సంస్థను తిరిగి పటిష్టం చేయడానికి తగు మార్గాలు అన్వేషించడం జరుగుతుంది.

కాంగ్రెసు అధికారికత్వం పోటీకి నియమించిన అభ్యర్థులకు విరుద్ధంగా పనిచేసిన కాంగ్రెసువారిమీద క్రమశిక్షణ చర్య జరిపే విషయం పరిశీలించి తగు నిర్ణయానికి రావడం అవుతుంది. కాంగ్రెసు అగ్రనాయకులు ఇటీవల సంస్థను బలపరచే విషయమై తీవ్రంగా ఆలోచిస్తున్నారు.

కాంగ్రెసు అభ్యర్థులను ఎన్నికలలో బలపరచిన వారిని కాంగ్రెసులో కార్యకర్తసభ్యులుగా చేర్చుకొనే నిమిత్తం ఆ సంబంధమైన నిర్బంధాలు సడలించాలనే ప్రతిపాదన ఒకటి ఆలోచనలో ఉన్నది.

దేబర్ సూచన

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. దేబర్ ఇటీవల కేరళలో పర్యటించారు. ఆ సందర్భంలో క్రిందటి ఎన్నికలలో కాంగ్రెసులో ప్రాథమిక సభ్యులుగా కూడా లేకుండినవజమలు పలువురు మనోశ్చాంచలతో కాంగ్రెసు తరఫున పనిచేశారని ఆయన తెలుసుకొన్నారు. ఈ విషయమై శ్రీ దేబర్ ఒక వివరణ పత్రంలో ఇలా సూచించారు: "ఇక మీదట కాంగ్రెసు సంస్థకు సంబంధించిన కార్యకలాపాలలో ఈ కొత్త బిగాలవారికి అవకాశం కల్పించకపోవడం పొరపాటు కాగలదు. కాంగ్రెసుసంస్థ అట్టి పొరపాటు చేయకూడదు."

కార్యకర్తసభ్యులుగా చేరడానికి ముందు రెండు సంవత్సరాలపాటు ప్రాథమిక సభ్యులుగా ఉండాలన్న నిర్బంధం అట్టివారి విషయంలో సడలించడం సాధ్యమని తెలుస్తున్నది.

కార్యకర్తల పదవులు పరిమితం

కాంగ్రెసు కార్యకర్తలకు రాష్ట్ర పదవులు కలిగివుండరాదని నిషేధించే విషయమై ప్రదేశ్ కాంగ్రెసు సంఘాల అధ్యక్ష కార్యదర్శుల సమావేశంలో నిర్ణయం జరుగవచ్చు.

పార్లమెంటు సభ్యులు, రాష్ట్ర శాసనసభల సభ్యులు పరిషత్తులకు సంబంధించిన కాని ఇతర సంస్థలకు కాని అధ్యక్షులుగానూ, ఉపాధ్యక్షులుగానూ ఉండరాదని, ప్రదేశ్ జిల్లా కాంగ్రెసు సంఘాలలో పదవులు స్వీకరించరాదని నిషేధించడం జరుగవచ్చు.

అవాడు అధికారము ప్రతిష్ఠ కలిగిన పదవులు కొలదిమంది వ్యక్తులు గుత్తకు తీసుకొనే అవకాశం ఉండదు. పాక్షికమైనంతవరకు పలువురు కాంగ్రెసు కార్యకర్తలు వాటిని పంచుకొనడం జరుగుతుంది.

జర్మనీలో బ్రిటిష్ సైన్యం తగ్గింపు

ప. యూరప్ సమావేశంలో విమర్శిస్తూ తీర్మానం

పారిస్‌బర్గ్, మే 6: జర్మనీలోని బ్రిటిష్ సైన్యాల తగ్గింపుకు అంగీకరించినందుకు పశ్చిమ యూరప్ మండలిని విమర్శిస్తూ, పశ్చిమ యూరప్ "పార్లమెంటు"లో కొందరు ఒక తీర్మానం ప్రతిపాదిస్తున్నారు.

ప్రపంచ ద్రవ్యనిధి, బ్యాంకుల్లో ఘనాకు సభ్యత్వం

అక్రా, మే 7: ప్రపంచ ద్రవ్యనిధిలోనూ, ప్రపంచబ్యాంకులోనూ ఘనాకు సభ్యత్వం యివ్వడానికి ఆదేశాలు గవర్నర్లు సమ్మతించారు.

వెంటనే కలసిపోవాలని తెలంగాణా శాఖ నిర్ణయం

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, మే 8: "ఆంధ్ర ప్రదేశ్ అంతటికీ కలిపి ఒకేఒక రాష్ట్ర కాంగ్రెసు సంఘం ఉండాలి. ఒకేఒక ప్రదేశ్ కాంగ్రెసును రూపొందించడానికి అవసరమైన ఏర్పాట్లను చేసే అధికారం ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునికి ఇస్తున్నాము." అని హైదరాబాదు (తెలంగాణా) ప్రదేశ్ కాంగ్రెసు సర్వసభ్య సమావేశం నిన్న తీర్మానించింది. సమావేశానికి శ్రీ నూకల నరోత్తమరెడ్డి అధ్యక్షత వహించారు.

హైదరాబాదు, ప్రదేశ్ కాంగ్రెసును వెంటనే ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుతో కలిపివేసే తీర్మానానికి అనుకూలంగా 62, వ్యతిరేకంగా 14 వోట్లు వచ్చినవి.

తెలంగాణాకు ప్రత్యేక ప్రాంతీయ సంఘం ఏర్పాటుచేయవలసినదిగా కోరే తీర్మానానికి అనుకూలంగా 56 మంది, వ్యతిరేకంగా 15 మంది వోటు చేశారు. తటస్థుల వోట్లు లెక్కలో తీసుకోనవసరం లేదని అధ్యక్షుడు నిర్ణయించినందున వాటిని లెక్కలోకి తీసుకోలేదు. మొత్తం 108 గురు సభ్యులకూగాను 90 మంది పరిషత్తుకు వచ్చారు. పత్రికల ప్రతినిధులను సభలోకి రానివ్వలేదు.

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, ప్రానిక పరిపాలనాశాఖ మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ఆంధ్ర కాంగ్రెసు సహాయ కార్యదర్శి శ్రీ పిడతల రంగారెడ్డి ప్రత్యేకాహ్వానితులుగా సభకు హాజరైనారు.

5 గంటల చర్చలు

సభలో దాదాపు రెండు గంటలసేపు చర్చలు జరిగినవి. రాష్ట్రమంతటికీ ఒకే ఒక ప్రదేశ్ కాంగ్రెసును ఏర్పాటు చెయ్యాలనే తీర్మానాన్నీ, తెలంగాణాకు ప్రాంతీయ కాంగ్రెసు అవసరమనే తీర్మానాన్నీ ఒకే ఒకసారి సమావేశంలో ప్రతిపాదించారు. కాని, చర్చల తరువాత ఈ రెండు తీర్మానాలనూ విడివిడిగా వోట్లకు తీసుకున్నారు. విలీనీకరణ తీర్మానాన్ని విద్యుచ్ఛక్తి శాఖమంత్రి శ్రీ కె. వి. నరసింగరావు సభలో ప్రతిపాదించారు. ప్రణాళికలశాఖ మంత్రి శ్రీ వట్టూరి బసవరాజు బలపరిచారు.

తీర్మానం పూర్తి పాఠం ఇట్లా ఉన్నది "హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెసునూ, ఆంధ్ర కాంగ్రెసునూ వెంటనే కలిపివెయ్యాలి. ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షునితో సంప్రదించి ఆంధ్ర ప్రదేశ్ అంతటికీ కలిపి ఒకే ఒక ప్రదేశ్ కాంగ్రెసును రూపొందడానికి అవసరమైన ఏర్పాట్లను వెంటనే చేసే అధికారం హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడికి ఇస్తున్నాము."

"తెలంగాణా ప్రాంతం సమగ్రంగా అభివృద్ధి చెందడానికి అనుగుణంగా, ఏర్పడబోయే ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసులో లోబడి పని చేసేటట్లు తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెసు సంఘాన్ని ఏర్పాటు చేయడం అవసరం."

మూడు రకాల అభిప్రాయాలు

సమావేశంలో జరిగిన చర్చలలో ఈ క్రింద వివరించిన మూడు రకాల అభిప్రాయాలూ వెలువడినవని తెలిసింది. (1) ఒకే ఒక ప్రదేశ్ కాంగ్రెసు సంఘం ఏర్పాటు కావాలి. ప్రాంతీయ కాంగ్రెసు సంఘం కూడా ఉండాలి. (2) ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలకు విడి విడిగా ప్రదేశ్ కాంగ్రెసు సంఘాలుండాలి. ఈ తీర్మానం ఓడిపోగా—తెలంగాణాకు ప్రాంతీయ కాంగ్రెసు సంఘం ఉండాలని ఈ వర్గంలో కొందరు వాదించారు. (3) ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలు రెండింటికీ కలిపి ఒకే ఒక ప్రదేశ్ కాంగ్రెసు సంఘం ఉండాలి. ప్రాంతీయ సంఘం కూడదు.

శ్రీ రాజలింగం అభ్యంతరం

హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం ఏప్రిల్ 20 వ తేదీన తయారు చేసిన తీర్మానాన్నే చర్చకు తీసుకోవాలిగాని సభ జరగబోయేముందు సభ్యులకు కొత్తగా అందచేసిన తీర్మానాన్ని సభలో ప్రతిపాదించడం సక్రమం కాదని ఒకే ఒక ప్రదేశ్ కాంగ్రెసు సంఘం ఏర్పడాలనే తీర్మానం సమావేశంలో చర్చకు వచ్చినప్పుడు శ్రీ ఎస్. ఎస్. రాజలింగం ఆక్షేపణ తెలియచేశారట. ఏప్రిల్ 20 వ తేదీన హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం ఆమోదించిన తీర్మానం ఇట్లా ఉన్నది: "రాష్ట్ర మంతటిలోనూ కాంగ్రెసు సంస్థ ఒకే ఒక విధంగా, సమగ్రంగా అభివృద్ధి చెందడానికి ఆంధ్ర ప్రదేశ్ అంతటికీ కలిపి ఇక ఒకే ఒక ప్రదేశ్ కాంగ్రెసు సంఘం ఏర్పడడం అవసరమని ఈ సమావేశం అభిప్రాయపడుతోంది. హైదరాబాదు, ఆంధ్ర కాంగ్రెసు సంఘాలను త్వరగా కలిపి వేయడానికి కృషి చేయవలసినదిగా సర్వసభ్య సమావేశానికి ఈ సమావేశం విన్నవిస్తున్నది."

కార్యవర్గం ఆమోదించిన తీర్మానానికి విభిన్నంగా మళ్ళీ ఒక తీర్మానాన్ని తయారు చేస్తే దానికి కూడా కార్యవర్గం ఆమోదాన్ని పొందటం అవసరమని శ్రీ రాజలింగం వాదించారట. అది కాక ఒకే ఒక ప్రదేశ్ కాంగ్రెసు సంఘాన్ని ఏర్పాటు చేయడానికీ, ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షునితో సంప్రదింపులు జరపడానికీ హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునికి అధికారం ఇవ్వవలసినదిగా కోరుతూ కార్యవర్గ తీర్మానానికి ఒక సవరణను కూడా ఆయన సూచించారు.

(4 వ పుట చూడుడు)

ప్రపంచ ఆరోగ్య సంస్థలో చైనాకుస్థానం

ఇచ్ఛితీరాలని భారత ప్రతినిధి హెచ్చరిక

కొలంబో, మే 7: అరవై కోట్ల జనభాగల చైనాను గుర్తించకుండా ఉండడం సాధ్యం కాదని, ఈ దేశ సంక్షేమం ప్రపంచానికీ, ముఖ్యంగా పరిసర దేశాలకూ ఎంతో ముఖ్యమయిన విషయమనీ అందువల్ల చైనాకు ఆరోగ్య సంస్థలో సభ్యత్వం ఈయాలనీ ప్రపంచ ఆరోగ్య సంస్థ పదవ సమావేశంలో మాట్లాడుతూ భారత ప్రతినిధి శ్రీ ఎ. లక్ష్మణస్వామి మొదలియార్ హెచ్చరించారు. పరితోటి సంబంధం లేకుండా చైనాను ఈ సంస్థ గుర్తించాలన్నారు. ఈ ప్రతిపాదనను కాంగ్యో, యుగోస్లావియా, ఇండోనీషియా, పోలండ్ రష్యా ప్రతినిధులు సమర్థించారు.

తమ ప్రభుత్వమే చైనా ప్రజలకు నిజంగా ప్రాతినిధ్యం వహించే ప్రభుత్వమనీ, ఆరోగ్య సంస్థలో రాజకీయ దురూహం రేపడం తగదనీ ఫారోజ్ఖా ప్రతినిధి శ్రీ టి. పి. లియా అన్నారు. ఈయన ప్రకటనను అమెరికా, టర్కీ, కొరియా ప్రతినిధులు సమర్థించారు.

ఎవ్వరూ ఏమీ ప్రతిపాదనలు చేయనందువల్ల పథ్యుల ప్రకటనలను రికార్డు చేస్తామని అధ్యక్షుడు తెలిపారు.

బ్రిటన్ సూచనకు అమెరికా వైముఖ్యం

వాషింగ్టన్, మే 7: చైనాతో వ్యాపారంపై నిర్బంధాలను సడలించాలి అంటూ బ్రిటన్ చేసిన సూచనలు చూడు మీరినాయని అమెరికా బ్రిటన్‌కు తెలియ పరిచింది.

నిర్బంధాలను కొంత సడలించడానికైనా అమెరికా సిద్ధంగా ఉంటుందికాని, బ్రిటన్ సూచనలు సమ్మతం కావుట.

రష్యాతో వ్యాపారంపై అంతకన్నా లేని నిర్బంధాల స్థాయికి చైనాతో వ్యాపారంపై నిర్బంధాలను కూడా సడలించాలని బ్రిటన్ కోరింది.

బ్రిటన్ సూచనలను అమెరికా అభ్యంతరాలను, చైనాతో వ్యాపార విషయమై ఏర్పడిన ప్రత్యేక సంఘం త్వరలో పారిస్‌లో చర్చిస్తుంది.

వడదెబ్బవల్ల పోలీసు ఉద్యోగి మృతి

నెల్లూరు, మే 8: నెల్లూరు పట్టణ పోలీసుస్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా ఉన్న శ్రీ చంద్రయ్య ఈరోజు ఉదయం వడదెబ్బవల్ల ఆకస్మికంగా మృతి చెందారు. ఆయన మామూలుగా పోలీసుస్టేషన్‌కు హాజరైనారు. కొంత సేపటికి దాహంగా ఉన్నదని చెప్పి నీరు త్రాగారు. అంతలో పడిపోయారు. ఆస్పత్రికి తీసుకొని వెళ్ళుతూఉండగా దారిలో ప్రాణం విడిచిపెట్టారు. ఆయనకు భార్య, అయిదుగురు మగ పిల్లలు, పృగురాలు అయిన తల్లి ఉన్నారు. ఇక్కడి ఎండలు అధికంగా ఉన్నవి. (స్వ. వి.)

ప్రభుత్వాలతో పాటు తప్పొప్పులుకూడ మారితే

శాసనసభలో మీమాంస

హైదరాబాదు, మే 7: "గత ప్రభుత్వం చేసిన నిర్ణయాలు తప్పని ఈ ప్రభుత్వమూ, ఈ ప్రభుత్వంచేసేవి తప్పని మున్ముందువచ్చే ప్రభుత్వమూ అంటూంటే ఇక పరిపాలనా నిర్వహణ సంగతి ఏమిటన్న" సమస్యపై ఆంధ్ర శాసన సభలో జిజ్ఞాస జరిగింది.

దేవాదాయ ధర్మాదాయాల శాఖలో కార్య నిర్వహణోద్యోగులుగా నియమించడానికి అర్హులని కొంతమంది అభ్యర్థులను లోగడ నిర్ణయించారు. వారిసంగతి ఏమైందని శ్రీ బి. వి. శివయ్య అడుగగా అనియమకాలను రద్దుచేయలేదని దేవాదాయ ధర్మాదాయాలశాఖ మంత్రి చెప్పారు. ఆ వ్యవహారాన్ని పరిశీలిస్తామన్నారు. అంతలో ముఖ్య మంత్రి కల్పించుకుని ఇట్లా చెప్పారు "నిబంధనలను అతిక్రమించి, దరఖాస్తులగడువు దాటిపోయిన తరువాతకూడా అప్పగు చేసిన నిర్ణయాలలో కొన్ని ఉన్నవి. కొన్ని అక్రమాలు జరిగినవి. అందువల్ల వాటిని నిలిపివేసి వ్యాజ్యశాఖ పరిశీలనకు పంపించాము."

కాని పై శ్రీ బి. వి. శివయ్య ఇట్లా అడిగారు. "గత ప్రభుత్వం చేసినవి తప్పఅని ఈ ప్రభుత్వమూ, ఈ ప్రభుత్వం చేసినవి తప్పఅని ఇకముందు వచ్చే ప్రభుత్వమూ అంటూంటే ఇక పరిపాలన సంగతి ఏమి కావాలి?"

జ-ఒక అధికారి లేదా ఒక వ్యక్తి చేసిన తప్పును ప్రభుత్వం చేసిన తప్పు అని అనటం సమంజసం కాదు. ఆ పాపమంతా అవ్యక్తికి, అది అందరికీ అంటగు.

కార్మిక సహకారసంఘాలు

సహకార బ్యాంకులకు అనుబంధంగా ఆంధ్ర ప్రాంతంలో 82 కార్మిక సహకారసంఘాలు (కంట్రాక్టు పనిచేసే), తెలంగాణా ప్రాంతంలో ఒక సంఘమూ ఉన్నదని శ్రీ జి. వాగ్వేశ్వరరావు ప్రశ్నకు కార్మికశాఖ మంత్రి సమాధానం చెప్పారు. వాటికి అప్పులను ఇచ్చే వ్యవహారం ఆరంభాలకూ, బ్యాంకులకూ సంబంధించినదని కూడా మంత్రి అన్నారు.

ఆంధ్రలో సంగీత నాటక పరిషత్తు ఏర్పడనందుకు రాజమన్నారు విచారం

మద్రాసు, మే 8: అన్ని రాష్ట్రాలు సంగీత నాటక (అకాడెమీ) కళాసంఘానికి శాఖలు ఏర్పాటు చేసుకొని కేంద్ర సహాయాన్ని వినియోగించుకుంటుంటే ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం ఇంతవరకు ఏర్పడక పోవటం విచారంగా వుందని ప్రధాన న్యాయమూర్తి శ్రీ పాకాల వెంకట రాజమన్నారు ఇవ్వాళ ఆంధ్ర పత్రిక ప్రతినిధితో చెప్పారు.

"ఈ సందర్భంలో పలుమార్లు శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారికి చెప్పాను వారు ముసాయిదా నిబంధనలని అడిగారు. పంపాను. కాని ఎందుకో ఇంతవరకు పనిమాత్రం పూర్తి కాలేదు." అని శ్రీ రాజమన్నారు అన్నారు.

"ఏంకలవ ఏర్పడలేదు? అంగుళూ ఎవరువుండాలనేది తేలకనా" అని అడగగా "అంతేకంటే విశేషం మనలో ఏముంటుందని"వారు అన్నారు.

భారతీయ ఆదిమ జాతి సేవక సంఘం ఆధ్వర్యాన కోరాపుట్టీ (ఒరిస్సా)లో జరిగిన అఖిలభారత గిరిజన సంక్షేమ మహాసభను గత నెల 29 వ తేదీన కేంద్రప్రభుత్వ కేబినెట్ మంత్రి శ్రీ గోవిందవల్లభపంత్ ప్రారంభించారు.

జమాబందికి జూలై 15 పరకూ వ్యవధి

రెవెన్యూశాఖచే సెటిల్‌మెంటు లెక్కల మార్పు

గ్రామోద్యోగులకోర్కెలు తీర్చుతున్నట్లు సంఘాధ్యక్షుని ప్రకటన

విజయవాడ, మే 7: లెక్కలు తయారు కాకుండా ఉన్న సందర్భాలలో జమాబందికి జూలై 15 వ తేదీ వరకు వ్యవధి ఇవ్వాలని జిల్లా కలెక్టర్లకు సూచించినట్లు ప్రభుత్వం తెలియపరచినదని ఆంధ్రరాష్ట్ర గ్రామోద్యోగుల సంఘ అధ్యక్షుడు శ్రీ మండలి వెంకటస్వామినాయుడు ప్రకటించారు.

రాష్ట్ర సంఘ కార్యనిర్వాహక వర్గంవారు ఏప్రిల్ 22 వ తేదీని విజయవాడలో సమావేశమై, గ్రామోద్యోగుల ఇబ్బందులు గురించి ప్రభుత్వానికి నివేదించడానికి ప్రతినిధి వర్గాన్ని పంపడానికి నిశ్చయించారు. ఈ నిర్ణయానుసారం రాష్ట్ర సంఘ ప్రతినిధి వర్గంవారు ఈ నెల 2 నుంచి 5 వ తేదీ వరకు రెవెన్యూ బోర్డు సభ్యులితోను, రెవన్యూ శాఖ కార్యదర్శితోను హైదరాబాదులో చర్చలు జరిపారు.

ప్రభుత్వ ప్రతినిధులు జమాబంది విషయంలో లెక్కలు తయారు కాని ప్రాంతాలలో జూలై 15 లోగా స్థానికాధికారులు తొందరపడవలసిన అవసరం లేదంటూ జిల్లా కలెక్టర్లకు తంతివార్తలద్వారా సూచిస్తున్నట్లు తమకు తెలియపరచారని ప్రతినిధి వర్గనాయకుడు శ్రీ వెంకటస్వామినాయుడు ప్రకటించారు.

జమాబందికి ముందుగా కావలసిన లెక్కలలో (సెటిల్ మెంటు లెక్కలు) చేయవలసిన మార్పులను రెవెన్యూ శాఖాధికారులే చేయాలని, అట్టి మార్పులు చేసినతరువాతనే గ్రామాధికారులు తిరిగి లెక్కలలో (10-1, 10-2 మున్నగునవి) తదనుగుణమైన మార్పులు చేయడం సమంజసమని ప్రభుత్వాధికారులు అంగీకరించారు.

జమాబంది లెక్కలు తయారుచేయడానికి అవసరమైన ఫారములు మున్నగునవి వెంటనే గ్రామాధికారులకు సరఫరా చేయమని స్థానిక అధికారులకు సూచిస్తున్నట్లు కూడా ప్రభుత్వాధికారులు తెలియపరచారు.

లెక్కలు తయారు కానప్పటికీ పిటిషన్ జమాబందికి హాజరు కావాలని గ్రామాధికారులను ఒత్తిడిచేసే స్థానికాధికారులు దానివల్ల కలిగే పరిణామాలకు బాధ్యత వహించవలసి ఉంటుందని కూడా ఆయన హెచ్చరించారు.

గత సంవత్సరాలలో ప్రభుత్వాధికారులు సూచించారు. అందువల్ల లెక్కల తయారుకాని సందర్భాలలో గ్రామాధికారులు జమాబందికి గాను జూలై 15 తరువాత వ్యవధి తీసుకొనవచ్చునని శ్రీ వెంకటస్వామి నాయుడు ప్రకటించారు. ఆయన ప్రకటనలో ఇంకా ఇలా ఉన్నది: "ఈలోగా గ్రామాధికారులు పిటిషన్ జమాబందికి కూడా హాజరు కావలసిన అవసరం లేదు. ఫారములు మున్నగునవి సరఫరా చేయమని స్థానికాధికారులను కోరి, వారు ఇవ్వని పక్షంలో ఆ విషయం రాష్ట్రసంఘం ద్వారా ప్రభుత్వానికి తెలియపరచవచ్చు.

విద్యా వైద్య సౌకర్యాలు

"లోగడ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల ననుసరించి విద్యా వైద్యసౌకర్యాలు కల్పించడంలో స్థానికాధికారులు కొలదిలంబనం చేసినట్లయితే ఆ సంగతి కూడా రాష్ట్రసంఘంద్వారా ప్రభుత్వానికి తెలియపరచదమనీ, ఆ సౌకర్యాలు వెంటనే లభ్యంఅయ్యేటట్లు మూడగలమనీ రెవెన్యూబోర్డువారు తెలియపరచారు.

కమిషన్ ఇచ్చే విషయం

"వ్యవసాయ ఋణాలు వసూలుచేసి పంపుటకుగాను కమిషన్ ఇచ్చే విషయం పరిశీలించి, కమిషన్ ఇవ్వడానికి ఉత్తర్వులు జారీచేయగలమని కూడా రెవెన్యూబోర్డువారు తెలియపరచారు."

రాష్ట్రంలోని గ్రామోద్యోగులు అందరు పైన సూచించిన విషయాలు పాటించి వ్యవహరించాలనీ, రాష్ట్ర సంఘ ఆదేశాలకు విరుద్ధంగా అనుబంధ సంస్థల వ్యవహరించడం సమంజసం కాదని, శ్రీ వెంకటస్వామినాయుడు సూచిస్తున్నారు.

లెక్కలు తయారు కానప్పటికీ పిటిషన్ జమాబందికి హాజరు కావాలని గ్రామాధికారులను ఒత్తిడిచేసే స్థానికాధికారులు దానివల్ల కలిగే పరిణామాలకు బాధ్యత వహించవలసి ఉంటుందని కూడా ఆయన హెచ్చరించారు.

ఓవర్సీర్స్ కోర్సు

ఎస్. ఎస్. ఎల్. సి. విద్యార్థులు (పరీక్ష అయినా లేక కొద్ది మార్కులతేడాతో తప్పిపోయినా లేక 1957 మంచి ఏప్రిల్ పరీక్షకు హాజరయినా) యీ కోర్సును స్వయముగా లేక పోస్టుద్వారా చదువవచ్చును. కాంపోజిట్ మేథమేటిక్స్ చదివియుండ నవసరం లేదు.

1958 ఏప్రిల్ లో ఆంధ్ర, మద్రాసు ప్రభుత్వములచే జరుపబడు సివిల్ ఇంజనీరింగు పరీక్షలకు విద్యార్థులకు తర్ఫీదు యివ్వబడును. కృతార్థులైన అభ్యర్థులు ఓవర్సీర్లుగా లేక డ్రాఫ్ట్‌మెన్‌గా నెలకు రు 70/- మరియు 24/- రూపాయలతో ఉద్యోగము పొంది కొలత్రమేణా రు. 280/- వరకు పొందగలరు. విద్యార్థులకు తగిన ఉద్యోగము లిప్పించుటకు ఈ విద్యాసంస్థ పూచీపడును. పోస్టుద్వారా విద్య నభ్యసించువారికి కూడా ప్రాక్టికల్ క్లాసులు తప్పక యేర్పాటు చేయబడినది. హాస్టలు గలదు.

కంపోజిట్ లెక్కలు చదువనివారికి 29-5-57 తేదీనుండి చదివిన వారికి 24-6-57 నుండి తరువాత క్లాసులు ప్రారంభింపబడును.

ఫీస్ ఇన్ఫర్మేషన్ మరియు దరఖాస్తు ఫారములకు రు. 1/- మనియార్డరుద్వారా ప్రిన్సిపాల్, మద్రాసు ఇంజనీరింగు కాలేజి, 97-స్వామి నాయక్ వీధి, చింతాద్రిపేట, మద్రాసు-2 వారికి పంపి, పొందవచ్చును. మనియార్డరు కూపనులో మీ పేరు, అడ్రసు విధి అక్షరములో వ్రాయండి

పి. జి. బిందు మాధవరావు, బి. ఎస్ సి; బి. ఇ; ఏ ఎం ఐ ఇ. (ఇండియా) ప్రిన్సిపాల్.

భారత 'ఆక్రమణలో' కాశ్మీర్!

అమెరికా గ్రంథాలయం నుండి పటంతొలగింపు

న్యూఢిల్లీ, మే 7: కాశ్మీర్ మన భారత ఆక్రమణ ప్రాంతంగా చిత్రించిన పటాన్ని అమెరికా సమాచార కార్యాలయంలోని గ్రంథాలయంనుండి తొలగించారని ఇక్కడి అమెరికా రాయబార కార్యాలయ ప్రతినిధి తెలిపారు. ఈ పటాన్ని అమెరికాలో ఒకవ్యాపారసంస్థ రూపొందించిందనీ, కొన్ని నెలల క్రితం ఇది తమకు అందిందనీ ఆయన తెలిపారు. బహుశా ఈపటానికీ, అమెరికా ప్రభుత్వ విధానానికీ ఏమీ సంబంధం లేదు. ఈపటంలో ఇలాగు చిత్రించారని మాదృష్టికి తేగానే, దీనిని తొలగించామన్నారాయన. ఈగ్రంథాలయంలో పెట్టే అలాంటిపటాలన్నీ సామాన్యంగా అమెరికా ప్రభుత్వవిధానాలకు అనుగుణంగే ఉంటాయి. కాని పరిశీలనేమీ

ఓవర్సీర్స్-డ్రాఫ్ట్స్‌మన్ కోర్సు
సిటీ టెక్నికల్ కాలేజి-విజయవాడ.
ఎస్. ఎస్. ఎల్. సి. గాని మెట్రిక్యులేట్సుగాని (ప్యాసయినవి, తప్పిపోయినవి) ఈ కోర్సు వ్యవయముగాగాని, పోస్టుద్వారాగాని ప్రాక్టికల్స్‌తో సహా రెండు వత్సరాలు ప్రాస్పెక్టస్, అడ్మిషన్ ఫారములకు రు. 1/-మనియార్డరు పంపుడు. ఈ సంవత్సరమునుండి గుంటూరులో మా బ్రాంచి ప్రారంభించుచున్నాము.
ప్రిన్సిపాల్.

కావలెను

కార్యదర్శి ఉద్యోగమునకు 31-5-57 తేదీలోగా క్రింది సంతకము చేసినవారికి తరగలట్లు తరఫాస్తులు కోరబడుచున్నవి.

జీతము స్కేలు: రు 80-4 A-120 మామూలు అలవెన్సులతో

అర్హతలు: (అ) రెండవ శ్రేణి డిగ్రీ యూనివర్సిటీలో బి.ఏ., లేక బి.కామ్. లేక బి. యస్‌సి. డిగ్రీ పొందినవలయును.

(ఆ) మద్రాసు గవర్నమెంటు ఇనిస్టిట్యూట్ ఆఫ్ కామర్సులో గాని, సెంట్రల్ కోఆపరేటివ్ ఇనిస్టిట్యూట్‌లో గాని, మునిసిపల్ యినిస్టిట్యూటులలో గాని డిప్లొమా కోర్సు జయప్రదముగా అయి ఉండవలెను.

(ఇ) బుక్కీపింగు, బ్యాంకింగు, కోఆపరేషన్, మరియు ఆడిటింగులో గవర్నమెంటు టెక్నికలు పరీక్షలు అయి ఉండవలెను. లేక మద్రాసు మెంబర్సు కోఆపరేటివు యినిస్టిట్యూటు వారు జరుపు పరీక్షలలో పై సబ్జక్టులందు పరీక్షలు అయి ఉండవలెను.

కుదరా: (1) తెలుగు చదువను వ్రాయను తెలిసి యుండవలెను. (2) కట్టవలసిన సెక్యూరిటీ: రొఖము రు 750/- లు; రు 1500/- లు విమ్మతు చేయుమామీ లేనిపక్షి తాకట్టు లేక ఫైడ్ అండ్ జనరల్ యిన్సూరెన్సు కోఆపరేటివు సొసైటీలో 1500/- లకు ఫిడిలిటీ బాండు.

వి. వెంకటరత్నము,
ప్రెసిడెంటు, రామచంద్రపురం సహకార మామిడనవ బ్యాంకు లిమిటెడ్
రామచంద్రపురము (తూ॥గో॥జిల్లా)

వేలంనోటీసు

శ్రీ విజయవాడ డిస్ట్రిక్టు మునిసిఫ్ కోర్టు పైల O. S. 174/56 నంబరు దావాలో శ్రీ కోర్టువారిచే నియమింపబడిన కమీషనరు సైన జాబే పదరు ద్వారా క్లయింటు షెడ్యూలు దాఖలా ఈ క్రింద నుదహరించిన ఆస్తిని పదరు ఆస్తి స్థలమునందు తి 15-5-1957 నేదీ ఉదయం 8.30 గంగీకు వేలం చేయబడును. ముఖ్యమైన షరతులు.-

1. వేలంపాటలో పాల్గొనువారలు ముందుగా కమీషనరుగారివద్దకు 1000లు డిపాజిట్ చేయవలయును.

2. ఎక్కువపాట పెట్టిన వారికిచ్చు పాటకొట్టి చేయబడును. అట్లు తన పేర పాటను కొట్టివేసిన వెంటనే పదరు అభరు పాటదారు పాట మొత్తములో 1/4 వంతు సొమ్మును చెల్లించి కమీషనరుగారివల్ల రసీదును పొందవలయును. మిగతా 3/4 వంతు పాట మొత్తమును తి 30-5-1957వ నేదీ లోపుగా కమీషనరుగారికి చెల్లించి క్రమమైన రసీదు పొందవలయును. అట్లు చేయనియెడల అభరు పాటదారు తాను అప్పటికి చెల్లించిన మొత్తములనుగోల్పోవుటయేగాక అందువల్ల కల్గు యావత్తు నష్టములకు బాధ్యుడగును

తదితర షరతులు, విషయములు కమీషనరుగారి వద్దని తెలుసుకొనవచ్చును.

వేలం ఆస్తి వివరం:-

(కృష్ణాజిల్లా విజయవాడ సబ్ రిజిస్ట్రారువారి యిలాకా విజయవాడ (పాతబస్తీలో) మునిసిపల్ Dor No. 4/808 and 4/882 (ప్రస్తుతపు నెం. 4/889) N.T.S. No 359, కె.విన్యాకాన్ నెం. 2, బ్లాక్ నెం. 8, మునిసిపల్ ఎసెస్మెంటు నెం. 2789 దాఖలా మూడు అయిటములుగా ఉన్న ఆస్తి 400, 2/8 దక్షిణ కోణ కైలాస్యనుగల స్థలము దానిలోని కిర్రీంగులు వగైరాలు.

Note.- ఆస్తియొక్క హద్దులు తక్కిన వివరములను గూర్చి కమీషనరుగారి వద్దకు వడిగి తెలుసుకొనవచ్చును.

ఎ. వి. వెంకటరావు, బి. ఎ బి. ఎల్.
(అడ్వకేటు) కమీషనరు.
"రంగమహాల్"
(కమ్మహాలు ప్రక్క సందులో)
గవర్నరుపేట, విజయవాడ-2

టాగూరు జయంత్యుత్సవాలు

నగరంలో సప్తాహ కార్యక్రమం

మదరాసు మే 7: శ్రీ శ్రీ కవిసార్వభౌమ రవీంద్రనాథ్ టాగూరు 97 వ జన్మదినం. ఈ సందర్భమున మదరాసు టాగూరు అకాడమీ మహాకవి కీ గౌరవార్థం సప్తాహ కార్యక్రమం ఏర్పాటు చేశారు.

శుక్ర పాయంత్రం రాయపేట, మూతన కళాశాలవద్ద పిందరు తీసుకున్న జ్యోతి డబ్ల్యు. ఎస్. కృష్ణస్వామి రాయుడు అధ్యక్షతన ప్రారంభం అయ్యే జయంత్యుత్సవ కార్యక్రమం మే 15 వరకు జరుగుతుంది.

ఈ వుత్సవంతోపాటు టాగూరు అకాడమీ అఖిలభారత సాహిత్య గోష్ఠిని కూడా ఏర్పాటు చేస్తున్నారు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారతీయ భాషలపై జరుగనున్న ఈ గోష్ఠిని మే 10 తేదీన శ్రీ యస్. రఘువీర అయ్యర్ ఉపక్రమిస్తారు. 14 వ తేదీ వరకు జరిగే ఈ గోష్ఠిలో శ్రీయుతులు భాషా సుబ్బారావు, కె. ఎస్. రామస్వామి శాస్త్రి, రామానందసాగర్, ఆచార్య ఆర్. భాస్కరన్, ఆచార్య సైదరలీఖాన్, యం. భట్, చార్లసు నిడుసు వెంకటసీతాపతి, కె. పర్కార్, పి. ఆర్. సుబ్బిరెడ్డి, రాజా, కార్ల వెంకటేశ్వరరావు గోపీచాన్, హరీంద్రనాథ్ చటోపాధ్యాయ పాల్గొంటారు.

ఈ గోష్ఠితోపాటు టాగూరు అకాడమీ ప్రపంచ పుస్తక ప్రదర్శనం ఏర్పాటు చేస్తున్నారు. దీనిని 9 వ తేదీ గురువారం సాయంత్రం శ్రీ హరీంద్రనాథ్ చటోపాధ్యాయ ప్రారంభిస్తారు. వివిధ దేశాలకు, వివిధ భాషలకు చెందిన పుస్తకాలను మాడవచ్చును. అప్పుడే నీవాసారస్వతం, రష్యా అమెరికాల నుంచి పుస్తకాలు అందాయి. బ్రిటిష్ కౌన్సిల్, భారతీయ ప్రచురణలు వారివారి ప్రదర్శనశాలల్లో చూడవచ్చును. మహాకవుల చిత్రాలను, మహాకావ్యాల చిత్రానుకరణలను కూడా ప్రదర్శనంలో ఏర్పాటు చేస్తున్నారు.

రష్యా రాయబారి కార్యాలయంలో సాంస్కృతిక సలహాదారు శ్రీ కెరోవ్ 10 తేదీన ప్రదర్శనాన్ని సందర్శిస్తారని ఢిల్లీనుండి అందిన తంతివార్తా తెలుపుతోంది. 18 తేదీన ప్రదర్శించేందుకు కొన్ని విద్యావిషయక, సాంస్కృతిక సలహ చిత్రాలు పంపుతున్నట్లు కూడా ఆ కథనమందు వుంది. మే 9 నుండి 12 వరకు విద్యావిషయక చిత్ర ప్రదర్శన జరుగుతుంది.

మే 15వ తేదీ మ్యూజియం థియేటర్లలో పైజ్జాకి ప్రదర్శనంతో జయంత్యుత్సవ కార్యక్రమం సమాప్తమౌతుంది.

టాగూరు అకాడమీ జయంతి సందర్భంగా ఇంగ్లీషు, బెంగాలీ, తమిళం, తెలుగు, హిందీ, ఉర్దూలలో ప్రత్యేక సంచికలను ప్రచురిస్తున్నారు.

శనివారి కార్యక్రమం: టాగూరు జయంతి-అధ్యక్షుడు: డబ్ల్యు. ఎస్. కృష్ణస్వామిరాయుడు, వక్తలు: శ్రీ పాటూరు సత్యనారాయణ, శ్రీ కె. ఎస్. రామస్వామిశాస్త్రి.

గ్రంథప్రచురణ కర్తల ఇబ్బందులు

ప్రభుత్వానికి విజ్ఞప్తి

మదరాసు, మే 7: గ్రంథ ప్రచురణ కర్తలు దట్టములక్రింద గ్రంథాలయ రిజిస్ట్రారు, ప్రజాప్రతినిధులు మరియు గ్రంథాలయం, ప్రభుత్వం నిర్ణయించిన శాలువు పారితోషికపు గ్రంథాలయాలకు పంపబడిన పుస్తకాలకు తపాలాఖర్చు రీతుంగా చేయాలనీ, కేంద్ర ప్రభుత్వం పుస్తకాలు పన్నుయేయించాలనీ ప్రభుత్వాన్ని కోరారు.

లిటిల్ ఫ్లవర్ కంపెనీ సలహాదారు శ్రీ వి. కృష్ణస్వామిశర్మ ఈ విషయంలో కృషి చేయవలసిందని లోక్‌సభ సభ్యులకు విజ్ఞప్తిచేస్తూ, గ్రంథాల రిజిస్ట్రేషన్ చట్టం, సార్వజనీన గ్రంథాలయాలకు పుస్తకాల సరఫరా చట్టం క్రింద ప్రచురించిన ప్రతిపుస్తకానికి ఆరుకాపీలు పంపాలనటం న్యాయంగా లేదని అన్నారు.

పుస్తకాలను అచ్చు వేయటానికి ఉపయోగించే విదేశీ కాగితం దిగుమతిని నిషేధించినందువలన చిన్న చిన్న ప్రచురణ కర్తలకు చాలా ఇబ్బందిగావుందని శ్రీ శర్మ తెలిపారు.

దేశీ కాగితం నాణ్యాన్ని ఉత్పత్తిని పెంచాలని, ధరలను తక్కువలో ఉంచాలనీ, కనీసం కొంతకాలంపాటు విదేశీ కాగితాన్ని గ్రంథప్రచురణకు వినియోగించనిన్నాళ్లనీ ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

బొబ్బిలితాలూకా - చెరుకు రైతుల వినతి

బొబ్బిలి, మే 6: తాలూకా చెరుకు రైతుల సంఘ ప్రతినిధివర్గం, 4 వ తేదీన రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ పి తిమ్మారెడ్డిని కలుసుకుని ఈ సంవత్సరం (1957-58) తిమ్మాపురాలలో పంచే చెరుకును బొబ్బిలి, సీతానగరం పంచదార ఫ్యాక్టరీలకు పంపాలనీ, రైతులకు చెరుకు విక్రయంవల్ల వచ్చే ప్రతిఫలాన్ని అలస్యంకాకుండా ఇప్పించాలనీ విజ్ఞప్తి చేశారు.

ప్రతినిధి వర్గంలో శ్రీయుతులు వాసిరెడ్డి కృష్ణమూర్తినాయుడు, కొల్లి మూర్తినాయుడు. టి. లక్ష్మణనాయుడు బి. కే కృష్ణమనాయుడు సభ్యులుగా పాల్గొనారు.

గ్రామాలకు రహదారి సౌకర్యాలు

ప్రజాసహకారానికి మంత్రి సంజీవయ్య విజ్ఞప్తి

కంభం, మే 8: రైతులు పండించే పరుత్తుకు పరిమైన ధర రావాలంటే గ్రామ ప్రాంతాలకు చక్కని రహదారి సౌకర్యాలు అవసరమని ప్రభుత్వం గుర్తించినందుకు శ్రీ నీలం సంజీవరెడ్డి కార్యక్రమాలు ప్రారంభించిందని, ప్రజలు దీటి ప్రయోజనాలను గుర్తించి ప్రభుత్వంతో సహకరించేందుకు ముందుకు రావాలని కార్మికమంత్రి శ్రీ సంజీవయ్య అక్కపల్లిగ్రామంలో గత నెల 26 వ పటకాయిగూళ్ళ-కోవపల్లి రోడ్డు మహాపథను ప్రారంభిస్తూ విజ్ఞప్తి చేశారు.

శ్రీ పిడతల రంగారెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ పోలిరెడ్డి కాలిరెడ్డి పతాకోత్సవం చేస్తూ జాతీయ ప్రభుత్వం సాగిస్తున్న కృషిని వివరించారు. మంత్రి స్వాగతమిస్తూ ఒంగోలు-కోవపట్లి ప్రధాన రోడ్డు నిర్మించాలని, పటకాయిగూళ్ళలో ఉన్నత పాఠశాల నెలకొల్పాలని, పూసలపాడు, కొమరవోలు, కీర్కాలకు జాతీయ విస్తరణ ప్రణాళిక వర్తింపజేయాలని కోరారు.

శ్రీ పంజీవయ్య ప్రారంభంచేస్తూ రైతు పండించే పరుత్తుకు పరిమైన ధర రావాలంటే గ్రామప్రాంతాలకు చక్కని రహదారి సౌకర్యాలుండాలని ప్రభుత్వం గుర్తించి స్థానికాభివృద్ధి పనులు, జాతీయ విస్తరణ ప్రణాళికలు, అమలుపరుస్తోందని ప్రజలు దీటి ప్రయోజనాలు పొందడానికి ముందుకు వచ్చి ప్రభుత్వంతో సహకరించాలని విజ్ఞప్తిచేశారు. ప్రజలు ముందుకు వస్తే ప్రభుత్వం ఏమీచేయ లేదన్నారు. ఈ ప్రాంతంలో రహదార్ల దుస్థితిని గమనించామన్నారు. ప్రస్తుతం ఇక్కడ కలపెట్టిన రోడ్డు నిర్మాణానికి తన సహాయం చేస్తానని హామీ నిచ్చారు.

అధ్యక్షుడు ప్రసంగిస్తూ ప్రభుత్వ పథకాలకు పనులకు ప్రజలు సహకరించాలని కోరారు. శ్రీ కేశవరెడ్డి వందన మర్పించారు.

మావుటూరులో స్వాగతం

మావుటూరులో కంభం-కనిగిపల్లి రోడ్డు మహాపథను శ్రీ సంజీవయ్య ప్రారంభించారు. శ్రీ పిడతల రంగారెడ్డి అధ్యక్షత వహించారు.

మంత్రి ప్రారంభంచేస్తూ మారుమూల గ్రామాల ప్రజలు తమ రహదారి సౌకర్యాలు లేక పడుతున్న బాధలు గమనిస్తున్నామని, తమ సహాయం లభించేటట్లు చూస్తామని చెప్పారు. తెప్పవారుపేట జాతీయ విస్తరణ ప్రణాళిక అభ్యర్థనాధీన పూనిక 2 మైళ్ళ పొడువు రోడ్డు నిర్మాణం పని చూశామని తతిమాపని కూడా పూర్తిఅయ్యేట్లు శ్రద్ధ వహించగలమని హామీనిచ్చారు.

కార్మల గ్రామస్థుల స్వాగత సత్కారాలందుకున్న తరువాత అర్థవీడులో గ్రామపాయక శిక్షణ శిబిరాన్ని సందర్శించారు. శ్రీ జి. వి. రాఘవయ్య శ్రీ రామిరెడ్డి ప్రభృతులు స్వాగతమిచ్చారు. శ్రీ పిడతల రంగారెడ్డి అధ్యక్షత వహించారు.

గ్రామంలో పబ్లిక్ బోస్టాఫీసు కావాలని, కంభం నుంచి పొదిలి పల్లె వరకు కంకరరోడ్డు వేయించాలని వివిధ సంఘాలు తమ వినతి పత్రాలలో కోరాయి.

మంత్రి ప్రసంగిస్తూ జాతీయ విస్తరణ ప్రణాళిక ద్వారా గ్రామస్థులు తమ అవసరాలు పూర్తిచేసుకోవాలని కోరారు. శ్రీ కాలిరెడ్డి శ్రీ రంగారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను గ్రామస్థులు అర్థం చేసుకోవాలని కోరారు.

శ్రీ పాంబిరెడ్డి వందన మర్పించారు. (స్వ. వి)

జమాబందీకి హాజరు కారాదు

బందరు తాలూకా గ్రామోద్యోగుల నిర్ణయం

బందరు, మే 2: తాలూకా గ్రామోద్యోగులు నిన్న శ్రీ కే. సుబ్రహ్మణ్యం అధ్యక్షతన సమావేశమై యస్. జి. వో లకు కరువు భత్యం పెంచి తమ విషయం ఆలోచించవందుకు విరసన తెలుపుతూ వచ్చే నెలలో జరుగనున్న జమాబందీకి లెఖ్ఖలు తయారు చేయరాదని తీర్మానించారు.

తిరిగి 10 తేదీన సమావేశం కావాలని తీర్మానించారు.

మదనపల్లి ఉద్యోగుల అభ్యర్థన

మదనపల్లి తాలూకా గ్రామోద్యోగులు శ్రీ గంగవరం గోపాలరెడ్డి అధ్యక్షతన యీ నెల 5 వ సమావేశమై జమాబందీ లెఖ్ఖల తయారీకి వ్యవధి పొడిగించాలని, జీతాలు వెంటనే పెంచాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

శ్రీ జి. వెంకట సుందరయ్య ప్రారంభంగా స్వాగత మిచ్చారు. శ్రీ దాట కొండ నరసింహారెడ్డి మాట్లాడుతూ గ్రామోద్యోగులు పక్షపాతి వ్యవసాయదారులకు సహకరించాలన్నారు. శ్రీ వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఆర్థిక స్థితిని గ్రామోద్యోగులు గమనించి విశాల దృక్పథం సమానం అలవర్చుకోవాలని కోరారు

శ్రీ టి. కె. అరుణాచలం వందన మర్పించారు. (స్వ. వి.)

కడప ప్రభుత్వ ఆస్పత్రి వైద్యురాలు

బదలీచెయ్యాలని పురపాలకుల అభ్యర్థన

కడప, మే 8: ప్రభుత్వ ఆస్పత్రి వైద్యురాలు కుమారి టి సీ, సరస్వతి రోసులపట్ల, వారి బంధుమిత్రులపట్ల, అంగుబల్ల ఆమెకు ఈ పట్టణంనుంచి బదలీ చెయ్యాలనీ పురపాలక సంఘం 1 వ తేదీన శ్రీ మహమ్మద్ రహమతుల్లా అధ్యక్షతన సమావేశమై రాష్ట్రవైద్య శాఖ డైరెక్టరును కోరుతూ తీర్మానించారు.

తీర్మానాన్ని శ్రీ ఎం. కె. చక్రవర్తి, మరో 12 మంది సభ్యులు చర్చకు తెచ్చారు. చర్చ ప్రారంభమయ్యేముందు సభ్యుడు శ్రీ వి. ఆర్. గోపాలకృష్ణ, పురపాలక సంఘ సమావేశాలలో ప్రభుత్వ ఉద్యోగుల ప్రవర్తనపై చర్చించటం తప్పు సమ్మతంకాదని వాదించారు.

అధ్యక్షతనాన్ని శ్రీ కె. పుచ్చి సభాధ్యక్షుడు చర్చను అనుమతించగా సభ్యులు తీర్మానాన్ని ఆమోదించారు.

వర్తకులకు జైలుశిక్ష విధించరాదు

ఏలూరు బియ్యపుమిల్లుల యజమానుల వినతి

ఏలూరు, మే 4: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించనున్న అమ్మకపు పన్ను సవరణ బిల్లులో వర్తకులకు కైలు శిక్ష విధించేందు కవకాశమిచ్చే నిబంధనను, గత ఏడు సంవత్సరములనుండీ తిరిగి లెక్కలు పరిశీలించేందు కవకాశమిచ్చే నిబంధనను రద్దు చేస్తూ సవరించవలసి నదిగా ప్రభుత్వాన్ని కోరుతూ, పట్టణ బియ్యపు మిల్లుల యజమానులసంఘం మొన్న తమసాధారణ సమావేశంలో తీర్మానించారు.

సమావేశంలో ఈ క్రింద వారి మినహా కార్యవర్గం ఎన్నుకున్నారు

అధ్యక్షుడు: శ్రీ కందుల సూర్యనారాయణ ఉపాధ్యక్షుడు: శ్రీ జంగాల రామకోటీశ్వరరావు. కార్యదర్శి: శ్రీ పేరాబత్తెన చిరంజీవయ్య సభ్యులు: శ్రీ జయవరపు రామమూర్తి, శ్రీ నిడమానూరి సుబ్బారావు.

రాజమండ్రి పురపాలకులు, బియ్యం నిలువబడిగా నిర్ణయించిన 68%ను పాలనలో బద్దించి కట్టుట కలవర్తకులకు వదుము కలుగు తున్నందున ఈ విషయమై ప్రభుత్వానికి విన్నవించవలసి ఢిల్లీ రాయబారం పంపేందుకు కూడా సమావేశంలో తీర్మానించారు.

(స్వ. వి)

ప్రభుత్వ సహాయం

విధిగా భావించాలని వెంకటప్పయ్య సలహా

విజయనగరం, మే 6: "దేశీయ పరిశ్రమకు ప్రభుత్వం అన్నివిధాల తోడ్పడాలి. అమెరికాలోను, తదితర విదేశాలలోను నవనవేళలో తయారైన వేసేతవస్త్రాలకు మంచి గిరాకీ ఉన్నందున పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహాన్ని దయాగుణంగా భావించ నవసరంలేదు. విదేశీద్రవ్యాన్ని సంపాదించటానికి ఈ పరిశ్రమ బాగా ఉపయోగపడుతుంది. కాబట్టి దీనికి సహాయంచేయటం కన విధిగా ప్రభుత్వం పరిగణించాలి" అని రిజర్వు బ్యాంకు డిప్యూటీ గవర్నర్ శ్రీ బుర్రా వెంకటప్పయ్య నిన్న ఇక్కడ సహకారవారోత్సవాన్ని ప్రారంభిస్తూ అన్నారు.

సభకు జాస్తిరు వి. వి. సంజీవరావు అధ్యక్షత వహించారు. ప్రాంతీయ మార్కెటింగ్ అధికారి శ్రీ ఎం. బకర్ జేవిడ్, గవర్నర్ శ్రీ సి. ఎం. త్రివేది పంపిన సందేశాన్ని సభికులకు వినిపించారు.

ఉత్సవానికి శ్రీయుతులు ఎస్. వెంకటరత్నం, సుబ్రహ్మణ్యం రాయుడు (సహకారసంఘాల రిజిస్ట్రార్), వి. రాజారామశాస్త్రి (స్టేట్ బ్యాంకు ఏజంటు) ప్రభృతులు హాజరయ్యారు. ఈ సందర్భంలో ఏర్పాటు చేసిన చేనేత వస్త్ర ప్రదర్శనను శ్రీమతి వి. సీతాదేవమ్మ ప్రారంభోత్సవం జరిపారు.

శ్రీ కె. బసవరాజు వందన సమర్పణం చేశారు. (స్వ వి)

పూల్‌బాగ్ జీడి మామిడితోట

మంత్రి తిమ్మారెడ్డి పరిశీలన

విజయనగరం, మే 6. రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నిన్న ఈ పట్టణంలోని పూల్‌బాగ్ వద్ద గల జీడిమామిడితోటను పరిశీలించారు

రాష్ట్ర ఆటవీశాఖ ప్రధానాధికారి శ్రీ కె చెనోయ్, జిల్లా ఆటవీశాఖాధికారి శ్రీ పి.వి. రమణ, శ్రీ ఇ. కేశుగోపాల్ మంత్రికి స్వాగతం చెప్పి తోటను చూపించారు.

తోట పెంపకంకోసం జరుగుతున్న కృషిని మంత్రి ఉత్సాహంతో పరిశీలించారు.

జీడిపప్పు ఎగుమతులవల్ల దేశానికి చాలా విదేశీద్రవ్యం లభించగలదని ఉద్యోగులు వివరించారు. (స్వ. వి.)

క్రీడారంగం:

బెయిటన్ కప్ హాకీ ఫైనల్

మహమ్మడన్ స్పోర్టింగుకు, తూర్పు బెంగాల్‌కు పోటీ

కలకత్తా, మే 6: బెయిటన్ కప్ హాకీ టూర్నమెంటు ఫైనల్‌లో చాలా సంవత్సరాలకు తిరిగి రెండు కలకత్తా క్లబ్బులకు పోటీ జరుగనున్నది. గత పాయింటుల పరిశీలనలో జరిగిన మొదటి సెమిఫైనల్ పోటీలో మహమ్మడన్ స్పోర్టింగ్ జట్టు ఒక్కగోలుతో కలకత్తా కస్టమ్స్‌ను ఓడించారు. స్పోర్టింగ్ తరఫున రైట్ అవుట్ హసన్ గోలు చేశాడు.

రెండవ సెమిఫైనల్‌లో తూర్పు బెంగాల్ జట్టు ఒక్కగోలుతో ఉత్తర ప్రదేశ్ జట్టును ఓడించారు. తూర్పు బెంగాల్ తరఫున సెంటర్ ఫార్వర్డు జగదీశ్ గోలుచేశారు.

మహమ్మడన్ స్పోర్టింగు మొదటి పర్యాయం 1945 లో బెయిటన్ కప్ హాకీ ఫైనల్ చేరుకొన్నారు కాని, ఆ ఏడాది బి. ఎన్. రైల్వేజట్టు వారిని 8-1 స్కోరుతో ఓడించారు. స్పోర్టింగ్ ఈ ఫైనల్ చేరుకొనడం ఇది రెండవ పర్యాయం.

నార్తాంట్స్‌పై వెస్టు ఇండీస్-గెలుపు

నార్తాంప్టన్, మే 7. వెస్టు ఇండీస్ క్రికెట్ జట్టు ఈరోజున కౌంటీ పిచ్చట్ల లేడాలో నార్తాంప్టన్ షైర్ జట్టును ఓడించారు. నార్తాంప్టు రెండవ ఇన్నింగ్సులో 333 పరుగులు చేశారు. వారి తరఫున కారీ 122 పరుగులు, సైర్స్ 101 పరుగులు చేశారు.

మొదటి ఇన్నింగ్సులో వెస్టుఇండీస్ 7 వికెట్ల నష్టానికి 828 పరుగులుచేసి, ఇన్నింగ్సు ముగిసినట్లు ప్రకటించారు నార్తాంప్టన్ మొదటి ఇన్నింగ్సులో 91 పరుగులు చేశారు. (రామదీన్ 30 పరుగులకు 5 వికెట్లు, వెలంటీన్ 56 పరుగులకు 5 వికెట్లుతీసుకొన్నారు)

వెస్టు ఇండీస్ రెండవ ఇన్నింగ్సులో 6 వికెట్ల నష్టానికి గెలుపొందడానికి అవసరమైన పరుగులు చేశారు.

ఆర్కోణం ఫైనల్‌లో తిరువేంగడం గెలుపు

ఆర్కోణం, మే 7: స్థానిక రైల్వే ఇన్‌స్టిట్యూట్ నిర్వహించిన అఖిల ఓపెన్ టేబుల్ టెన్నిస్ టూర్నమెంటు సీనియర్ సింగిల్స్ ఫైనల్‌లో టి. తిరువేంగడం 21-14, 21-12 21-19 స్కోరుతో వి. రామచంద్రన్‌ను ఓడించారు.

జూనియర్సుల సింగిల్స్ ఫైనల్‌లో వి లక్ష్మణన్ 21-11, 21-19, 21-18 స్కోరుతో కె. ఎస్. రామచంద్రన్‌ను ఓడించారు. డబుల్స్ ఫైనల్‌లో వి. లక్ష్మణన్, టి. శివజ్ఞానం 21-16, 21-8, 22-20 స్కోరుతో హసన్ మహమ్మద్, మహమ్మద్ ఘౌస్‌లను ఓడించారు.

ఒబేదుల్లా ఖాన్ గోల్డ్ కప్ హాకీ

భోపాల్, మే 7: అఖిల భారత ఒబేదుల్లాఖాన్ గోల్డ్‌కప్ హాకీ టూర్నమెంటు భోపాల్‌లో ఈనెల 20 వ తేదీని ప్రారంభం అవుతుంది.

జాతీయ కుస్తీ పోటీలు

న్యూఢిల్లీ, మే7 భారతకు స్వీపవాఖ్యుడు అధ్యక్షుడు పర్గాట్ సురజీత్ సింగ్, ముఖ్యమైన నిర్ణయం అనుసరించి భారత జాతీయ కుస్తీపోటీలు 1958 జనవరి నెలలో కటక్‌లో జరుగుతవి.

విజయవాడలో స్టేడియం నిర్మాణం

విజయవాడ, మే 8: విజయవాడ స్టేడియంసంఘ ప్రతినిధివర్గం ఇటీవల ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖామంత్రి శ్రీ ఎస్. వి. జి. పట్టాభిరామారావును కలుసుకుని, విజయవాడ పట్టణంలో స్టేడియం, స్విమ్మింగ్‌పూల్, ఆటగాళ్ళకు ఒక అతిథిగృహం నిర్మించవలసినదనిఅభ్యర్థించారు. స్టేడియంసంఘం, స్థానిక పురపాలక సంఘాధికారులు తగినంత నిధి సేకరించినట్లయితే, కేంద్ర ప్రభుత్వంవద్ద సహాయం పొందడానికి అవకాశం ఉన్నదని, ఈ విషయంలో తన సహాయం చేయగలనని విద్యాశాఖ మంత్రి వారితో చెప్పినట్లు తెలుస్తున్నది.

ప్రతినిధివర్గంవారు ఇటీవల హైదరాబాదులో నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖలమంత్రి శ్రీ కె. వి. పరమేశ్వరరావునుకూడా కలుసుకుని విజయవాడలో పబ్లిక్ వర్క్స్ శాఖకు చెందిన స్థలాన్ని స్టేడియం నిర్మాణానికిగాను పురపాలక సంఘానికి ఇవ్వమని అభ్యర్థించారు. శ్రీ పరమేశ్వరరావు తనసహాయం చేయదానికి హామీనిచ్చారు.

ప్రతినిధివర్గంలో ఈ దిగువ పేర్కొనిన చివరివారు ఉన్నారు: శ్రీ యు తులసి, సి. సుబ్బారెడ్డి (విజయవాడ న్యూ సిటీ పబ్లిక్ స్కూల్ అధ్యక్షుడు), ఆంధ్ర టేబుల్ టెన్నిస్ సంఘాధ్యక్షుడు ఎస్. ఎం. పీ. ఖుద్దూస్ షా హెచ్. ఆంధ్ర అమెచ్యూర్ ఎథిలెటిక్ సంఘాధ్యక్షుడు ఎస్. అంజనేయులు, సంఘ సమావేశకర్త వి. సూర్యనారాయణ.

ద్రోణాచలంలో ఆటలపోటీలు

ద్రోణాచలం, మే 6: శ్రీ కళ్యాణ పరమేశ్వరీ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి సంఘంవారు ద్రోణాచలంలో మే 30 వ తేదీనుంచి కబడ్డీ, వాడ్మింటన్, ఫుట్‌బాల్, వాలీబాల్ ఆటల పోటీలు నిర్వహించదలచుకున్నారు. ఈ ఆటల పోటీలలో ద్రోణాచలం, నంద్యాల, పరిటాల తాలూకాల వారు మాత్రమే పాల్గొనవలసినదని అర్థమని కార్యదర్శి శ్రీ వి. సి. సూర్యయ్య ప్రకటిస్తున్నారు.

"మొండి" సభా సంప్రదాయం కాదు

కాళేశ్వరరావు నిర్ణయం

హైదరాబాదు, మే 7. 'మొండి' అన్నపదం శాసనసభా సంప్రదాయాలకు విరుద్ధమనీ, అంతకన్నా 'పట్టదల' అంటే తప్పులేదనీ నేటి శాసనసభా సమావేశంలో సభాపతి శ్రీ కాళేశ్వరరావు స్పష్టంచేశారు.

ప్రభుత్వం ప్రతిపక్షపు సవరణలన్నిటినీ మొండిగా త్రోసిపెస్తోందనీ, ఈ సవరణనుకూడా త్రోసిపెస్తుందని విశ్వసిస్తున్నాననీ అమ్మకాల సవరణ బిల్లుకు శ్రీ బి. శివయ్య ప్రతిపాదించిన ఒక సవరణపై సమాధానం ఇస్తూ శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య అన్నారు. అంతే సభాపతి కలుగచేసికొని, 'మొండి'పద ప్రయోగం సభా సంప్రదాయాలకు విరుద్ధమన్నారు.

'ఇంగ్లీషులో' ఆబ్ స్టినేట్ అని వాడ తాంకదండీ" అని శ్రీ సుందరయ్య అన్నారు. "ఆబ్ స్టినేట్ అంటే పట్టుదల. పట్టుదల అని వాడడం లో తప్పులేదు. మొండి అన్నపదం అసభ్యంగా ఉంది" అని సభాపతి దీనికి సమాధానం ఇచ్చారు.

అప్పుడు ఆర్థికమంత్రి శేషి సవరణలకు తమ వ్యతిరేకతకు కారణం 'సహసంకల్పం' అంటే బాగుంటుంది అన్నారు.

ఆకాశవాణి

శుక్రవారం, మే 10

హైదరాబాద్
(411 మీటర్లు)

ఉ॥ 6-50 సుప్రభాత్ 7 తెలుగువార్తలు 7-15 జయోలిస్: జ. కనకవల్లి (విజయవాడ నుంచి రికార్డు) 7-45 కన్నడ వార్తలు 8 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 తర్జా 8-45 భజన్.

మ॥ 12-30 భజనమాల 12-50 మరాఠీలో వార్తలు 1 స్త్రీసంసారి (హిందీ, ఉర్దూ) 1-45 పరాడ్ 1-50 తెలుగున వార్తలు.

సా॥ 5-30 భజన్ 5-45 హిందూస్థానీ సంగీతపాఠం 6 స్థానిక ప్రకటనలు 6-5 ప్రాంతీయ వార్తలు 6-15 తర్జా 6-30 గ్రామసీమ 7 తెలుగున వార్తలు 7-15 గ్రామసీమ 7-30 జయోలిస్ యుగళం (మద్రాసునుంచి రికార్డు) 9-0 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 గీ

రాష్ట్రంలో చేనేత పారిశ్రామిక వాడలు

అనేక ప్రాంతాలలో ఏర్పాటుకు సంకల్పం

హైదరాబాదు, మే 7: ఆంధ్రప్రదేశ్‌లో అనేక ప్రాంతాలలో, చేనేత పారిశ్రామిక వాడలను ఏర్పాటు చేయాలనే సంకల్పం ఉన్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ప్రణాళిక, అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ బల్లూరి బసవరాజు వెల్లడించారు.

హైదరాబాదు ఆకాశవాణి కేంద్రం నుంచి, శ్రీ బసవరాజు ప్రసంగిస్తూ ఈ సంకల్పానికి యీ వాడల నిర్మాణం కలి యీ సంకల్పానికి ప్రారంభం కావచ్చునని కూడా చెప్పారు.

హైదరాబాదులో 12 చేల కదుళ్ళతో నూలుదుస్తుల ఫ్యాక్టరీ ఏర్పాటుతో పాటు, నూలుపు పుట్టు, చెలుపు చేసే యంత్రాన్ని కూడా చెలుకోల్పే ఆలోచన ఉన్నట్లు మంత్రి తెలియజేశారు.

పెట్టుబడి సౌకర్యాలు

ప్రగడ కోటయ్య వినతి

నిడుదవోలు, మే 5: ఆచేనేత పరిశ్రమపట్ల ప్రభుత్వం, కేవలం కూడు గుడ్డ ప్రకటించి ప్రయోజనం లేదు. పారిశ్రామికులకు కావలసిన నూలును సరసమైనధరకు సరఫరా చెయ్యటంతో పాటు, వారు చెలకోల్పుతున్న వస్త్రాలకు తగిన ఆర్థిక సహాయం చెయ్యాలి. ఇందు నిమిత్తం ప్రత్యేకంగా ఒక పెట్టుబడి సంస్థను ప్రభుత్వం నెలకొల్పాలి." అని రాష్ట్ర చేనేత కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య నేటిఉదయం చేనేత వారోత్సవాన్ని ప్రారంభిస్తూ అన్నారు.

చేనేత పరిశ్రమ ఉద్ధరణకు పూనుకోవాలంటే ప్రభుత్వం చీరలు, ధోవతులు ఉత్పత్తి చేసేవారికి వప్పగించాలనీ, కొన్ని ముఖ్యమైన కళాచేనేతవస్త్రాల విక్రయంలో ప్రభుత్వం ఒక పథకాన్ని అమలు జరిపి ధరలు పడిపోకుండా కాపాడాలనీ శ్రీ కోటయ్య విజ్ఞప్తి చేశారు.

గ్రామ చేనేత సహకార సంఘం అధ్యక్షుడు శ్రీ జ. రామమూర్తి వందన సమర్పణం చేశారు.

చిత్తూరు సభలో ప్రముఖుల విజ్ఞప్తి

చిత్తూరు, మే 6: చేనేత వారోత్సవానికి విచ్చిన శ్రీ వెంకటకృష్ణయ్య నాయుడు అధ్యక్షతన శ్రీ కె. రామస్వామి అయ్యంగారు ప్రారంభించారు. శ్రీ పి. వి. నాయుడు మాట్లాడుతూ యీ ఉద్యమాన్ని ప్రజలలో బలపరచాలని కోరారు.

శ్రీ గాదిరాజు రామమూర్తి వందన మర్పిస్తూ చేనేతపారిశ్రామికులకు మూలధనాలేని, బట్టలు నేయించి సహకార సంఘాల ద్వారా అమ్మకపుపై, ప్రజలకు కూడా చౌకగా దొరుకగలవని చెప్పారు.

చేనేత వస్త్ర ప్రదర్శన ఏర్పాటు చేశారు.

సహకార పరపతి సంఘాలు

ఎక్కువగా స్థాపించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

విజయనగరం, మే 7: రాష్ట్రంలో ద్వితీయప్రణాళిక కనుగుణంగా పెద్ద ఎత్తున సహకార పరపతి సంఘాలు స్థాపించే కార్యక్రమంలో ఏకీభవిస్తూ ముచ్చటి అమలుపరచిన మూడుచోట్ల ఇంతవరకు పరీక్ష ఫలితాలు కనిపిస్తున్నందున వీటిని రాష్ట్రమంతటా నెలకొల్పడానికి పూర్తి సహకారం ఇవ్వాలని ప్రభుత్వానికి ప్రథమ ఆంధ్రప్రదేశ్ సహకార మహాసభ విజ్ఞప్తి చేసింది. మహాసభ మొన్నటితో ముగిసింది.

సహకారవిద్య, ప్రచారం, కుటీర పరిశ్రమల సహకార సంఘాలు, గ్రామీణ పరపతి, భూమితనఖాబ్యాంకులకు సంబంధించిన పెక్కుతీర్మానాలను ఆమోదించారు.

గ్రామీణ పరపతి పర్యవేక్షణ విషయమై ప్రకటిస్తూ కొన్ని ప్రాంతాలలో గ్రామీణ పరపతి పొదుపుల అమలు విధానాలను ప్రశంసించారు. సహకార అభివృద్ధి పథకాన్ని జయప్రదంగా అమలు చేయడంలో అభిమానులంతా సహకరించాలని కోరారు.

ప్రాథమిక పరపతి సంఘాలు చిన్నవిగాని పెద్దవిగాని- ఏర్పాటుచేయడంలో ఖచ్చితమైన వైఖరి అంటూ ఏదీ అవలంబించరాదని, పరిస్థితులకనుగుణంగా మార్పులతో ఏర్పాటు చేయాలని సూచించారు.

రాష్ట్రంలో ద్వితీయ ప్రణాళికా కాలంలో నూరింట 90 వంతుల గ్రామాలకు సహకార వ్యవహారాలు విస్తరించాలని, గ్రామీణ కుటుంబాలలో నూరింట 45 వంతులు ఏటేటా చేరువుండాలని, పొలీసా రు 25 కోట్లు స్వల్ప, దీర్ఘకాలిక, మధ్యరకపు ఋణాల క్రింద కొనామణీ కావాలని తీర్మానాలలో పేర్కొన్నారు.

పంటల ఉత్పత్తి నిమిత్తం వ్యవసాయదారులకు ముఖ్యంగా చిన్న, మధ్యరకపు రైతులకు, కౌలుదారులకు అందటకు కావలసిన ఋణాలు ఇచ్చే పొమర్థ్యం సహకారోద్యమానికి వుండాలని కోరారు. పంట ఋణాలు లేకుండా తిరిగి చెల్లించడానికి వీలుగా అవసరమైన శాసనం చేయాలని, పర్యవేక్షణ ధరఖాస్తులు నిరాకరించబడితే అప్పీలుకు సౌకర్యం కలిగించాలని సిఫారసు చేశారు. ధనికులైన సభ్యులతోటి చిన్న రైతులకు హామీగా వుండి ఋణాలు సంపాదించాలని, యీ పరస్పర సహాయం అన్నది సహకార సిద్ధాంతంలో వారా ముఖ్యమని అభిప్రాయపడ్డారు.

రాష్ట్రపతి ఎన్నిక

హైదరాబాదులో పోలింగు వివరాలు

హైదరాబాదు, మే 7: రాష్ట్రపతిని ఎన్నుకొనుటకు నిన్న ఆంధ్రశాసనసభా భవనం వద్ద పోలింగు జరిగింది. 224 మంది శాసనసభ్యులు 84 మంది లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు ఓటింగులో పాల్గొన్నారు. లోకసభ సభాపతి శ్రీ మావలంకర్, అనంతశయనం అయ్యంగార్, ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి, సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు, మంత్రులు ఓటువేశారు. అని కార్యపరిస్థితుల బల్ల శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులు, శ్రీ కళా వెంకటరావు ఓటింగులో పాల్గొనలేక పోయారు. ఉస్మానియా అస్వస్థతలో విశ్రాంతి తీసుకుంటున్న శ్రీ అబ్బూరి సత్యనారాయణ రాజు కూడా ఎన్నికల్లో పాల్గొన్నారు. ఎన్నికల పర్యవేక్షణ కమిషనరు ఎన్నికను అజమాయిషీ చేశారు. కారులు హెలికాప్టరులను ఆర్మీకాలేజ్ గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రత్యేక దూత ద్వారా ఢిల్లీకి పంపారు. ఉదయం 10 గంటలు 12 గంటల మధ్య వత్తిడి ఎక్కువై మంత్రులు కూడా వరసలో నుంచున్నారు.

పి. డి. ఎఫ్-కమ్యూనిస్టు పక్షమువకు చెందిన 35 గురు, పీపుల్సుపార్టీసభ్యులు 15 గురు ఓటింగులో పాల్గొనలేదు. శాసనసభ కార్యదర్శి శ్రీ జి. వి. చౌదరి ఎన్నికోద్యోగిగా వ్యవహరించారు.

మద్రాసు రాష్ట్రంలో సోషలిస్ట్ సత్యాగ్రహం

ఆగస్టులో ప్రారంభం

హైదరాబాదు, మే 7: తమిళనాడు పోషలిస్టుపార్టీ ఆగస్టులో రాష్ట్రమంతటా సత్యాగ్రహం ప్రారంభించాలని నిర్ణయించింది.

తమిళనాడుపార్టీ 10 కోరికలు సాధించేందుకు యీ ఉద్యమం సంకల్పించిందని అయితే, యీ లోగా కొన్ని పనులు పెరవేరవలసి ఉందని, పెరవెరేట్లయితే ఆగస్టులో సత్యాగ్రహం ప్రారంభమౌతుందని పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటించింది.

ఉద్యమం ప్రారంభించడానికి యీ దిగువ పనులు పెరవేరవలసి ఉన్నదని యీ ప్రకటనలో ఉన్నది.

1957 జూన్ ఆఖరులోగా 10 వేల మందిని కొత్తసభ్యులను చేర్పించడము; 200 ప్రాథమిక సంఘాలను, 15 నియోజకవర్గ సంఘాలను యేర్పాటు చేయడం ముఖ్య మంత్రికి సమర్పించే యీ కోరికల పత్రంపై లక్షల సంతకాలను సేకరించడము; 2000 మంది సత్యాగ్రహులను సమీకరించడము.

పార్టీ కోరికలలో కొన్ని-లాభపాటి కాని వ్యవసాయంపై పన్నులు రద్దు చేయాలని, అన్ని రకాల భూముల నుండి కొలు రైతులను వెళ్ళగొట్టకుండా అపు చేయాలని, కమతాల గరిష్ఠ పరిమితిని నిర్ణయించాలని, పౌర స్వాతంత్ర్యాలను కుదించివేసే శిక్షా శాసనాలను రద్దు చేయాలని, మద్రాసు రాష్ట్రానికి తమిళనాడు అని పేరు పెట్టాలని— ఉన్నవి.

అరుపర్లాంగుల రోడ్డు నిర్మాణం

జూరూలరావుపేట యువకుల కృషి

ఖమ్మం మెట్టు, మే 4: 'జూరూలరావుపేట' గ్రామంలో, ఇటీవల సాంఘిక సేవా కేంద్రం నిర్వహించారు. అధ్యక్షులు శ్రీ భద్రయ్య దీనిని ప్రారంభించారు. సుమారు నూటయాభైమంది యువకులు, యీ కేంద్రం ఆధ్వర్యంలో పనిచేస్తూ తమ గ్రామంలో అరుపర్లాంగులరోడ్డు, నిర్మించుకున్నారు. మొదటిరోజు ఉదయం, యిరవై యిద్దజతలతో ఒక పెద్దపూరేగింపు చేశారు. సాంఘిక సేవా ప్రబోధం జరిగింది. మూడువారాల పాటు యిలా సాంఘిక సేవాకార్యక్రమాలు నిర్వహించడానికి యువకులు నిశ్చయించుకున్నారు. పాలేరు జాతీయ విస్తరణకేంద్రం అధికారి శ్రీ కె. వి. కృష్ణమూర్తి తదితర గ్రామసేవకుల బృందం, యీసాంఘిక సేవా కార్యక్రమాలకై యువకులను ప్రోత్సహిస్తూ, ప్రతిగ్రామంలోనూ యిలాంటి సేవా దళాల రూపాటుకై కృషిచేస్తున్నారు. (స్వ. వి.)

ఆంధ్రప్రదేశ్ సంక్షేమ శాఖామంత్రి శ్రీ కె. సంజీవయ్య గత నెల 26 వ తేదీన నిద్దలూరు మండలంలోని అర్కటవేము గ్రామంలో ఏర్పాటైన ఒక బహిరంగ సభలో ప్రసంగించారు.

ఇతోధికంగా ధాన్యం పండించే ఏర్పాట్లు

ప్రభుత్వం చేయించిందని శాసనసభలో వివరణ

హైదరాబాదు, మే 7: ఇప్పటికంటే ఎక్కువ ధాన్యం పండించేందుకు అనేక ఏర్పాట్లను ప్రభుత్వం చేయించిందని శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో వ్యవసాయశాఖ మంత్రి ఇవాళ చెప్పారు.

శ్రీ పి. నున్నయ్య ప్రశ్నకు జవాబుగా శ్రీకాకుళంజిల్లాలో ఇప్పటికంటే ఎక్కువ ధాన్యంపండించేందుకు జపాన్ పరిపాను పద్ధతిని అమలు చేయించి, మేలిరకం విత్తనాలను సప్లయిచేయించి, ఎరువులు ఇంకా బాగా వేసేందుకు వీలుగా రైతులకు ఇంకా ఎక్కువ అప్పులు ఇప్పించాలని ప్రభుత్వం అనుకొంటున్నదని మంత్రి చెప్పారు. పంటల పోటీలవంటి పాటినికూడా ఏర్పాటు చెయ్యాలనుకొంటున్నామన్నారు.

శ్రీ నున్నయ్య: ప్రభుత్వం సప్లయి చేయించిన విత్తనాలను నేను స్వయంగా వాడాను. అవి పనికట్టకంటే తక్కువ గింజలు గాలినవి. ఇకముందయినా మంచి విత్తనాలను సప్లయి చేయిస్తారా?

జ: అటువంటి సందర్భాలను మాకు తెలియచేస్తే తప్పకుండా చర్య తీసుకుంటాను.

వ్యవసాయానికి నీరు సప్లయి చేసే బావులను తవ్వించేందుకు ధనసహాయం మిక్కువలసినదిగా కేంద్రప్రభుత్వాన్ని అడగాలని అనుకొంటున్నామని ఈ విషయమైవచ్చిన ఇంకో ప్రశ్నకుమంత్రి సమాధానం చెప్పారు.

నెల్లూరు - మదరాసు మోటారు బస్సులు

నెల్లూరునుంచి మదరాసుకు పోయే బస్సులలో చాలా బస్సులు మదరాసుకు రు 2.12-0 ఛార్జీ వసూలుచేస్తున్నవి; ఒక సంస్థ మాత్రం రు 8 వసూలు చేయడం అక్రమం కాదు. ఇందుకు సంబంధించిన లెక్కల ప్రకారమైతే రు 6-8-6 వరకూ వసూలుచేయవచ్చు నని శ్రీ ఎస్. వేమయ్య ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానం చెప్పారు.

ప్రశ్న: మిగతా వారంతా ఒక ఛార్జీ వసూలుచేస్తూంటే ఈ ఒక్క సంస్థ ఇల్లా ఎక్కువ వసూలు చేయడం సమంజసమా?

జ: వారందరూ శ్రీ వేమయ్య లాంటి వారిని ఉచితంగా బస్సులలో తీసుకుపోవచ్చు. ఈసంస్థ అట్లా చేయకపోవచ్చు.

మారేడుమిల్లి-గోకవరం బస్సు

రాజమండ్రి-గోకవరం మధ్య చాలా బస్సులు తిరుగుతున్నవి. కనుక మారేడుమిల్లి-గోకవరం బస్సును రాజమండ్రి దాకా నడిపే సంగతిని పరిశీలించవలసిన అవసరం లేదని శ్రీ కుమారస్వామిరెడ్డి ప్రశ్నకు ముఖ్యమంత్రి జవాబు చెప్పారు.

పాత గుంటూరు - సుజన సంస్థ బస్సును ఉప్పలపాడు దాకా నడిపించడానికి వీలులేదని శ్రీ వి. శివయ్య ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానం చెప్పారు.

ప్రశ్న: ఒక్క తెనాలి మార్గంలో మాత్రమే ఇటువంటిసౌకర్యం లేనందున చాలా మందికి ఇబ్బందిగా ఉన్నదని తెలుసా?

జ: అవసరం లేదని ప్రభుత్వం భావించింది.

వెలుగోడు గ్రామంలో అగ్నిప్రమాదం

వెలుగోడు గ్రామంలో కిందటి సంవత్సరం డిసెంబరు 28 వ అగ్ని ప్రమాదం జరుగగా మంటలను ఆర్పే యంత్రాన్ని పంపించవలసినదిగా గ్రామస్థులు కోరినా యంత్రాన్ని పంపించడానికి బదులు "ఆ ఊళ్ళో నీళ్ళున్నయ్యా" అని ఉద్యోగి అడిగిన మాట నిజమే. శ్రీ స్వర్ణ వేమయ్య ప్రశ్నకు అంతరంగిక వ్యవహారాల శాఖ మంత్రి ఈ సమాధానం చెప్పారు.

శ్రీ కాశిగాడ్డి: కొంపలు తగులపడి పోతూంటే నీళ్ళున్నయ్యా లేదా అని తంతులు ఇస్తున్నారా? నీళ్ళున్నయ్యని తెలిస్తే గోడలను అర్పడానికి అప్పుడు వెళ్తారా?

ముఖ్యమంత్రి: ప్రజలకు క్షేమం యత్నించుకోవడానికి అగ్ని ప్రమాద నివారణ యంత్రం ఉంటుంది. 20 మైళ్ళుకంటే ఎక్కువ దూరం వెళ్ళాలంటే అగ్ని ప్రమాద నివారణ యంత్రాన్ని తీసుకు వెళ్ళడానికి పై అధికారి అనుమతి కావాలి. వీరైతే ఇందుకు సంబంధించిన నిబంధనలను సవరించే సంగతి ఆలోచిస్తాను.

సభాపతి: ప్రభుత్వ అగ్నిప్రమాద నివారణ యంత్రాలు నీళ్ళు లేకుండా పని చేస్తయ్యా (నవ్వు)

ముఖ్యమంత్రి: పని చెయ్యవండీ.

మంత్రి శ్రీ రంగారెడ్డి: అక్కడ 14 గడి నెలలు, 20 పాకలు తగలడినవి. దూరం వెళ్ళాలంటే పై అధికారి అనుమతి కావాలి. సంగతి సందర్భాలు తెలుసుకోవాలి.

ప్రశ్న: మరి నీటి సౌకర్యం ఏర్పాటు చేయిస్తారా?

జ: అటువంటి గ్రామాలు చాలా ఉన్నవి. క్రమంగా చూస్తారు.

శ్రీ రామారెడ్డి: అలాగైతే తగిన ఇవ్వడానికి అక్కడ తంతి కార్యాలయం ఉన్నదా?

జ: తెలియదు.

చీపురుపల్లి తాలూకా గనికార్మికులు

చీపురుపల్లి తాలూకాలోని కనుతవ్వకం కార్మికులకు సహాయపడే ఒక పథకాన్ని భారతప్రభుత్వం తయారు చేస్తున్నదని శ్రీ ఎమ్. సత్యనారాయణరాజు ప్రశ్నకు కార్మికశాఖ మంత్రి సమాధానం చెప్పారు. ఆ కార్మికులలో కొందరికి కోళాహారీ, మరికొందరికి చేనేతపని ప్రాతిపదికగానూ పూలి ఇస్తున్నారనికూడా మంత్రి వివరించారు.

జిల్లా ప్రణాళికల సంఘాలు

జిల్లా ప్రణాళికలూ అభివృద్ధిసంఘాలకు బదులు చిన్న చిన్న సంఘాలను ఏర్పాటుచేసే ప్రతిపాదనేమీ లేదని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రశ్నకు ప్రణాళిక శాఖ మంత్రి జవాబు చెప్పారు.

చిత్తూరు జిల్లాలో విద్యుచ్ఛక్తి సప్లయి

చిత్తూరుజిల్లాలో ముఖ్యంగా తిరుత్తని, పుత్తూరు, చంద్రగిరి, కాళహస్తి తాలూకాలకు విద్యుచ్ఛక్తి కావాలని ప్రజలలో కుతుహలమైన మాట నిజమే. ప్రస్తుత ఆర్థికపరిస్థితుల కారణంగా అదనంగా డబ్బుఖర్చయ్యే కొత్తపథకాలను అమలు జరిపడానికి ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసిందని శ్రీ పసల గోపాలరెడ్డి ప్రశ్నకు విద్యుచ్ఛక్తిశాఖామంత్రి సమాధానం చెప్పారు. పైన వివరించిన కారణంవల్ల ఈ పథకాలకు ఎక్కువ డబ్బు కేటాయించడానికి వీలులేదనీ, ఈపథకాలన్నింటినీ మంత్రివర్గసహాయ సంఘం త్వరలో పరిశీలిస్తుందనీ కూడా మంత్రి వివరించారు.

ప్రశ్న: చిత్తూరుజిల్లాలో పెద్ద ప్రాజెక్టులేమీ లేవు. కనుక విద్యుచ్ఛక్తి సౌకర్యాలయినా పుష్కలంగా ఏర్పాటు చేయిస్తారా?

జ: పుష్కలంగా కాదు. వీలయినంతే మేరకూ యేర్పాటు చేయిస్తాము.

శ్రీ వెంగళ్రాయనాయుడు, కాలువగైడు పంపకపథకాలకిందట మంజూరైన పథకాలుకూడా అమలులోకి రాలేదు కదా! కాబట్టి సంగతేమైనా ఆలోచిస్తారా?

జ: అప్పటి ఉత్సాహంలో చాలా పథకాల పరిశీలన జరిగింది. జాగ్రత్తగా మరింత ముందడుగు వెయ్యాలి.

శ్రీ కేసిరెడ్డి: ఈ యీ సంఘాన్ని ప్రతిపాదిస్తారు.

ముఖ్యమంత్రి: అవసరం లేదు. మంత్రి వర్గమంతా ఫ్రాయిలా సంఘంగానే వ్యవహరిస్తుంది.

వరద మట్టాన్ని తెలిపే యంత్రాలు

కృష్ణానదికి ఎప్పుడు రాయంత వరద వచ్చినదీ తెలియజేసే అదు యంత్రాలను వివిధ ప్రాంతాలలో నూతనంగా ఏర్పాటు చెయ్యాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఒక ప్రశ్నకు సమాధానంగా విద్యుచ్ఛక్తి నీటి పారుదల సౌకర్యాల శాఖల మంత్రి చెప్పారు. మరికి అవసరం లేకుండా ఈ యంత్రాలు పాటంతట అవి పనిచేస్తవి.

భారత పత్రికల నిష్పక్షపాతం

రాష్ట్రపతి ప్రశంస

న్యూఢిల్లీ, మే 7: భారత పత్రికలు నిర్భయంగాను, నిష్పక్షపాతంగాను వ్యవహరిస్తూ, గురుతర బాధ్యతను నిర్వహిస్తున్నాయనీ, ఇకముందు కూడా ఇదేవిధంగా ప్రజాసేవ చేయగలవని ఆశిస్తున్నానని ఢిల్లీలోని పత్రికా ప్రతినిధులు సంఘంచేసిన సత్కార సభలో మాట్లాడుతూ రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ అన్నారు.

ప్రజాస్వామ్యంలో పత్రికలు నిర్వహించవలసిన పాత్ర అతిముఖ్యమైనది. ప్రజలకు వార్తలను అందజేయడం, పత్రికలలో యదార్థ వార్తలతో పాటు అభిప్రాయం తెలియడం అన్నవి పత్రికల కర్తవ్యం. ఈ రెండువిధులూకూడా ముఖ్యమైనవే. సమస్త సమస్యలపైనా ప్రజలకు పత్రికలుమార్గదర్శకత్వంవహించవలసిఉంది. ఐతే, రాజకీయ వాయకులలో మాదిరిగానే వార్తాపత్రికల మధ్య విభేదాభిప్రాయాలుండవచ్చు. కాని యదార్థ వార్తలనూ ప్రచురించడంలో మాత్రం విభేదం ఉండకూడదు అన్నారు.

జీతంలో అత్యధిక మందికి వార్తల సందీయడంలో ఆంగ్ల పత్రికలకన్నా ప్రాంతీయ భాషా పత్రికలే అధిక ప్రాముఖ్యం వహిస్తాయన్నారు. ఆంగ్ల పత్రికలు విదేశాలతో సమన్వయం ఏర్పాటు చేస్తాయనీ, ఐతే ఈ రెండు రకాల పత్రికలు నిర్భయంగాను, నిష్పక్షపాతంగాను వ్యవహరించాలనీ అన్నారు. అక్కడక్కడా కొన్ని మినహాయింపులున్నా, మొత్తంమీద భారతదేశ పత్రికలు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నాయనీ, ఇందుకు తాను అభినందనల నందజేస్తున్నానని రాష్ట్రపతి అన్నారు.

గత ఆరు సంవత్సరాలలోను భారత పత్రికా పరిశ్రమ ఎంతో అభివృద్ధి చెందిందనీ, భారతదేశ ఆదర్శాలకు ప్రతిపత్తితోపాటు భారత పత్రికారంగ యితర కార్యాలయాలకూడా అధికం అయ్యాయనీ రాష్ట్రపతికి స్వాగతం ఇస్తూ ఈ సంఘాధ్యక్షుడు శ్రీ కె. పి. చతుర్వేది అన్నారు. పత్రికారంగయితలకు ప్రభుత్వం చేస్తున్న సహాయానికి ఆయన కృతజ్ఞత తెలిపారు.

బడ్జెటును పరిశీలించటానికి మదరాసు శాసన సభ జూన్ 24 వ తేదీన సమావేశ మవుతుందని సభా కార్యదర్శి శ్రీ పి. చక్రపాణి ప్రకటించారు. జూన్ 29 వ తారీకు ముఖ్యమంత్రి బడ్జెటును

ఆంధ్ర విశ్వవిద్యాలయం

ప్రాచ్యభాషల పరీక్షా ఫలితాలు

వాల్తేరు, మే 7: ఈసంవత్సరం ఏప్రిల్ నెలలో ఆంధ్రవిశ్వవిద్యాలయం నిర్వహించిన ప్రాచ్యభాషలపరీక్షలలో ఉత్తీర్ణులు అయిన అభ్యర్థుల రెజిస్టర్ సంఖ్యలు క్రింది విధంగా ఉన్నవి:

విద్యాప్రవీణ—ప్రిలిమినరీ

1 2 3 4 105 183 184 185 215 216 374 375.

విద్యాప్రవీణ—ప్రిలిమినరీ ఫైనల్

మొదటితరగతి లేదు.

రెండవతరగతి లేదు.

మూడవతరగతి 218 మాత్రమే.

విద్యాప్రవీణ—ఫైనల్

మొదటితరగతి లేదు.

రెండవతరగతి 219 మాత్రమే.

మూడవతరగతి 168 మాత్రమే.

భాషాప్రవీణ—ప్రిలిమినరీ

మొత్తం పరీక్ష: 6 8 9 10 12 13 14 15 52 55 56 46 106 107 108 165 167 186 220 221 222 223 224 225 226 227 229 280 281 282 289 311 315 346 347 349 350 351 376 377 378 379 380.

తెలుగుమాత్రం: 5 37 43 44 109 165 233 236 240 317 352 382.

సంస్కృతం మాత్రం: 56 54 54 318 320.

భాషాప్రవీణ-ప్రిలిమినరీ,ఫైనల్

మొదటి తరగతి: లేదు.

రెండవ తరగతి: 187 390.

మూడవ తరగతి: 118 170 188 249 321 388.

భాషాప్రవీణ-ఫైనల్

మొదటి తరగతి: 60 61 62 64 258 264.

రెండవ తరగతి: 59 116 189 258 254 257 259 325.

మూడవ తరగతి: 68 67 70 71 114 118 119 256 265 326 328 329 330 398 394.

తెలుగు మాత్రం: 65 68 69 117 190 191 250 252 255 260 261 262 268 272 391 392 395.

సంస్కృతం మాత్రం: 66 78 115 120 128 125 126 128 251 270 275 278 279 280 281 282 284 285 328 324 398.

భాషాప్రవీణకు ప్రవేశ పరీక్ష

20 21 22 26 24 25 26 75 76 77 78 79 82 85 86 92 96 99 100 102 104 139 181 182 188 185 186 141 178 179 180 194 195 196 197 198 199 201 202 205 206 208 210 211 212 213 286 287 288 289 291 293 297 299 305 307 309 333 347 340 341 344 354 355 356 357 359 360 361 364 365 366 369 370 372 373 400 405 406 408 409 418 419 421 422 430 431 432 435 436 437 439 440.

ఓరియంటల్ లెర్నింగు ప్రొఫిషియన్సీ సర్టిఫికెట్

మొదటి తరగతి: లేదు.

రెండవ తరగతి: 145 మాత్రం.

మూడవ తరగతి: లేదు.

పరకాలలో జాతీయోద్యమ శ్రీ వి. ఉమామహేశ్వరరెడ్డి గారి పినతండ్రి కవి వైద్యంలో ఉన్నత శిక్షణ పొందిన గత నెల 24 వ తేదీన అంతిమయాత్రకు వెళ్లారు.

హిందీ డిప్లొమా పరీక్ష

ప్రిలిమినరీ

1 మాత్రం.

హిందీ డిప్లొమా పరీక్ష - ఫైనల్

లేదు.

ప్రభుత్వ అకౌంట్ టెస్టు ఫలితాలు

కర్నూలు, మే 6: ఈ సంవత్సరం జరిగిన ప్రభుత్వ అకౌంట్ టెస్టు పరీక్షలలో ప్రధానోపాధ్యాయులకు, ప్రధానోపాధ్యాయులకు ప్రభుత్వం నిర్వహించిన అకౌంట్ టెస్టులో ఉత్తీర్ణులు అయిన వారి రెజిస్టర్ సంఖ్యలు ఈ క్రింది విధంగా ఉన్నవి:

1 2 3 5 6 20 26 30 41 41 ఎ 42 44 45 68 67 69 70 ఎ, 71 79.

59 సంఖ్య కలిగిన అభ్యర్థి పరీక్ష ఫలితం నిలుపుచేయడమైంది.

కార్మికులకు ప్రభుత్వ భీమా పథకం

10 లక్షలకుపైగా వర్తింప చేశారు

న్యూఢిల్లీ, మే 6: కార్మికుల ప్రభుత్వ భీమాపథకం జోన్లలో కార్మికజనాభాలో దాదాపు సగభాగం 10 లక్షల మందికి పైగా 1955-56 సంవత్సరంలో వర్తింపచేసినట్లు కార్మిక నివేదిక తెలుపుతోంది.

ఈపథకం ముద్రాసుసగరం తరిగిన ప్రదేశాలు హైదరాబాదుకు కేంద్రపాలిత ప్రాంతాలు కలకత్తానగరం, పశ్చిమబెంగాల్లు, ఆంధ్రలో కొన్ని పారిశ్రామిక కేంద్రాలకు, జోన్లు, అగ్రా, కాన్పూర్‌లకు వర్తింపచేయడమైనది. పనివారికి వైద్యసౌకర్యాలు కలగటం అభివృద్ధి అయింది.

సుమారు 1541800 పాతకోసులకు 4988000 వైద్యసహాయం అందించడమైనదని చెప్పారు. రాష్ట్రప్రభుత్వాలకు కార్మికులకు వైద్యసహాయం ఖర్చులనిమిత్తం రూ 5110680 ఎనిమిదిలక్షల చెల్లించినట్లు చెప్పారు.

ముదరాసు నగరంలో కార్మిక తరగతుల జీవన మూల్యం తగ్గుదలేమీ లేకుండా ఫిబ్రవరి 20 తేదీతో అంతమైనవారంలో 869 పాయింట్లుగా నిలిచి వుంది.

గంటల పంచాంగం

శ్రీ హేమలంబ సం॥ వైశాఖ శు॥ దశమి
1957 మే 9 గురువారం
సు॥ దశమి 14-8 తా॥ 16-32
సూర్యో 28-15 అ 24-45 సు.
సు॥ ఏకాదశి మే 10 శుక్రవారం
సు॥ ఏకాదశి 11-39 ఉ॥ 14-55
సూర్యో 23-40 అ 24-18 సు. శ

ఆంధ్రపత్రిక

ఒకరికి ఒకటి మించరింక
కరకర ఉత్రియను శత మదంబున కగు దా
పొదులను కనిపేయుచునికి
కలాయలను కరమర్మ నకమంబెల్లన్
(భక్తభారతము)

శ్రీ హేమలంబ సం॥ వైశాఖ శు॥ దశమి
గురువారం

సముచిత నిర్ణయము

ఆంధ్ర-తెలంగాణా ప్రాంతములకు ఒకే ఒక ప్రదేశ్ కాంగ్రెసు సంఘము వుండాలని హైద్రాబాదు కాంగ్రెసు సంఘం సర్వసభ్య సమావేశము తీర్మానించింది. తీర్మానము హైద్రాబాదు ప్రదేశ్ కాంగ్రెస్ సంఘ ఏకగ్రీవా మోదమును పొందలేదు. తీర్మానమును వ్యతిరేకించినవారు నలుగురు మాత్రమే ప్రతిఘటించి యుండవచ్చును. కాని, మొత్తం సభ్యులు 108 మందిలో 62 మందిమాత్రమె తీర్మానమునకు అనుకూలముగ నున్నారనే విషయమును గమనింపకుండుటకు వీలులేదు. హైద్రాబాద్ ప్రదేశ్ కాంగ్రెసు సంఘ భవిష్యత్ప్రతిపత్తిని నిర్ణయించుటకు మంగళవారము జరిగిన సర్వసభ్య సమావేశమునకు 90 మంది సభ్యులుమాత్రమే హాజరైనారు. వీరిలో 14మంది వారి అభిప్రాయమును తెలుపలేదు. ఆంధ్ర, హైద్రాబాదు కాంగ్రెసు సంఘములను కలిపివేసి ఆంధ్రప్రదేశ్‌కు ఒకే ఒక కాంగ్రెసు సంఘమును ఏర్పాటు చేయుటలో అధిష్ఠాన వర్గమువారు, ఆంధ్ర కాంగ్రెసు నాయకులు ఈ విషయములు అన్నింటిని గమనింప వలసియుండును. తెలంగాణా నాయకులు మరొకసారి ఆంధ్రులందరి ప్రశంసలకు పాత్రమైనారు. తెలంగాణాకు ప్రత్యేకముగా ప్రదేశ్ కాంగ్రెసు సంఘము మరికొంతకాలము వుండుట ఆ ప్రాంత నాయకులకు ప్రయోజనకరమే. కాని వారు స్వీయ ప్రయోజనమును గాక కాంగ్రెస్ అభివృద్ధిని, రాష్ట్రశ్రేయస్సును కాంక్షించి వివేకంతో కూడిననిర్ణయమును చేశారు. ఇందుకు వారిని అభినందించుచున్నాము.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతములకు ఒకే ఒక ప్రదేశ్ కాంగ్రెస్-సంఘము వుండాలని తీర్మానించుటతోపాటు తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెస్ సంఘము వుండాలని కూడా హైద్రాబాదు కాంగ్రెసు సంఘ సర్వసభ్య సమావేశము తీర్మానించినది. ఈవిధమైన ఏర్పాటుపై ఆంధ్ర - హైద్రాబాదు కాంగ్రెసు సంఘముల విలీనమునకు తెలంగాణా నాయకులు సమ్మతింప వచ్చునని ఇదివరకు మేము సూచించియుంటిమి. ఈ విధముగ ప్రాంతీయ కాంగ్రెసు సంఘములను ఏర్పాటు చేయుట వలన, వివిధ ప్రాంతములలో కాంగ్రెసు కార్యక్రమమును ఎక్కువ శ్రద్ధగా సాగించుటకు అవకాశము వుంటుంది. బొంబాయి ద్విభాషా రాష్ట్రముగ వున్నందువల్ల అక్కడ అమలు జరుగు పథకము ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రయోజన పడదని వాదించుట సబబుగాదు. కాంగ్రెస్ సంఘముల పునర్వ్యవస్థీకరణ సమస్యను రాష్ట్రాలను పునర్వ్యవస్థీకరించిన పద్ధతి ప్రకారము పరిష్కరించుట వాంఛనీయముగాదు. కాంగ్రెస్ యంత్రాంగము పరిపాలనా యంత్రం అంత పటిష్టముగ లేదు.

హైద్రాబాదు కాంగ్రెసు సంఘం తీర్మానము ప్రకారము రెండు ప్రదేశ్ కాంగ్రెసు సంఘముల విలీనము మరొక మాసము రోజులలో పూర్తి కావచ్చును. జూన్‌మాసములో అధ్యక్ష, కార్యదర్శుల, నూతన కార్యవర్గము ఎన్నిక జరుగవచ్చును. అటుతరువాత నే తెలంగాణా ప్రాంతమునకు ప్రాంతీయ కాంగ్రెసు సంఘము ఏర్పడవలసి యుండును. కాబట్టి ఆంధ్ర, తెలంగాణా కాంగ్రెసు నాయకుల నూతన కార్యవర్గ ఎన్నిక విషయములో వివేకముతో, రాజనీతిజ్ఞతతో ప్రవర్తించ వలసిన అవసరమున్నది.

అమ్మకంపన్ను మదింపు సలహా సంఘం

చట్టంలో అవకాశం లేకపోయినా ఏర్పాటు చేయిస్తామని హామీ

హైదరాబాదు, మే 7: చట్టంలో అవకాశం లేకపోయినా, అమ్మకంపన్ను మదింపు సందర్భంలో సంప్రదించేందుకు సలహా సంఘం ఒకదానిని ఉత్తరువుద్వారా ఏర్పాటు చేయిస్తామని అమ్మకం పన్ను బిల్లు పై శాసనసభలో జరిగిన క్లాజువారీ చర్చలో ఆర్థికమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ఇవాళ ప్రకటించారు.

అమ్మకంపన్ను చట్టంసవరణబిల్లులోని 30-వ క్లాజువరకు అంటే మొత్తం 17 క్లాజులు శాసనసభ ఇవాళ ఆమోదించింది. మొదటికి క్లాజునుంచి 12-వ క్లాజువరకూ అన్ని క్లాజులనూ సభ నిన్నటే ఆమోదించింది. అంటే 18-వ క్లాజునుంచి30-వ క్లాజువరకూ 17 క్లాజులను సభ ఇవాళ ఆమోదించింది. ఈ 17క్లాజులూ మొత్తం చూచాకు 30 సవరణలను ప్రతిపక్షసభ్యులు తీసుకురాగా అన్నింటినీ సభ తోసివేసింది.

ఈ సవరణలను వ్యతిరేకిస్తూ ఆర్థికమంత్రి ఇట్లా పోయినయిచ్చారు: "చట్టంలో అవకాశం లేకపోయినా పన్ను మదింపు సందర్భంలో సంప్రదించేందుకు ఇందుకు సంబంధించిన వర్గాలన్నిటికీ ప్రాతినిధ్యమిచ్చే సలహా సంఘం ఒకదానిని ఒక ఉత్తరువు ద్వారా ఏర్పాటు చేయిస్తాము. శాసన సభ్యులకూడా అందులో ప్రాతినిధ్యం ఉంటుంది. వర్తకుల లెఖ్ఖలను తనిఖీ చేసేప్పుడూ, వారి అవసరాలను పోలా చేసేప్పుడూ వాణిజ్యవర్గాల సహకారం తీసుకోవలసినదిగా అధికారులను ఆదేశిస్తాము."

మొత్తం వ్యాపారాన్ని వివరించే లెఖ్ఖలను కాపాలుచేసిన తరువాతనే కాలపు సంవత్సరాల లోగా పన్ను మదింపుజరగాలని బిల్లు 18-వ క్లాజులో ఉన్నది. లెఖ్ఖలను కాపాలుచేసిన తరువాతే 18 నెలల్లోగా పన్ను మదింపు జరగాలని ఈ క్లాజులో పేర్కొనుటకు సాధ్యపడదు. శ్రీ రత్నప్రభావతి తెచ్చిన సవరణను సభ తోసివేసింది.

ఈ సవరణలను వ్యతిరేకిస్తూ ఆర్థికమంత్రి ఇట్లా పోయినయిచ్చారు: "చట్టంలో అవకాశం లేకపోయినా పన్ను మదింపు సందర్భంలో సంప్రదించేందుకు ఇందుకు సంబంధించిన వర్గాలన్నిటికీ ప్రాతినిధ్యమిచ్చే సలహా సంఘం ఒకదానిని ఒక ఉత్తరువు ద్వారా ఏర్పాటు చేయిస్తాము. శాసన సభ్యులకూడా అందులో ప్రాతినిధ్యం ఉంటుంది. వర్తకుల లెఖ్ఖలను తనిఖీ చేసేప్పుడూ, వారి అవసరాలను పోలా చేసేప్పుడూ వాణిజ్యవర్గాల సహకారం తీసుకోవలసినదిగా అధికారులను ఆదేశిస్తాము."

మొత్తం వ్యాపారాన్ని వివరించే లెఖ్ఖలను కాపాలుచేసిన తరువాతనే లెఖ్ఖలను పంచత్సరాల లోగా పన్ను మదింపుజరగాలని బిల్లు 18-వ క్లాజులో ఉన్నది. లెఖ్ఖలను కాపాలుచేసిన తరువాతే 18 నెలల్లోగా పన్ను మదింపు జరగాలని ఈ క్లాజులో పేర్కొనుటకు సాధ్యపడదు అని శ్రీ రత్నప్రభావతి తెచ్చిన సవరణకూడా వీగిపోయింది.

మదింపుపన్నులో భంగం వాటిల్లించిన వర్తకుల అప్పీళ్లు వ్యవహారాలను కూడా అమ్మకం పన్నుల వివాదాల న్యాయస్థానం విచారించవచ్చు నని విశ్వనాథం గారి సభ్యుడు శ్రీ కాపిలా అగోపాల కృష్ణయ్య తెచ్చిన సవరణను సభ తోసివేసింది. సభ ఆమోదించిన నిబంధన ప్రకారం పూర్తిగా పన్ను వెనక్కి చేసే అప్పీలును అమ్మకం పన్నుల వివాదాల న్యాయస్థానం విచారిస్తుంది.

బిల్లులోని 21 వ నిబంధన ప్రకారం అప్పీలు దరఖాస్తుకు రు 100 ఋసుం చెల్లించాలి. అట్లా కాక రు10 ఋసుం గానీ, లేదా మదింపు ఉత్తరువులోని మొత్తం పన్నులో మాటికి సగం శాతం వసూలు అప్పీలు దరఖాస్తుతో చెల్లించాలని ఈ నిబంధనకు శ్రీ రత్నప్రభావతి తెచ్చిన సవరణ వీగిపోయింది. బిల్లులో నిర్దేశించినట్టు 'ఏ అధికారి' అయినా కొరినప్పుడు కాక, "వాణిజ్యపన్నుల కార్యాధికారి" కోరినప్పుడు వర్తకులు లెఖ్ఖలను దాఖలు చెయ్యాలని శ్రీ రత్నప్రభావతి తెచ్చిన సవరణనుకూడా సభ తోసివేసింది.

వర్తకుల అవసరాలకు అధికారులు సహకారమివ్వడం కేజస్టోర్లు పద్ధతులను అందుకు అవసరమైన ఉత్తరువులు జారీ తీసుకోవాలని 38 వ నిబంధనను పూర్తిగా మార్చి వేయగూడదూ శ్రీ రత్నప్రభావతి తెచ్చిన సవరణకూడా వీగిపోయింది.

చేతులుమారిన వ్యాపారంపై పన్ను మదింపు వ్యవహారంలో సలహాలిచ్చేందుకు సలహా సంఘాన్ని ఏర్పాటు చెయ్యాలని కమ్యూనిస్టుపార్టీ సభ్యుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు 18-వ క్లాజుకు తెచ్చిన సవరణకూడా వీగిపోయింది.

బెంగాల్ బీహార్ అస్సాంలలో కరువు

పంటలు చెడి, ధరలు పెరిగి ప్రజలకు నానాఅవస్థ

అన్నార్తులై బీహారులో 10 మంది మరణించినట్లు ఘోర వార్త

కలకత్తా, మే 7: "పశ్చిమ బెంగాలు, అస్సాము, బీహారు రాష్ట్రాలలో, బహుప్రాంతాలలో హాహాపరిస్థితులు తలెత్తాయి. ముఖ్యంగా బీహారులో, పశ్చిమ బెంగాలులో కొన్ని ప్రాంతాలలో ఇనుప గజ్జెలతల్లి విలయనాట్యం ప్రారంభించింది. బీహారునుంచి వస్తున్న వార్తలనుబట్టి జాబేకుహారా అనే వూళ్లో, అన్నార్తులై 10 మంది చనిపోయినట్లు కూడా తెలుస్తున్నది"

9 జిల్లాల్లో కటకట

పశ్చిమ బెంగాలులో కూడియా, ముర్షిదాబాదు, జల్పాయ్‌గురి, హూచ్ బీహార్, బంకురా, హౌరాజిల్లాల్లో, బీర్‌భూం, బుర్దవాన్, 24 పర్గనాజిల్లాల్లోకొన్ని ప్రాంతాల్లోను ఆహార పదార్థ కటకట ఏర్పడింది. బియ్యం ధరలు పెరిగిపోయినాయి. మనుగు 1 కి॥ రు 33 అ మొదలు రు 37 అ దాకా అమ్ముతోంది. ఇది ఇప్పుడు హెచ్చుతుమధ్యలో వున్నాయిగాని తగ్గేట్లు కన్పించడం లేదు.

పలుతావుల్లో రేషనింగు

రాష్ట్రంలో ఈపరిస్థితిని పరిశీలించి, పశ్చిమ బెంగాలు ప్రభుత్వం ఒక విధమైన రేషనింగు అమలులోకి తెచ్చింది. రాష్ట్రంలో పలుతావుల్లో కరువు పనులను గూడా ప్రభుత్వం ప్రారంభం చేయించింది. ఇంతవరకు ఈ పనులకు గాను 33 లక్షల రూపాయలు మంజూరు చేసింది.

బియ్యపుకోటా పెంపకం

కేంద్ర ప్రభుత్వం పశ్చిమ బెంగాలుకు ఇస్తున్న గోధుమకోటాను 34 శాతంనుంచి 80 శాతమన్నా అదనంగా పెంచింది. బియ్యపు కోటాను గూడా ఈనెలలో అధికం చెయ్యవచ్చు అనుకుంటున్నారు.

పన్ను వసూళ్లు నిల్పుదల

రాష్ట్రంలో ఆహార పరిస్థితిని దృష్టిలో పెట్టి పశ్చిమ బెంగాలు ప్రభుత్వం పన్ను వసూళ్లు నిల్పివేయడం జరిగింది. అల్లా ఇప్పుడు పన్నులు అప్పు ఇవ్వడం వసూళ్ళు చేయవద్దని కలుపు పెట్టింది. బకాయిలు వసూళ్ళను గూడా ఆపవలసినదని ఆజ్ఞాపించింది.

అస్సాంలో బియ్యం ధర హెచ్చింది

అస్సాంలో గూడా బియ్యపు ధరలు అధికమై, పెరిగి ప్రజలు నానాబాధలకు లోనౌతున్నారు. అదీ కాక ఈ యేడు ఈరాష్ట్రంలో పంట బాగా పండకపోయినందువల్లగూడా పరిస్థితి కొద్దిగా కొంచెము ఈపరిస్థితి వ్యవహారాలపై నానాటికీ దిగజారిపోతుంటుందని ఆర్థికమంత్రి శ్రీ బిశ్వేశ్వర్ శర్మ అన్నారు. ఇప్పుడు ఏర్పడ్డ పరిస్థితిని తట్టుకొనడానికి గాను కేంద్రాన్ని ఈ సంవత్సరం తమ రాష్ట్రానికి మరో 50 వేల టన్నుల బియ్యాన్ని కేటాయించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం అర్థించివున్నట్లు శ్రీ శర్మ ఈ సందర్భంలో తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ బియ్యాన్ని పంపించడానికి అంగీకరించిందని చెప్పారు.

అస్సాంప్రభుత్వం చేపట్ట వలసిన కార్యక్రమాలపై రాష్ట్రం ఆహార పరిస్థితిని గూర్చి చర్చించింది.

బీహారులో మరీ దుర్భరం

బీహారులో పరిస్థితి మహాదుర్భరంగా వుంది. పూర్ణియా జిల్లాలనుంచి వస్తున్న వార్తలు మరీ హృదయవిదారకంగా వుంటున్నాయి. ఈ జిల్లాలో దుర్భిక్షానికి కారణమైన జాబేకుహారా గ్రామంలో అన్నార్తులై 10 మంది చనిపోయారు. ధర్హారా కాణాలో ఒక గ్రామంలో అన్నంలేక కూడిపోతున్న 500 మందికి, గ్రామమునకు, వారి దగ్గర పిరిదగ్గర తండాలు వసూలుచేసి, ధారకం ఏర్పాటుచేశారు. ఈ జిల్లాలో కిషన్‌గంజ్ కాణాలలో పరిస్థితులు దుర్భరంగా వున్నాయి.

బీహారుఅంతా క్షామస్థితి

బీహారులో ఇతరజిల్లాల్లో స్థితిగూడా అంతగా బాగున్నట్లు కన్పించడంలేదు. అన్నిజిల్లాల్లోను పంటలు పాడైపోయినాయి. అన్నిజిల్లాల్లోను క్షామం తాండవిస్తోంది.

రాష్ట్రాన్ని కరవుప్రాంతంగా ప్రకటించాలని విజ్ఞప్తి

హైదరాబాదు, మే 6: బీహారు రాష్ట్రమంతటిని కరవుప్రాంతంగా ప్రకటించాలని పోలిసుపార్టీ కోరింది.

పార్టీ కేంద్ర కార్యాలయం, ఇవాళ ఒక ప్రకటనచేస్తూ, ప్రతిగ్రామంలోను నిల్వఉన్న ధాన్యాన్ని బహిరంగపరచి, పౌరసరఫరాలకు నిల్వచేయవలసిందిగా సూచించింది.

ఆహారధాన్యాలను కొనడాన్ని నిలిపివేస్తూనుకు ప్రజలకు కలుగకుండేటంతగా వృద్ధి చూపించడమేగాక, నిరుద్యోగ బత్తాయివ్వడమూ చేయాలని సూచించింది.

తెలంగాణా కాంగ్రెసు చేర్తుంది

(1 వ పుట తరువాయి)

కార్యవర్గం ఆమోదించిన తీర్మానానికి, సభలో ప్రతిపాదించిన తీర్మానానికి భావంలో ప్రధానమైన వ్యత్యాసమేమీ లేకపోయినప్పటికీ సభలో ప్రతిపాదించేందుకు అనుమతించారని అధ్యక్షుడు వివరించారట. "సర్వసభ్య సమావేశం సర్వసభ్య సమావేశానికి నివేదిస్తోంది" అని అంటే తీర్మానం సబబుగా ఉండేదేమో. కనుక ఈ సమావేశం తీర్మానాన్ని తిరిగి ప్రాయడం జరిగిందని అధ్యక్షుడు వివరించారట. శ్రీ కాజలింగం ఆమోదించిన సభాధ్యక్షుడు తోసివేశారట.

శ్రీ రంగారెడ్డి వైఖరి

ఈ తీర్మానంపై చర్చను ప్రసంగానికి వాయిదా వెయ్యాలనీ, దీనిపై కాంగ్రెసు అధిష్ఠానవర్గం వైఖరి ఎల్లావుంటుందో తెలుసుకున్న తరువాత నిర్ణయం చేయవచ్చునని మంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి అభిప్రాయపడ్డారట. ఆంధ్ర ప్రదేశ్ అంటిటికి కలిపి ఒక ఒక ప్రదేశ్ కాంగ్రెసు సంఘం ఏర్పాటుకు అధిష్ఠానవర్గం వైఖరి అనుకూలంగా ఉండవచ్చునని, మొత్తం రాష్ట్రమంతటికీ కలిపి ఒకేఒక ప్రదేశ్ కాంగ్రెసు సంఘం ఏర్పాటు చేయవలసిన అవసరాన్ని తెలంగాణా కాంగ్రెసువాదులు అప్పుడు పట్టుచెబితే కాగలుంటుందని శ్రీ కాశంగారెడ్డి అభిప్రాయమిచ్చారట. అతనువాటి తీర్మానంపై ఆయన తటస్థ వైఖరి నవలంబించారట.

ఇంకో ఇద్దరు మంత్రుల వైఖరి

దేశంలోని మిగతా రాష్ట్రాలన్నింటికీ ఒక్కొక్క రాష్ట్రానికి ఒక్కొక్క ప్రదేశ్ కాంగ్రెసు సంఘం ఏర్పడు తున్నప్పుడు ఆంధ్ర ప్రదేశ్‌కూడా ఒకేఒక ప్రదేశ్ కాంగ్రెసు సంఘం ఏర్పాటు కావడం అన్నివిధాలా మంచిదనిమంత్రులు శ్రీ కె. వి. నరసింగరావు పల్లారి వసరికాజాగారలు చెప్పినట్లు తెలుస్తున్నది.

ప్రాంతీయ కాంగ్రెసు సంఘాన్ని ఏర్పాటుచేసి అది ఎట్లా పని చేస్తే కొంతకాలం చూచి, బాగా పనిచేయకపోతే అప్పుడేరద్దు చేసుకోవచ్చునూడా మంత్రి శ్రీ కె. వి. నరసింగరావు చెప్పారట. కార్యవర్గం తయారు చేసిన తీర్మానానికి, ఈ సమావేశంలో దర్శకుడచ్చిన తీర్మానానికి కార్యక్రమే మీమీ విభిన్నంగా లేనందున అభ్యంతరాలు చెప్పవలసిన అవసరం కూడా లేదని అన్నారు.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలు రెండింటికీ కలిపి ఒకేఒక ప్రదేశ్ కాంగ్రెసుసంఘం ఉండాలనీ, కొంతకాలంపాటు తెలంగాణాకు ప్రాంతీయ కాంగ్రెసుసంఘం కూడా ఉండాలని త్రియతులు బొమ్మకంటి పర్యవాదాయణ, పి.వి. నరసింహారావుగారలు వివరించారట.

డాక్టరు చెన్నారెడ్డి వైఖరి

డాక్టరు చెన్నారెడ్డి యిట్లా జవాబిచ్చినట్టు తెలిసింది: "తెలంగాణాకు ప్రత్యేక ప్రదేశ్ కాంగ్రెసు సంఘం 1952 దాకా ఉండడానికి ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల కాంగ్రెసువాయకులమధ్య జరిగిన ఒప్పందం ప్రకారం అంగీకరించాం. శ్రీ కాళోజీ ఒడంబడికను అమలుచేసినట్లే ఆంధ్ర-తెలంగాణా నాయకుల ఒప్పందాన్ని కూడా అమలుచెయ్యాలి."

తెలంగాణాకు ప్రత్యేక ప్రదేశ్ కాంగ్రెసు సంఘం కొంతకాలం పాటుండడం అవసరమని శ్రీ వరకటం గోపాలరెడ్డి, శ్రీమతి కాంతాబాయ్ వాదించినట్టు తెలిసింది.

మారిన పరిస్థితులు

తెలంగాణాకు ప్రాంతీయ కాంగ్రెసు సంఘం అవసరమని శ్రీ వరకటం గోపాలరెడ్డి, శ్రీమతి కాంతాబాయ్ వాదించినట్టు తెలిసింది.

కాజలింగం ఇట్లా వాదించారట. శ్రీ కాళోజీ ఒడంబడిక జరిగిన పరిస్థితులు వేరూ—ఆంధ్ర తెలంగాణా కాంగ్రెసు నాయకుల ఒప్పందం జరిగిన పరిస్థితులు వేరూ. కాబట్టి లోపం త్యాగం చేసి—ఏ విధంగా వయినా వ్యవస్థను ఏర్పరచేందుకు దీక్షతో పనిచేసే తీరాలలో శ్రీ కాళోజీ ఒడంబడిక జరిగింది. కాంగ్రెసువాదు పదవులలోకి వచ్చిన తరువాత జరిగిన ఒడంబడిక ఆంధ్ర తెలంగాణా నాయకుల మధ్య జరిగిన ఒప్పందం."

"ప్రదేశ్ కాంగ్రెసుకు అనుబంధముగా మాత్రమేకాక, కాదనవలసి వస్తుంటే ప్రత్యేక ప్రాంతీయ సంఘం ఒకదానిని ఏర్పాటు చేయడం తెలంగాణాకే క్షేమం కాదు అంతా కలిసిపోయిన తరువాత విడుకపడిన ప్రాంతమైన తెలంగాణా ప్రాంతము అభివృద్ధికి అధికారంలో ఉన్నవారు విధిగా కృషిచేయక తప్పదు."

ప్రదేశ్ కాంగ్రెసుకు అనుబంధంగా తెలంగాణాకు ప్రత్యేక ప్రాంతీయ సంఘం అవసరమని శ్రీ కె. అచ్యుతరెడ్డి తదితరులు కూడా వాదించారు.

చర్చ అనంతరం గా జరుగుతోంది గనుక ఇక పూర్తి చెయ్యాలని రాత్రి పదిన్నరకు శ్రీ పి. వి. రాజేశ్వరరావు తెచ్చిన ప్రతిపాదనను సభ ఆమోదించింది.

ఆ తరువాత పైన వివరించిన తీర్మానాలపై ఓటింగు జరిగింది. అది తెల్లవారని ప్రకటించారు.

నరోత్తమ రెడ్డి హర్షం

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలు రెండింటికీ కలిపి ఒకేఒక ప్రదేశ్ కాంగ్రెసు సంఘం ఏర్పడాలని హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెసు సర్వసభ్య సమావేశం తీర్మానించి పంపడం పట్ల హైదరాబాదు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నూకల నరోత్తమరెడ్డి హర్షం ప్రకటించారు. ప్రకటనలో ఇట్లా ఉన్నది "ఈ రెండు ప్రదేశ్ కాంగ్రెసు సంఘాలనూ కలిపివెయ్యాలని ఆంధ్ర కాంగ్రెసు కూడా తీర్మానించిన తరువాత ఆంధ్ర కాంగ్రెసును రూపొందించే విషయమై ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షులతో నేను సమాలోచనలు జరుపుతాను. ఈ రెండు ప్రదేశ్ కాంగ్రెసు సంఘాల విలీనీకరణవిషయమై బహుశా ఈనెల 28 వ తేదీ ప్రాంతాల ఆంధ్ర కాంగ్రెసు కూడా ఒక తీర్మానం తీసుకుంటుంది."

"ఆంధ్ర కాంగ్రెసు కూడా విలీనీకరణ తీర్మానంచేసిన తరువాత తెలంగాణాకు ప్రత్యేక ప్రాంతీయసంఘాన్ని ఏర్పాటుచేయడానికి అవసరమైన నిబంధనలను రూపొందించేందుకు ఆంధ్ర ప్రాంతంనుంచి ఇద్దరూ, తెలంగాణా ప్రాంతంనుంచి ముగ్గురూ మొత్తం ఆయిదుగురు సభ్యులతో ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చేస్తాను. ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల కాంగ్రెసు ప్రతినిధులు బహుశా జూన్ మూడవ వారంలో సమావేశమై ఒకేఒక ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుణ్ణి ఎన్నుకుంటారు. రాష్ట్ర కాంగ్రెసు నిబంధనలను అఖిల భారత కాంగ్రెసు జాతీయ కమిటీ అందచెయ్యాలి. కాబట్టి కాంగ్రెసు సంఘాల ఎన్నికలవంటి వ్యవహారాలలో ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో ప్రస్తుతం కొన్ని లోటుపాట్లున్నవి. అటువంటివాటన్నింటినీ, ఉభయప్రాంతాల నాయకులూ సమాలోచనలలో పరస్పరం చేసుకుని అందరికీ ఆమోదయోగ్యమైన నిబంధనలను తయారుచేసుకోవచ్చు."

తూ. జర్మనీ కబళించడానికి వీలయ్యేదికాదు

దేశం ఏకంకానిది యూరప్ సమస్యలు పరిష్కారంకావు

బాన్, మే 7: తూర్పు జర్మనీ ఒకరు కబళించడానికి గాని, జీర్ణించుకోడానికిగాని శక్యమయ్యేదికాదని, బ్రిటిష్ ప్రధాని శ్రీ హెరాల్డ్ మాక్మిలన్ ఇక్కడ వారి గౌంవ్వాం జరిగిన విందులో ప్రసంగిస్తూ అన్నారు.

ఈ సందర్భంలో పూర్వం పోలండ్ పోలండ్ ప్రజలకు చెప్పిన ఈ క్రింది మాటలను శ్రీ మాక్మిలన్ గుర్తుకు తెచ్చారు. "మిమ్మల్ని రష్యన్లు కబళిస్తే నివారించడం ఎలాగో మీకు తెలియక పోతే, కనీసం జీర్ణించుకోకుండా విరోధించండి."

శ్రీ మాక్మిలన్, పశ్చిమజర్మనీప్రధాని శ్రీ అడెనావర్‌తో మూడుగంటల సమాలోచనలకు ఇవాళ ఇక్కడికి వచ్చారు.

జర్మనీ రెండుగా చీలిపోయినందువల్ల ప్రజల జీవితంలో వచ్చిన కష్టాలకు సామభూతి తెలుపుతూ, జర్మనీ ఏకమైతేకాని, యూరప్ సమస్యలకు పరిష్కారం అనేది అసాధ్యం, అని శ్రీ మాక్మిలన్ విదేశాంగశాఖలోఅన్నారు. శ్రీ మాక్మిలన్ వైఖరికి శ్రీ అడెనావర్ తృప్తిచెందినట్లు కనబడ్డారు.

ఇవాళ ఉభయ ప్రధానమంత్రులూ సమాలోచనలు ప్రారంభించారు.

పాయంకాలం శ్రీ మాక్మిలన్, గౌరవార్థం శ్రీ అడెనావర్ విందుచేశారు.

అభిప్రాయభేదాలు

విందు సందర్భంలో ప్రసంగిస్తూ, పశ్చిమజర్మనీకి పశ్చిమదిగువలో తాము కానిగిరిపడంకుకు శ్రీ మాక్మిలన్ హర్షం ప్రకటించారు.

ఉభయ ప్రభుత్వాలమధ్య ఏవో కొన్ని అభిప్రాయభేదాలుఉండవచ్చు. వీటిని క్రమంగా నివృత్తి చేసుకోగలం అని శ్రీ మాక్మిలన్ అన్నారు.

యూరప్ వ్యవస్థను సరిచేసి మాట్లాడేటప్పుడు ఇదుగో తెరలకు అతకలిపి ప్రపంచపోకడను పరిపాలనా వ్యవస్థలలో ప్రముఖమైన ఆసేవకులకి ప్రజలను విస్మరించరాదు. ఈ దృష్టి కోణంనుంచి విడిచిపెట్టలని జర్మన్లు పూనిస్తున్న దృఢనిరోధానికి శ్రీ మాక్మిలన్ ప్రశంస తెలిపారు.

జర్మనీ బ్రిటన్‌లమధ్య విభేదాలు కలిగించివి అనేక విషయాలుట్టాలున్నప్పటికీ, పైత్రిపవాకారాలను పాధించి మన్నుందు కార్యాచరణవస్తు కొలబద్దాలనే సంకల్పం ఉభయదేశాలకూ ఉన్నదన్నారు.

యూరప్‌లో శాంతులకు సంబంధించి బ్రిటన్ లో ప్రజలకు కొంతకాలంపట్టిక మాట నిజమే. కాని ఇటీవల బ్రిటిష్ ప్రజాభిప్రాయంలో మార్పువచ్చింది. ఈ మార్పులవల్ల ఇంక పశ్చిమ జర్మనీ బ్రిటన్‌లు నూతన వాతావరణంలో పరస్ప సమస్యలను పరిశీలించి అవకాశాలు కలుగుతున్నవి, అని శ్రీ మాక్మిలన్ అన్నారు.

సైనిక సమస్యలపై భేదాలు పోలేదు

బాన్, మే 8: అంతర్జాతీయ పరిస్థితి, పోలియట్ రష్యా వ్యవహార విధానాలను బ్రిటిష్ పశ్చిమజర్మన్ ప్రధాన మంత్రులు ఒకేవిధంగా అర్థం చేసుకున్నారట. కాని సైనిక సమస్యలపై ఉభయులకు అంగీకారం కుదరలేదని తెలుస్తున్నది.

నిన్న ఇవాళ ఇద్దరూ సైనిక సమస్యలను, ఆయుధ విసర్జన సమస్యను చర్చించారు.

ఉత్తర అట్లాంటిక్ కూటమి సైన్యాలు అణ్వస్త్రాలు సేకరించ వలసిందేనని ఉభయులూ ఏకాభిప్రాయంతో ఉన్నారట. కాని రైన్‌నదీ ప్రాంతంలో బ్రిటిష్ సైన్యంలో మార్పులను గురించి అంగీకారం కుదరలేదుట.

సైనిక కూటాల్లోంచి పాకిస్తాన్ తొలగాలి

కరాచీలో ప్రాక్ జాతీయ పక్షం ప్రదర్శనలు

కరాచీ, మే 7: సైనిక కూటాలలోంచి పాకిస్తాన్‌ను బైటికి రావాలని కోరుతూ, దేశంలో పారస్వత్యాలను ఉద్ధరించాలని కోరుతూ, పాకిస్తాన్ జాతీయరక్షణ కార్యకర్తలు, ఒక 100 మంది, నేడు కరాచీవీధుల్లో ప్రదర్శనలు, ఊరేగింపులు జరిపారు.

అంతకు కొన్ని గంటలకు ముందు, పాక్ అధ్యక్షుడు శ్రీ మిర్జా, ఉర్దూ రాయుబారి అధికారవర్గాలను పుచ్చుకుంటూ, "కాగాడ్ పంథి" ప్రచండ కాంతిగోళం అయినట్టివని, ఏకార్థకుటులయిన రాజ్యాల మధ్య అది, అని మాట్లాడి వున్నారు.

ఇక ఈ పాయంత్రమే ఒక 5 మంది ప్రభుత్వాన్ని, కాగాడు మనిలాపాటాలోంచి బైటికొచ్చాలని కోరుతూ, దేశాన్యాయమయిన శ్రీ మిర్జా ఇంతే ముందు కూర్చుని నిరాహారదీక్ష జరిపారు. నిరీ ఈ పోరాటం పారస్వత్వ మహోన్నత అధ్యక్షత్వంలో సాగుతోంది.

ఈ నిరాహారదీక్ష పూర్తయినాక ముందు దీని గూడా విధులపెంట పూర్తిగిరవచ్చాడు.

డిసెంబరులోగా రైల్వేసిబ్బంది వేతనసంఘం ఏర్పడాలి

ఇందుకు ప్రభుత్వంపై వత్తిడి తేవాలని శ్రీ వాసవాద విజ్ఞప్తి

వారణాసి, మే 7: రైల్వే పనివారి పరిస్థితి నానాటికి దిగజారిపోతున్నందున, 1957 డిసెంబరులోగా, రైల్వే పనివారి వేతనవిర్ణయసంఘం ఏర్పాటయ్యేట్లుగా, దేశంలోని రైల్వేపనివారందరూ, ప్రభుత్వంపై వత్తిడి తేవాలని, రైల్వేపనివారి జాతీయ సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎస్. ఆర్. వాసవాద హెచ్చరించారు.

మొగల్ సరాయ్‌లో జరిగిన యీ సమాఖ్యసర్వసభ్యసమావేశంలో శ్రీ వాసవాద ప్రసంగిస్తూ, కార్మికులకు తగిన జీతభత్యప్రమాణం అభివృద్ధి చేయకపోతే ప్రభుత్వం నెరపే ఏపార్టీ జయప్రదం కాజాలదని అన్నారు.

"రైల్వేపనివారల ఉద్యోగనియమాలు 1946 లో నిర్మాణించినట్టివి. కాని అప్పటికీ, ఇప్పటికీ పనివారల ఖర్చులలో ఎంతో వెత్తేమార్పు వచ్చింది."

"రైల్వేల రాబడి బాగా పెరుగుతూ వే ఉన్నందున, తమ స్థితిగతులు బాగుచేయడానికి ప్రభుత్వం తోడ్పడుతుందని పనివారు ఆశించారు. ద్వితీయ పంచవర్ష ప్రణాళిక అమలుకు ప్రజలు ఉత్సాహం చూపాలని, ప్రభుత్వం అభిలషించినట్టయితే రైల్వే పనివారికి తప్పకుండా పోయపడుతుందని ఆశించడంజరిగింది" అని వాసవాద అన్నారు.

కనుపుధత్వాన్ని పూర్తిగా తీరతంతో కలుపుకూ చేతనాల ప్రమాణాలను

సూయజ్ విషయంలో డల్లెస్‌ను వంచు దామని బ్రిటన్-ఫ్రాన్సులవిఫలప్రయత్నం

ఈజిప్టు షరతులకు అంగీకరించి త్వరలో ప్రకటన చెయ్యడమే బ్రిటన్‌కు గత్యంతరం

లండన్, మే 7 సూయజ్ కాల్వ వ్యవహారంలో అమెరికా వైఖరిని, బ్రిటన్, ఫ్రాన్సులవైఖరికి అనుకూలంగా మారుద్దామని, ఈమధ్య పశ్చిమ జర్మనీలో జరిగిన అట్లాంటిక్ మండల కాళ్యాలసభ సందర్భంలో, అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డల్లెస్‌తో, బ్రిటన్ విదేశాంగమంత్రి శ్రీ లాయడ్ మాట్లాడి చూచారుగాని, అందువల్ల ఏమీలాభం లేక పోయిందని అమెరికా వైఖరి ఈవిషయంలో ఇకమారదని శ్రీ డల్లెస్, శ్రీ లాయడ్‌కు స్పష్టంగా చెప్పి వేశారని ఇక్కడి అభిజ్ఞవర్గాలవారు కుండబద్దలు చేస్తున్నారు.

పారిస్‌లో ఐకమత్యబలపరీక్ష

నిన్న పారిస్‌లో ఇజిప్టువిషయాన్ని గురించి ఫ్రెంచి ప్రధానమంత్రి విదేశాంగమంత్రులు, అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డల్లెస్‌తో మాట్లాడి చూచారు. తమవైఖరికి అనుకూలంగా ఆయన్ను త్రిప్పుదామని చూచారు. కాని ఈప్రయత్నంలో ఆ ఫ్రెంచి కాయకులిద్దరు, విఫలులైనట్లు, సూయజ్ విషయంలో అమెరికావైఖరి ఇక ఎంతమాత్రం మారదని, శ్రీ డల్లెస్, ఈ ఇద్దరికీ, ఖచ్చితంగా చెప్పి నట్లు తెలుస్తున్నది.

ఇకగత్యంతరం లేదు బ్రిటన్‌కి

ఈ అన్ని ప్రయత్నాలు ఇట్లా అయి పోయినందువల్ల, ఇక బ్రిటన్‌కు, ఈజిప్టుషరతుల ప్రకారం సూయజ్ పరిష్కారానికి అంగీకరించడంతప్ప వేరుగత్యంతరం లేదని, ఈజిప్టుషరతులను అంగీకరిస్తూ త్వరలోనే ఒక ప్రకటనకాబడుతుందని కిప్పుడు ఈ అభిజ్ఞులు చెబుతున్నారు. తమ బింకాన్ని కాపాడుకుంటూ బ్రిటన్, ఏవిధంగా ఈప్రకటన చేస్తుందో తెలియదు గాని, మొత్తంమీద, ఇక ఆలస్యంచేయకుండా, ఈప్రకటనను చేయవలసిన పరిస్థితి ఏర్పడిందని వీరు అంటున్నారు.

గడ్డుటోరీ ఒత్తిడివల్ల 15 రోజులు ఆలస్యం!

బ్రిటన్ టోరీ ప్రభుత్వం, పార్టీలోని గడ్డు మనుష్యుల ఒత్తిడికి తట్టుకోలేక, ఇప్పటికే ఈ ప్రకటనను చెయ్యడంలో 15 రోజుల ఆలస్యం చేసింది. నిజానికి, అసలు 15 రోజులక్రిందటనే ఈప్రకటన వెలువడుతుందని మొదట అనుకున్నారు. కాని గడ్డుటోరీల అడ్డుపాటువల్ల ఆలస్యం అయింది. టోరీలు త్రీ మాక్మిలన్‌ను ఈజిప్టు షరతులకు అంగీకరించవద్దని, పట్టిన పట్టూ అన్నిదేశాలు, ఆ కాల్వను నిషేధించేట్లు చెయ్యవలసిందని బలవంతం చేస్తూ వచ్చారు. ఈ ఈజిప్టుకు ఇవ్వవలసి వున్న పైశాచికమైన ఆనందాలను, ఈజిప్టు, సుంకాలను బంగారంలోనో, డాలర్లలోనో, పౌండ్లలోనో చెల్లించాలన్న పట్టుదల నడిపించేదాకా, ఇవ్వబడినగూడా వీరు శ్రీ మాక్మిలన్‌కు సలహా ఇచ్చారు.

ఇప్పుడు మరోనాటకం

ఇక ఇప్పుడు ఈ సూయజ్ వ్యవహారంలో బ్రిటిష్ ప్రధానమంత్రి శ్రీమాక్మిలన్ ఈజిప్టుకు లొంగితే, కాంజర్వేటివ్‌లోని రాజీనామా ఇచ్చి, పార్లమెంటులో స్వతంత్రులుగా కూర్చుంటామని, ఒకఆర్గురు గడ్డుటోరీలు అలక పూని హెచ్చరికలు చేస్తున్నట్లు బ్రిటిష్ పార్లమెంటరీ వర్గాలవారు చెబుతున్నారు.

లాభంలేని బెదిరింపు

అయితే, వీరి బెదిరింపులను చూచి భయపడవలసిన అవసరం ప్రభుత్వానికి ఎంతమాత్రం లేదు. ఇప్పుడు టోరీప్రభుత్వానికి 58 ఓట్ల అధిక సంఖ్యాబలం పార్లమెంటులో వుంది. అందువల్ల ఈ ఆర్గురు గడ్డుటోరీలు పార్టీలోంచి పోయినా, శ్రీ మాక్మిలన్‌కు వచ్చినష్టం ఏమీ లేదు.

కాల్వవాడకం బ్రిటిష్ మంత్రి భావం

లండన్, మే 7: బ్రిటిష్ ఆర్థిక వ్యవస్థ నిలబడ్డానికి సూయజ్ కాలువ, పెద్దముఖ్యం కాదని ఆ కాల్వను మూసేస్తేగాని, దానికి వున్న దమకు న్నంత ప్రాముఖ్యం ఇప్పుడు లేదని బ్రిటిష్ రవాణామంత్రి శ్రీ హెరాల్డ్ వాట్‌కిన్‌సన్, నేడు, వరకుల రోడ్డు రవాణాసంఘం వార్షికపు విందులో మాట్లాడుతూ అన్నారు.

సూయజ్ కాల్వమీద ఆధారపడకుండా పని నడిపించుకు పోయేందుకు అన్ని విధాల సూర్చి స్నీ ఇప్పుడు ప్రభుత్వం ఆలోచిస్తున్నది. అందుకే కొత్తమూడు పంపు మార్గాలను గురించి, పెద్ద టాంకర్ల నిర్మాణాన్ని గురించి, రేవులను లోతు చెయ్యడాన్ని గురించి ఆలోచనలు చేస్తున్నది అని ఆయన ఈ సందర్భంలో వివరించారు.

కాల్వలోతు పెంచడానికి పథకం

కైరో, మే 7: మే 14 నుంచి సూయజ్ కాల్వలో అటునుంచి ఒక రెండుపాక్షాలు, ఇటునుంచి ఒక రెండు పాక్షాలు ఓడలను దాటించే పద్ధతిని, సూయజ్ కాల్వ అధికారవర్గం ప్రవేశపెట్టబోతున్నట్లు తెలుస్తున్నదని అల్ హాబ్ అనే ఈజిప్షియన్ పత్రిక నేడు ఒక వార్తను ప్రకటించింది.

ఈ నెలాఖరునుంచి ఈ కాల్వను లోతుచెయ్యడానికి గూడా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పుడు ఈ కాల్వ 12 మీటర్ల (39 అడుగుల) లోతు వుంది. దీన్ని 18 మీటర్ల (59 అడుగుల) లోతు చేస్తారు. అట్లాగే కాల్వ వెడల్పును గూడా పెంచుతారు.

అల్ హాబ్ పత్రిక ఈ వార్తలను గూడా ప్రకటించింది.

ఈజిప్ట్ సాంకేతికుల దక్షత

జనరల్ రేమాండ్ వీలర్ విశ్వాసం

న్యూయార్కు, మే 7: ఈజిప్టు సాంకేతికులకు సూయజ్ కాల్వను స్వయంగా నడుపుకోగల సామర్థ్యం వున్నదని లెఫ్టినెంట్ జనరల్ రేమాండ్ వీలర్ నేడు పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

లెఫ్టినెంట్ జనరల్ వీలర్ వాయవ్యత్వంలో నే, సమితి, తాత్కాలిక కాల్వను కూడుచేయించింది. ఆయన నేడు విలేఖరులతో మాట్లాడుతూ ఇలా అన్నారు: "కాల్వను కూడుచెయ్యడం పూర్తిగా పూర్తయింది. మే 3 నాటికే అంత పని ముగిసింది. ఇప్పుడు అక్కడ ఇక జరగవలసిన పని ఏమీ లేదు."

గాజా సరిహద్దుల్లో ఇజ్రాయిల్ కాల్పులు

ఈజిప్ట్ ఫిర్యాదు

కైరో, మే 7: గాజాప్రాంతంలో పరిహద్దులమీదుగా కాల్పులుసాగించి, ఇజ్రాయిల్ గస్తీదళం, ఇద్దరు ఈజిప్టు పౌరులను, తుపాకీగ్రాములను చేసింది.

ఈ కాల్పులు జాదాపు 30 నిమిషాలపాటు సాగినట్లు ఈజిప్టు తెలియజేస్తోంది.

సమితి ఈజిప్టు - ఇజ్రాయిల్ యుద్ధ విరమణ సంఘానికి ఈ విషయమై ఈజిప్టు ఫిర్యాదు గూడా చేసింది.

గాజాలో బార్క్లేస్‌బ్యాంక్: ఈజిప్ట్ వశం

లండన్ మే 7: గాజాలో బార్క్లేస్ బ్యాంకు శాఖను ఈజిప్టుప్రభుత్వం తన వశం చేసుకుంది. దీనికి బాంక్ ఆఫ్ అలగ్జాండ్రియా అని ఇప్పుడు పేరు పెట్టింది.

జపాన్ అణ్వస్త్ర సేకరణపై వివాదం

రాజ్యాంగ విరుద్ధం కాదని ప్రధాని ప్రకటన

టోకియో, మే 7: జపాన్ దేశ రక్షణకోసం అణ్వస్త్రాలను సేకరిస్తే అది రాజ్యాంగ విరుద్ధం కాదని ప్రధాని శ్రీ కిషీ పార్లమెంటులో ప్రకటించడంతో సోషలిస్టు సభ్యులు బల్లలు గుద్ది, ప్రభుత్వం రాజీనామా ఇవ్వాలంటూ కేకలు పెట్టారు.

రాజ్యాంగ విరుద్ధం కాదన్న మాత్రాన, ఇప్పట్లో అణ్వస్త్రాలు సేకరించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదనుకోవద్దని ప్రధాని అన్నారు.

అమెరికన్ అణ్వస్త్ర దళం జపాన్ రావడానికి అనుమతించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు వచ్చిన ఆరోపణలు నిజంకాదని ప్రధాని ఆ తరువాత కొట్టి వేశారు.

అధునిక యుద్ధం నిర్వహించాలంటే అణ్వస్త్రాలు జపాన్‌కు ఉండవలసిందే అని ప్రధాని అన్నారు. అయితే ఇది దేశరక్షణకేకాని, ఇతర దేశాలపై యుద్ధానికి ఉపక్రమించడంకోసంకాదు కాబట్టి రాజ్యాంగ విరుద్ధం కాదని ప్రధాని సమర్థించుకున్నారు.

యుద్ధబలం సేకరించరనీ, ఎవరిపైనా యుద్ధానికి ఉపక్రమించరనీ జపాన్ తన రాజ్యాంగంలో స్వయంగా అంతం విధించుకుంది. అందువల్ల జపాన్ అణ్వస్త్రాలను సేకరించడం రాజ్యాంగ విరుద్ధం అని సోషలిస్టుల వాదం.

ఇంతవరకూ జపాన్ ప్రభుత్వ వర్గాలవారు అణ్వస్త్రాలు కేవలం యుద్ధానికి ఉపక్రమించడానికే పనికి వస్తాయనే వారు. ఇవాళ ప్రధాని పైవిధంగా ప్రకటించడంతో, జపాన్ వైఖరిలో మార్పు వచ్చినట్లు కనపడుతున్నదని పరిశీలకులు అంటున్నారు.

అస్త్రపరీక్షా నిషేధానికి రాయబారం

టోకియో, మే 7: ఉదజని బాంబుల పరీక్షల నిషేధానికి ఉద్యమం సాగిస్తున్న జపాన్ మండలి రష్యా, అమెరికా, బ్రిటన్‌లకు మూడు రాయబార వర్గాలను పంపాలని నిశ్చయించింది.

బ్రిటన్ పరీక్షలపట్ల నిరసనగా క్రిస్టమస్ దీవులకు నౌకలు పంపాలనే ప్రతిపాదనపై వివాదాలు ఇంకా పరిష్కారం కాలేదు. పంపరాదనే అభిప్రాయం మండలిలో చాలా బలంగా ఉంటుంది.

దుష్ఫలితాలు 20 ఏళ్లకు తెలిసి వస్తాయి

టోకియో, మే 7. ఉదజనిబాంబు పరీక్షలు ఇప్పటి మాదిరే కొనసాగితే, మరో 20 ఏళ్ళలో వాయుమండలంలోని స్ట్రాంటియం-90 పదిరెట్లు పెరిగి పాలు, కాకాలు మొదలైనవి విషతుల్యమై మనుష్యులను పుట్టుకురుపు మొదలైనవి బాధించగలవని డిచ్చి వైద్య నిపుణుడు ఆచార్య కోహన్ చెప్తున్నారు.

అయితే వీని దుష్ఫలితాలు ఇరవై ఏళ్ళలోకాని బైటపడవన్నారు.

పౌలస్ అంచనాలకు బుంజువులు చాలవు

లండన్, మే 7: బ్రిటన్ ఉదజని బాంబు పరీక్షలవల్ల కనీసం వెయ్యిమంది మరణిస్తారనీ, కొన్ని లక్షలమంది రక్తదోషాది రోగాలతో శిక్షపులు జనించగలరనీ అమెరికన్ శాస్త్రజ్ఞుడు డా॥ లైనస్ పౌలస్ చేసిన అంచనాలను బుజువుచెయ్యడానికి తగిన ఆధారాలు న్నట్లు, బ్రిటిష్ వైద్యనిపుణులు అంటున్నారని, కామన్వెల్తు శాఖ మంత్రి లార్డు హేం ఎనుపభలో చెప్పారు.

క్రిస్టమస్ దీవులలో ఉదజనిబాంబు పరీక్షలను బాయిదావెయ్యాలని కార్మిక పక్ష సభ్యులు చేసిన సూచనను ఇవాళ మళ్లీ కామన్సుసభలో ప్రభుత్వం నిరాకరించింది.

ఈ పరీక్షల దుష్ఫలితాలను గురించి విభిన్నాభిప్రాయాలు వినవస్తున్నందువల్ల, నికరంగా కొన్ని అంశాలైనా తేల్చడానికి శాస్త్రజ్ఞుల అంతర్జాతీయ సమావేశం జరిపించాలని ఒక కార్మిక సభ్యుడు చేసిన సూచనను కూడా ప్రభుత్వం నిరాకరించింది.

శ్రీ ఒరోషిలోవ్‌కు ఎండ దెబ్బ

జకార్తాలో కార్యక్రమం రద్దు

జకార్తా, మే 7: రష్యా అధ్యక్షుడు శ్రీ ఒరోషిలోవ్‌కు ఎండ దెబ్బ తగలడం వల్ల, జకార్తాలో, అధ్యక్షుడు శ్రీ సోకర్నోతో కలిసి పర్యటించవలసి వున్న కార్యక్రమం రద్దయినట్లు అధికార వర్గాల వారు చెబుతున్నారు.

శ్రీ ఒరోషిలోవ్ ఇక్కడికి నిన్న సైగాన్ నుంచి వచ్చారు. ఇవాళ్ళ ఆయన ఇండోనీషియా స్వాతంత్ర్య ప్రకటన జరిగిన స్థలాన్ని, వీరుల స్మశానాన్ని దర్శించారు. ఇక్కడే ఆయనకు ఎండ కొట్టింది.

ఇవ్వాళ్ళ ఉదయం ఇండోనీషియా అధ్యక్షుడు శ్రీ సుకర్నో, ప్రధానమంత్రి డా॥ జాఅందా, విదేశాంగ మంత్రి శ్రీ సుబంద్రియోలు, శ్రీ ఒరోషిలోవ్ మరలసుకొని మాట్లాడారు.

ఇండోనీషియాలోని శతధిక క్రైస్తవ యువజన సంఘం, శ్రీ ఒరోషిలోవ్ పర్యటన పట్ల అసమ్మతిని తెల్పుతూ ఒక తీర్మానం చేసింది. నిన్న మధ్యాహ్నం శ్రీ ఒరోషిలోవ్, ఇండోనీషియా అధ్యక్షుని, భవనం వద్దకు వచ్చినప్పుడు వ్యతిరేక ప్రదర్శనలు ఆవిర్భవించినట్లు ప్రచారంలోకి వచ్చిన వార్తలను సైనికాధికారులు ఖండించారు.

ఉ మదరాసు, మే 7: మదరాసు ప్రభుత్వం బీడీ కార్మికుల పని పరిస్థితులను ఒక మార్గంలో పెట్టటానికి శాసనం చేయాలని ఉద్దేశిస్తున్నది. ఇందుకు నిమిత్తం ప్రభుత్వం నియమించిన ప్రత్యేకోద్యోగి తమ నివేదికను ప్రభుత్వానికి పంపారు. ఈనివేదికను ప్రచురించాలని కూడా ప్రభుత్వం తీర్మానించింది.

రష్యాలో స్టాలినిస్టు కేంద్రీకృత ఆర్థిక వ్యవస్థకు స్వస్తి

వస్తూత్పత్తిపై ప్రాంతీయ ప్రభుత్వాలకు అధికారం పంచడానికి పథకం

మాస్కో, మే 7: రష్యాలో స్టాలినిస్టు కేంద్రీకృత ఆర్థికవ్యవస్థకు స్వస్తిచెప్పి, అధికారుల, అజమాయిషీలు తదితర కారణాలవల్ల సంభవిస్తున్న వ్యర్థవ్యయాలను నివారించి, ప్రాంతీయ ప్రభుత్వాలకు అధికారం పంచడానికి, కమ్యూనిస్టుపక్ష కార్యదర్శి శ్రీ కృష్చేవ్ ఒక పథకాన్ని సోవియట్ పార్లమెంటు ప్రజాప్రతినిధులసభలో ప్రతిపాదించారు.

మే, జూన్ మాసాలలోనే మాస్కోలోని 203 పైగా కేంద్ర మంత్రిత్వశాఖలనురద్దుపరచి, వస్తూత్పత్తికార్యక్రమాల నిర్వహణం, నిర్వహణ, పరిశీలన కర్మాగారాలను 92 జాతీయ ఆర్థిక మండలుల ద్వారా నిర్వర్తింప చెయ్యాలనేది శ్రీ కృష్చేవ్ చేసిన ముఖ్యసూచన. ఈ 30 శాఖలూరద్దు కావడంతో, మాస్కోలో ప్రస్తుతం ఉన్న పారిశ్రామికాధికార సంస్థలలో మూడోవంతు మాస్కోనుంచి తరలిపోతాయన్న మాట. పారిశ్రామిక వస్తూత్పత్తికి, ముడి సామగ్రి శుద్ధికి సంబంధించిన 30 పైగా ఉన్న మంత్రిత్వ శాఖలలో ఎనిమిదింటిని మాత్రమే మిగల్చాలని శ్రీ కృష్చేవ్ తమ పథకంలో సూచించారు. వీనిలో పూర్వ ప్రధాని శ్రీ మాలెంకోవ్ అధికారంలో ఉన్న విద్యుచ్ఛక్తి కేంద్రాల శాఖ ఒకటి. దీనిలో ఇప్పుడు విద్యుచ్ఛక్తి కేంద్రాల నిర్మాణ శాఖను కూడా కలుపుతారు.

ఇదిగాక విమానయానం, నౌకా నిర్మాణం, రేడియో పరికరాలు, రసాయన ద్రవ్యాలు, మధ్యతరగతి యంత్రాల నిర్మాణం, రవాణా పరికరాల నిర్మాణం దేశరక్షణకు సంబంధించిన కర్మాగారాలు ఇవి రష్యా కేంద్ర ప్రభుత్వం అధీనంలోనే ఉంటాయి.

శ్రీ కృష్చేవ్ తమ పథకాన్ని సభలో వివరించినప్పుడు ఛలోక్తులు విసురుతూ, ఉత్సాహంగా ఉన్నారు.

మంత్రివర్గాలను రద్దుపరిచి, కొందరు జనాన్ని మాస్కోనుంచి తర్లించాలని శ్రీ కృష్చేవ్ అన్నారు. రష్యన్ ప్రాంతీయ ప్రభుత్వాలకు కేంద్రక ప్రభుత్వపు శాఖలకు మాస్కోలో ఉండకూడదు. కెమెరోవాలో ఉండాలి, అన్నారు. ఫెరస్ లోహాలపరిశ్రమల శాఖ మాస్కోలో కాకుండా వెయ్యి మైళ్ళ దూరంలో మరో నగరంలో ఎక్కడో ఉండాలి అన్నారు.

అధికారుల కర్కశ పెత్తనాలు ఎక్కువైనాయని శ్రీ కృష్చేవ్ విమర్శించారు. వీరి మూలంగా ఏటేటా కోట్ల కొద్దీ రూబుల్స్ వ్యయమౌతున్నాయన్నారు.

8½ లక్షలమంది అధికారులు: వెయ్యికోట్ల ఖర్చు

రష్యాలో ఎనిమిదిన్నర లక్షలమంది అధికారులూ ఉద్యోగులూ ఉన్నారు. వీరికోసం ఏటేటా వెయ్యి కోట్ల రూబుల్స్ ఖర్చవుతోంది. అజమాయిషీ దార్లు వెనుక నిలుచుని నిత్యం అజమాయిషీ చెయ్యవలసిన అవసరం లేకుండానే, రష్యన్ కార్మికులను వస్తూత్పత్తి వృద్ధికి ప్రోత్సాహపరచడమే ఉద్యోగులూ అధికారులకర్తవ్యం, అని శ్రీ కృష్చేవ్ అన్నారు.

కృష్చేవ్ పథకాన్ని సుప్రీం సోవియట్ ఆమోదించవలసి ఉంది.

రష్యాలో వ్యర్థవ్యయాలను నివారించి, అతి స్వల్పకాలంలో అమెరికాతో సమానస్థితి సాధించడంకోసం ఈ పథకం తయారయిందిట. "అతి స్వల్పకాలం" అంటే కనీసం, పదిహేనేళ్లు అని కొందరు రష్యన్లు చెప్తున్నారు.

కృష్చేవ్ పథకం ప్రకారం జాతీయ ఆర్థికమండలులను ఒక్కొక్క పారిశ్రామిక వర్గానికి ఒక్కొక్కటి చొప్పున నిర్మిస్తారు.

సైనా పారుసన కూడా ఈ మండలాలు ఉంటాయి. ఇవి సైనా మొదలైన తూర్పు ఆసియా కమ్యూనిస్టురాజ్యాల వస్తూత్పత్తి కార్యక్రమాలతో సహకారం సాధించడానికి ప్రయత్నిస్తాయి.

1924 లో లెనిన్ మృతి అనంతరం, ఇంతటి విప్లవాత్మకమైన కార్యక్రమం రష్యా ఆర్థిక వ్యవస్థలో రాలేదని, విదేశీ నిపుణులు అంటున్నారు.

సైబీరియాకు కోట్లాది ప్రజల తరలింపు

నాలుగుకోట్ల మంది కార్మికులున్న ప్రభుత్వ నిర్వహణలోని పరిశ్రమలు, నిర్మాణ కేంద్రాలు మొదలైనవానికి ఈ పథకం వర్తిస్తుంది.

ప్రపంచంలోకెల్ల పెద్దదైన నిర్దిష్ట ప్రణాళికాబద్ధ ఆర్థికవ్యవస్థలో ఇంతటి పెద్ద పరిణామాన్ని తీసికొంటే కష్టే లోగా సాధించాలని ప్రయత్నం జరుగుతుంది. క్రమక్రమంగా పదిహేనేళ్లలో ఈ పథకం అమలు జరిపడంలో, యూరోపియన్ రష్యానుంచి సైబీరియా ప్రాంతాలకు కోట్లాదిప్రజలను తరలించవలసి వస్తుంది.

స్టాలినిస్టు కేంద్రీకృత ఆర్థికవ్యవస్థ మారి కృష్చేవ్ వికేంద్రీకరణ అమలు జరిగే సరికి, సోవియట్ యూనియన్‌లోని 15 ప్రాంతీయ ప్రభుత్వాలకూ అనేక అధికారాలు దక్కుతాయి.

పరిశ్రమలు, నిర్మాణ కార్యక్రమాల యాజమాన్యంపై తమ నివేదికను దేశం తుదిగా నిర్ణయించిందని శ్రీ కృష్చేవ్ అన్నారు. కీలకంకు పైగా సమర్పణల్లో జాబితాను కోట్లకు పైగా ప్రజలు తర్జించారట. సోవియట్ ప్రజాస్వామ్యానికి ఇది మరో నిదర్శనం అన్నారు శ్రీ కృష్చేవ్. రష్యాప్రజలు తమ నివేదికపట్ల హర్షాతిరేకాలు తెలియపరిచారన్నారు.

మందులపై అమ్మకం పన్ను మినహాయింపు

రాజస్థాన్ ప్రభుత్వనిర్ణయం

జయపూరు, మే 7: ఆల్లోపతి, హోమియోపతి మందులపైనా, మందు దినుసులపైనా, అమ్మకంపన్ను మినహాయించడానికి, రాజస్థాన్ ప్రభుత్వం నిశ్చయించింది.

అమ్మకంపన్ను కొన్ని వస్తువులపై ఎక్కువచేస్తూ, యింతవరకు, ఈ పన్ను మినహాయింపబడిన కొన్నింటిపై పన్ను విధిస్తూ, ఈ మందులపై అమ్మకం పన్ను మినహాయిస్తూ ప్రభుత్వం యివాళ ప్రకటన చేసింది.

అయితే, అమ్మకంపన్ను మినహాయింపుకోళ్ళ, ఆల్లోపతి, హోమియోపతి మందుల వ్యాపారస్థులు-పాలీశా వ్యాపారం రు 12 వేలు, 20 వేలు మధ్యన ఉన్నట్లయితే రు 150, అంతకు దాటిన ప్రతి పదివేలకు రు 100 చెల్లించి పన్ను మినహాయింపుకు తృప్తిపత్రం పొందవలసి ఉంటుంది, అనే మరకు ఒకటి ప్రభుత్వం విధించింది.

శ్రీ నెహ్రూ సిరియా ఆహ్వానం

డెమాస్కస్, మే 7: తమ సంవత్సరము జూన్‌లో గాని, జూలైలో గాని తమ దేశానికి రావలసిందని ప్రధాన మంత్రి నెహ్రూకు సిరియా ప్రభుత్వం ఇంకో ఆహ్వానాన్ని పంపించింది.

లండనులో జరిగే కామన్‌వెల్త్ ప్రధానుల సభకు పోతూ, డెమాస్కస్‌లో దిగవలసిందని ముందు ఒక ఆహ్వానాన్ని ఈ ప్రభుత్వం పంపించింది. కాని అది శ్రీ నెహ్రూకు అనుకూలముగా లేనందువల్ల ఇప్పుడు ఈ ఆహ్వానాన్ని పంపించింది. కామన్‌వెల్త్ సభ తర్వాత పోతూ ఇక్కడ దిగవలసిందిగా తమ ఇందులో శ్రీ నెహ్రూను కోరారని సిరియా విదేశాంగ మంత్రి శ్రీ సయీద్ హాలా బితర్ నేడు విలేఖరులకు తెలియజేశారు.

భద్రాచలం పడవ ప్రమాద విచారణ

21, 22 తేదీలలో హైదరాబాదులో మొదలు

హైదరాబాదు, మే 7: భద్రాచలం పడవప్రమాదం విచారణ, యీనెల 21, 22 తేదీలలో హైదరాబాదులో తిరిగి ప్రారంభమౌతుందని, విచారణ సంఘాధ్యక్షుడు శ్రీ ఆర్. బి. రామకృష్ణం రాజా చెప్పారు. ఈ సంఘంలో ఐదుగురు సభ్యులున్నారు.

ఇంతవరకు భద్రాచలం, కొత్తగూడెములలో యీసంఘం విచారణ పూర్తి చేసింది.

పింఛను దారులకు అదనంగా రు 6

భీమవరం, మే 8. తాలూకా పింఛను దారులసంఘం ఇటీవల సమావేశమై యస్. జి. వో. ఒకిచ్చినట్లే పింఛన్ దారులకూడా అదనంగా రు 6 మంజూరు చేయాలని కోరుతూ తీర్మానించారు.

తాలూకా యస్. జి. వో. ల సంఘ కార్యవర్గం శ్రీ కె. వెల్లారావు అధ్యక్షతన సమావేశమై నెలకు రు 6 అదనపు జీతం చాలదని మద్రాసులోనే నెలకు రు 12 వరకు పెంచాలని కోరుతూ తీర్మానించారు. (స్వ. వి.)

నౌ సిల్కు చీరెలు

అత్తరు...

మరియు ఒక సీసా

రెక్స్

"శ్రేష్ఠ పానీయము"

తీసుకురా



ఆరెంజ్ స్క్వాష్, లెమన్ స్క్వాష్, లైమ్‌జ్యూస్ కార్డియల్, లెమన్ జాస్తీ, పెరపులు మరియు రెక్స్ ఆరెంజ్‌ను మీ రెక్స్ స్టోర్‌కు పంపుడి వద్దు

కార్న్ ప్రాడక్ట్స్ కంపెనీ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్

బొంబాయి - 1

విజయవాడ మునిసిపాలిటీ

టెండరు నోటీసు

ఈ దిగువ పంతకము చేసినవారికే 14-5-57 తేదీ సా॥ 4 గంటల తరువాత నిర్ణీత ఫారములలో ఈ క్రింద వివరించిన పనులకు సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. పదరు టెండర్లు ఈ దిగువ పంతకము చేసినవారికే అడిగోరిన మునిసిపల్ ఆఫీసులో తెరువబడును. ఏ కారణమూ తెలియపర్చకుండా అన్ని టెండర్లుగాని, లేక దేని ఒక్క టెండరును గాని, అంగీకరించుటకుగాని, నిరాకరించుటకుగాని కొన్నిలుపారికి హక్కు కలదు. టెండరు ఫారములకుగాను 11-5-57 తేదీ సా॥ 4 గంటలోగా వాటి కొరకు గా వివరించిన సొమ్మును మునిసిపల్ ట్రజరీలో చెల్లించి ఫారములు పొందవచ్చును. మునిసిపల్ ఇంజనీరు వారి ఆఫీసులో ఆఫీసు పనివేళలు లేకలలో కాంట్రాక్టు డాక్యుమెంట్లను చూసుకొనవచ్చును.

వరుస నెం.	పనిపేరు	ఎస్టిమేటు మొత్తం	టెండరు డిపాజిటు	సొమ్ము డిపాజిట్టు	ఫారము ఖరీదు
		రు.	రు.		రు.
1.	1957-58 సంవత్సరపు జంతువధశాలలకాను చేసే పని.	3000/-	75/-	75/	2-0-6
2.	పబ్లిక్ హెల్త్‌వారి నిర్వహణలో పట్టణ సుంతిటా మన్ను పెట్టి మరుగు దొడ్లు, ఎండిన మట్టి మరుగుదొడ్లు శాసుచేత.	8500/	215/	215/-	2-0-6

మునిసిపల్ ఆఫీసు, విజయవాడ, 8-5-57. } మునిసిపల్ కమీషనరు

దక్షిణ రైల్వే, టెండరు నోటీసు

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు (కేటరింగు బ్రాంచి) దక్షిణరైల్వే పార్కుటౌన్, మద్రాసు-3 వారిచేత, డిపార్టుమెంటువారిచే వదరుప ఈ క్రింది రిఫ్రెషుమెంటు రూములకు డైనింగు కౌర్టు మొదలగువాటికి ఈ క్రింది సామగ్రి సరఫరా చేయుటకు వేరు వేరుగా సీలు వేసిన టెండర్లు, నిర్ణీత ఫారములలో కోరబడుచున్నవి.

వరుస నెం.	సామగ్రిపేరు	కాంట్రాక్టు కాలపరిమితి
1	ఉప్పుడుబియ్యం	1-6-57 నుండి
2	ఎండుమిర్చి	అను నెలలు.

గమనిక :— ఒక టెండరుఫారములో టెండరుదారులు తమ కిష్టమున్నచో ఒక వస్తువుకుగాని, రెండు వస్తువులకుగాని టెండరు పంపుకొనవచ్చును. ఒక టెండరు రెండు వస్తువులకు టెండరు పంపుకొనవలయునన్న నిబంధన లేదు. రెండు వస్తువులలో దేనికి టెండరు పంపుకొన్నప్పటికీ వదరు టెండరు పరిశీలింపబడును.

ఉప్పుడుబియ్యమునకు, ఎండుమిర్చికి టెండర్లు

కాయపురములోని రైల్వే రిఫ్రెషుమెంటు రూమ్‌కొరకును, కంట్రాక్టర్లు తమ స్వంత ఖర్చులమీద తమ సప్లయిచేయు వస్తువులను అందచేయవలెను.

2. టెండర్లు పెట్టదలచినవారు తమ టెండర్లను నిర్ణీతఫారములో పంపవలెను. వదరు ఫారమును ఈదినుప సంతకముచేసినవారి కార్యాలయమునుండి ఫారము 1 కి రు 5/-లు (విడురూపాయలు మాత్రమే) స్వయముగాగాని, లేక మునియార్డరుద్వారా గాని, చీఫ్ కాషియర్, దక్షిణరైల్వే, పార్కుటౌన్, మద్రాసు-3 వారిపేర చెల్లించి, దేనికై చెల్లించుచున్నారో విశదపరచుచూ వదరు రశీదును జాబులుచేసి పొందవచ్చును.

3. టెండరు ఫారములు ఇతరులకు మార్చుకూడదు. కాని సొమ్ము తిరిగి వాపసుచేయబడదు. టెండరు ఫారములు 20-5-57 తేదీ సా॥ 3 గం॥ తరువాత అమ్మబడవు.

4. ఒక్కొక్క టెండరుకు చెల్లించవలసిన బయానా సొమ్ము వదరు సొమ్మును చీఫ్ కేషియరు దక్షిణ రైల్వే మద్రాసు-3. వారికి చెల్లించ వలసిన ఆఫరుతేదీ, టెండర్లు జాబులుచేసికొనవలసిన చివరి తేదీ ఈ క్రింద వివరింపబడినవి.

వరుస నెం.	వస్తువుల పేర్లు	చెల్లించవలసిన బయానా మొం.	చివరి తేదీ. బయానాకు	టెండరుకు
1	ఉప్పుడు బియ్యం	రు. 850/-	28-5-57	27-5-57
2	ఎండుమిర్చి	రు. 400/-	,,	,,

5. ఇనకంటాక్సు చెల్లించినట్లు వకాలాచేయబడిన ఒరిజినల్ సర్టిఫికెట్లను నిర్ణీత ఫారములో టెండర్లకు జతచేర్చి పంపవలెను.

6 రైల్వేవారినుండి లోగడ కంట్రాక్టు క్రింద రావలసిన సెక్యూరిటీ డిపాజిట్లు వగైరాలు ఈ కాంట్రాక్టుకు యే పరిస్థితిలోనూ అడ్జస్టు చేయబడవు. టెండరుఫారముల ఖరీదు, అందుకు చెల్లించవలసిన బయానా మొత్తము చీఫ్ కాషియరువారికి చెల్లించవలెను, కాని యీ ఆఫీసులోకాదు. మరొక విధముగా టెండరు డిపాజిట్టు చెల్లించినయెడల చెల్లనేరదు. రెండూ రెండు విధములైన వేరువేరు కాంట్రాక్టులుగా తెలిసికొనవలెను.

7. తక్కువ టెండరుగాని, మొదటిక్కు టెండరుగాని అంగీకరించు బాధ్యతను యీ అడ్మినిస్ట్రేషనువారు వహించరు. మరియు యే టెండరును నిరాకరించుటకుగాని, అంగీకరించుటకుగాని గల కారణములు తెలుపవలసిన బాధ్యత వహింపరు. అంతేగాక ఒక కంట్రాక్టు అయిటము ఒకరికంటె యెక్కువ మంది కాంట్రాక్టర్లకు యిచ్చే అధికారం పొందియున్నారు.

ఇతర వివరములు, షరతులు టెండరుఫారము చూడగోరదగినవి.

మద్రాసు-3. తి 6-5-57. } చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.

విశాఖపట్నం, రాజమండ్రి, కెజవాడ, గుంటూరు, నెల్లూరు, కుర్నూలు & హైదరాబాదులలో నమోదు చేసి కాశ!

కవిరాజ్ పండిత శుద్ధానంద శర్మ, వైద్య వాచస్పతి ప్రసంద ప్రఖ్యాత "నవరత్నకల్ప" కవిపెట్టినవారు ఇంతియాలోని ముఖ్య నగరాలకు ప్రతి వెల విచ్చేసెదరు

• విశాఖపట్టణం •
ప్రతినెల 10 నుం 3 నుండి సాం 7-30 వరకు
గ్రీన్ లాండ్సు హోటల్ ఫోన్ : 632

• రాజమండ్రి •
ప్రతినెల 11-వ తేదీ (ఉ॥ 7-30 నుండి సాం॥ 5 వరకు) శాంతి నివాస్ ఫోన్: 22-A

• విజయవాడ-2 •
ప్రతినెల 12 తేదీ పెర్కంపోటల్: మనుతి బిల్డింగ్, గాంధినగర్ ఫోన్: 288

• గుంటూరు •
ప్రతినెల 13 వ తేదీ, ఉదిని శ్రీ కృష్ణ భవన్, స్టేషన్ రోడ్డు ఫోన్: 181

• నెల్లూరు •
ప్రతినెల14తేదీ ఉ॥7-30నుండి12-30వరకు హోటల్ అజంతా బ్రాంక్‌రోడ్, ఫోన్ : 100

• మదరాసు •
ప్రతినెల 14 సాయంకాలం 15 ఉదయం, సాం॥ అంబాసిడర్ హోటల్, 151 మౌంట్ రోడ్, ఫోన్: 84291

• హైదరాబాదు •
ప్రతినెల 27 తేది కాశ్మహాల్ హోటల్ కింగ్‌కోఠి రోడ్, ఫోన్ : 5591.

సంప్రదించు వేళలు : ఉ॥ 7-30 నుండి మ॥ 12 30 వరకు సాం॥ 4 నుండి రాత్రి 7-30 వరకు పై తేదీని గుర్తించుకొని, వారి విలువైన వైద్య సలహా పొందుడు వేళలు తప్పకుండుటకు విమానంలో వెళ్లెదరు.

"నవరత్న కల్ప వాడండి"

కుష్ఠు, మూలిశ్యాణ ముత్యాలు, పగడాలు, వజ్రాలు, గోమేధికములు, నీలమణులువగైరా తొమ్మిది విలువగల రాళ్లు కలిసినది.

దీర్ఘవ్యాధులు, నూతన్నవ్యాధులు పోగొట్టి, పూర్ణారోగ్యం ఇచ్చుటలో పాటలేనిది.

వరమూల బలహీనత, అజీర్ణవ్యాధులు బోదకాలు, భగందరము, పొట్ల, నాడీ వ్రణము, మూలవ్యాధి, ఉబ్బసం, రక్త దోషం, దీర్ఘవ్యాధులు, నూతన్నవ్యాధులు పోగొట్టి, పూర్ణారోగ్యం ఇచ్చుటలో పాటలేనిది.

ఉచిత లిటరేచరుకు వ్రాయండి.

NAVRATNA KALPA PHARMACY
Jullundur City (India)
Grams: "Navratna"

హాయిగా నుండుడు

విరక్తు స్నాన సమయమునందు ఏది మంచిదో తల్లి ఎరుగును, శుద్ధమైన పదార్థములనుండి తయారుచేయబడినట్టి, హమామ్, సుకుమారమైన చర్మములకు చల్లనిది మరియు దాని మృదువైన, సమృద్ధియగు నురగ శమనపర్చి పరిశుభ్రపర్చును.

టాటావారి
హమామ్
టాయిలెట్ సబ్బు



Printed and Published for Nageswara Rao Estate (private) Ltd. by S. Radhakrishna at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhuprasad.

కేరళ ముఖ్యమంత్రి 'సహాయ నిరాకరణ'

శాసనసభనుంచి శ్రీ తానుపిళ్లై నిష్క్రమణ

త్రివేంద్రం, మే 7: కేరళ ముఖ్యమంత్రి శ్రీ పంబూద్రిపాడ్, పత్రికా విలేకరులతో మాట్లాడుతూ "సహాయ నిరాకరణ" జరిపి, అనంతరం, ప్రభుత్వ పతి మందిరంనుంచి, ప్రతిపక్షాలు కోర్కెను మన్నించడానికి అంగీకరించారు.

ముఖ్యమంత్రి శ్రీ పంబూద్రిపాడ్, గవర్నర్ ప్రసంగంమీద కృతజ్ఞత సమాధానం ఇస్తూ మాట్లాడినాడాంట్లో, కొన్ని అంశాలు అసత్యంగా వున్నాయని, ఆ అంశాలనుగురించి సభ్యులకు మాట్లాడనీయాలని శ్రీ తానుపిళ్లై కోరారు. అందుకు ముఖ్యమంత్రి అంగీకరించలేదు. తన్ను మాట్లాడనీయక పోతే, సభలోంచి వెళ్ళిపోవలసి వస్తుందని శ్రీ తానుపిళ్లై అన్నారు. వెళ్ళిపోయినారు.

శ్రీ పంబూద్రిపాడ్ తమ ప్రసంగంలో, శ్రీ తానుపిళ్లై అనని మాటలను, అన్నట్లు ఆయన అన్నట్లు తమ ప్రసంగంలో ఉదహరించి మాట్లాడారు. అప్పుడే శ్రీ తానుపిళ్లై, తన్ను మాట్లాడనీయవలసిందని, ముఖ్యమంత్రి ఆక్రమంగా ఎత్తిన అంశాలకు తాను సమాధానం ఇవ్వవలసివున్నదని అడిగారు. అందుకు శ్రీ పంబూద్రిపాడ్ అంగీకరించలేదు. ఇట్లా ఆయన బయటికి పోవడం జరిగింది.

ముఖ్యమంత్రి ఈ వైఖరిని తనకు విచారం కల్గిస్తున్నదని కాంగ్రెస్ ప్రతిపక్షనాయకుడు శ్రీ ఛాక్కో అన్నారు. ముఖ్యమంత్రి ఈ వైఖరి మామూలు పంప్రదాయాలకు విరుద్ధంగా వున్నదని విమర్శించారు.

ఇంతలో ఒక కాంగ్రెసు సభ్యుడు ముఖ్యమంత్రి ఈ వైఖరికి అధిక్షేపిస్తూ, సభాపతిని తీర్చివెయ్యవలసిందని కోరారు. సభాపతి ఈలా అన్నారు. ఒక సభ్యుడు మాటవినకపోతే నేను చేసేది ఏమీ లేదు. ఆ సభ్యుణ్ణి నేను బలవంతపెట్టి మాట విన్పించలేను కాని ముఖ్యమంత్రి, పరిస్థితి సందర్భాలలో, సభ్యులు అభ్యర్థనలను గౌరవించడం యోగ్యమని నేను భావిస్తున్నాను."

అప్పుడు ముఖ్యమంత్రి, తల ఒగ్గి, సభలోకి వచ్చి, తన స్థానంలో కూర్చున్నారు.

శ్రీ తానుపిళ్లై అప్పుడు సభలోకి వచ్చి, తన స్థానంలో కూర్చున్నారు.

కేరళంలో సమాజ వికాస కార్యాలు

రాష్ట్రోద్యోగులతో మహాబృందం చర్చలు

త్రివేంద్రం, మే 6: కేరళంలో సమాజవికాస కార్యక్రమాలను గురించి జాతీయ విస్తరణ కార్యకలాపాలను గురించి రాష్ట్రప్రభుత్వంతో చర్చించడం నిమిత్తం వచ్చిన శ్రీ ఎ. ఎ. మెహతా బృందం నేడు రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శితోను, ఇతర శాఖల కార్యదర్శులతోను, అభివృద్ధి కార్యక్రమోద్యోగులతోను పదిహేడు యేండ్ల కార్యక్రమం ఉదయం చర్చలు జరిగించింది.

ఈ సందర్భంలో ఈ కార్యక్రమాలను గురించి, పద్ధతి, పరిణామాలను గురించి, ముందు ముందు పడవలసిన కార్యక్రమాలను గురించి వీరు సమాలోచించారు. వ్యవసాయ అధిక ధాన్యోత్పత్తిని గురించి, వివిధ శాఖలమధ్య సహకార, సంయోజనాలను గురించి, అవసర ఉద్యోగిబృంద నియామకాన్ని గురించి, స్థానిక ఉత్సాహాన్ని శీలాలను గురించి గూడా చర్చలు జరిగాయి.

కేరళలో మద్య నిషేధం

నిర్ణయానికి రాలేదని మంత్రి వెల్లడి

తిరువనంతపురం, మే 6: మద్య నిషేధం విషయంలో ప్రభుత్వం తన విధానాన్ని ఇంకా నిర్ణయించుకోలేదని మద్యనిషేధం మంత్రి కుమారి కె. ఆర్. గౌరి ఇవ్వాళ శాసనసభలో తెప్పారు.

ఉపప్రశ్నలకు సమాధానంగా పూర్వపు ప్రభుత్వాలు అనుసరించిన విధానమును ఇంతవరకు మార్చలేదని అన్నారు.

ప్రతిపక్ష నాయకుడు శ్రీ దళోత్ ప్రశ్నకు రాష్ట్ర వ్యాప్తంగా మద్య నిషేధం అమలుచేస్తామని ఈలా తెప్పలేదని ముఖ్యమంత్రి శ్రీ పంబూద్రిపాడ్ సమాధానం ఇచ్చారు.

విప్లవంలో విజయమే ప్రధానం

భూదాన కార్యకర్తలకు జయప్రకాశ్ సలహా

ఎర్నాకులం, మే 7: ఏరకమైన విప్లవమైనా లక్ష్యసాధనే మనస్సులో వుంచుకోవాలి గనుక ఏమి చేసివుండవచ్చును, ఏమిచేస్తే బాగుండేది అని ఆలోచించకూడదని విన్న భూదాన కార్యకర్తల సభలో శ్రీ జయప్రకాశ్ తెప్పారు. 1957 ఆఖరు అయ్యేలోగా అన్ని గ్రామాలను గ్రామదానాలుగా మార్చి, భూక్రాంతిని సాధించటానికి పర్యవసానిని వినియోగించాలని శ్రీ జయప్రకాశ్ అన్నారు.

ఇంతవరకు 2800 వరకు గ్రామదానాలు లభించాయి. ఈ సంవత్సరాంతంలోగా ప్రతిగ్రామం గ్రామదానంగా రావాలి. గ్రామరాజ్య స్థాపనకు మొదటిమెట్టు గ్రామదానం. వ్యక్తి ప్రధానమైన అహింసాత్మక సమాజ స్థాపన మా లక్ష్యం. సమాజ వికాస కేంద్రాలు, జాతీయ విస్తరణ కేంద్రాలలో పని చేస్తున్న కార్యకర్తలు ప్రత్యేక శిక్షణ పొందినవారుగా ప్రభుత్వోద్యోగులకంటే కొంచెం మెరుగు. సమాజ వికాస కార్యక్రమానికి పరోదయ కార్యక్రమానికి నేడా ఏమన సమాన్నాన సమాలంగా మార్చటం పరోదయ కార్యక్రమం లక్ష్యం" అని జయప్రకాశ్ అన్నారు.

సమాజ వికాస కేంద్రాలు

అభివృద్ధికి న్యాయార్హులు మహిళల సమావేశం

న్యూయార్క్, మే 6: అమెరికాలో నివసిస్తున్న పాంథిక సంక్షేమం తదితర కార్యకలాపాలను పరిశీలించి, విద్యార్థి, ఆసియా దేశాలలోని సమాజ వికాస కేంద్రాలను అభివృద్ధి పరచే ఉద్దేశ్యంతో యీ దేశాల మహిళా ప్రతినిధులు యిక్కడ సమావేశం జరుపుతున్నారు. ఈ సమావేశం మూడువారాలపాటు జరుపుతుంది.

అమెరికాలోని ఒక మహిళాసంఘం 12 ఆసియా దేశాలనుంచి 18 మంది ప్రఖ్యాత మహిళలను ఆహ్వానించింది.

ఆరోగ్యం, కుటుంబక్షేమం, విద్య, గృహనిర్మాణరంగాలలో, ఆసియా, పాశ్చాత్యదేశాలు, దాదాపు ఒకే విధమైన సమస్యలను ఎదుర్కొంటున్నట్లు వీరు అంగీకరించారు.

ఇండోనేషియా, పాకిస్తాన్, కాంబోడియా, జపాన్, బర్మా, తాయ్‌లాండ్, భారతదేశం, కొరియా, ఫిలిప్పైనులీపులు, మలయా, జాతీయవైద్య దక్షిణకొరియా దేశాల మహిళా ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొంటున్నారు.

సూయజ్‌స్థితి ప్రమాదకరంఅని ఫ్రెంచిభావం

పారిస్, మే 6: ఈజిప్టు చెప్పిన మరకులకారం అయితే సూయజ్ అంతర్జాతీయ జలమార్గంగా ఉండబోదనీ, సూయజ్ పరిస్థితి ప్రమాదకరంగా ఉందనీ, ఫ్రెంచిప్రభుత్వ నాయకులు అమెరికా విదేశాంగ కార్యదర్శి శ్రీ డలెస్‌కు చెప్పారట.

ఫ్రెంచిప్రధాని శ్రీ మోలే, విదేశాంగమంత్రి శ్రీ క్రిస్టియన్ పినో శ్రీ డలెస్‌తో గంటసేపు మాట్లాడారు.

తరణాతి విలేకరులు కలుసుకున్నప్పుడు, సూయజ్ పరిస్థితే మరీచిక్కుగా ఉందని ఫ్రెంచివారు చెప్పినట్లు శ్రీ డలెస్ తెలియజేశారు. సూయజ్ స్థితి అమెరికన్లకూ తృప్తిగా లేదు అన్నారు.

నవీన దృక్పథంతో సమస్యల పరిష్కారం

అలవరచుకోవాలని యువకులకు మీనన్ విజ్ఞప్తి

బొంబాయి, మే 6: నిశాలాలు, ప్రదేశాలకు యువతీ యువకులు లొంగిపోరాదనీ, స్వయంగా ఆలోచించి, నవీన దృక్పథంతో సమస్యలను పరిష్కరించాలనీ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ భారత రక్షణశాఖ మంత్రి శ్రీ కృష్ణమీనన్ విజ్ఞప్తిచేశారు. పిల్లే, పురాతన సాంప్రదాయాలను విడనాడవలసిన పనిలేదనీ, ఈ సాంప్రదాయ, అనుభవాలలో వర్తమాన పరిస్థితిని దక్కడిద్దుకోవాలనీ ఆయన అన్నారు. జాతీయ లక్ష్యాలను సాధించడానికీ, దేశాన్ని ఉన్నతీకరంగా ఉంచడానికీ మాత్రమే యువతీ యువకులు కృషిచేయాలికాని రాజకీయ సమస్యలలో చిక్కుకోరాదనీ అన్నారు.

వీధి పార్లమెంటులో పోలీసులు చేరాలి

వీధి పార్లమెంటు సభ్యులకు శ్రీ కృష్ణమీనన్ ఈ సాయంకాలం అతిథిగా ఉన్నారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు బొంబాయి ముఖ్యమంత్రి అధ్యక్షత వహించారు.

ఈ పార్లమెంటు 1952 నుంచి అమలులో ఉంది. పార్లమెంటుకు రాజ్యాంగం, నిబంధనలు ఏమీ లేవు, దీనిలో ఎవరైనా వారి సభ్యులు కావచ్చు. ఈ పార్లమెంటు సమావేశం ప్రతిరాత్రి 9 నుండి 12 వరకూ కల్బాదేవిలోని విద్యుత్ సరఫరా కేంద్రం వద్ద జరుగుతుంది. సామాన్య మానవునికి అవసరమైన విషయాలను గురించి వీరు చర్చిస్తారు. ఈ విషయాలు అన్నిటినీ శ్రీ మీనన్‌కు ఇచ్చిన వ్యాగత పత్రంలో ఈ పార్లమెంటు సభ్యులు, బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ సంఘ కార్యదర్శి శ్రీ రామభాహాపాండే తెలిపారు.

ఈ పార్లమెంటు సమావేశంవల్ల రస్తాకు ఇబ్బంది కలిగినా, దర్యాప్తేమీ తీసికోకపోలేదా ఉండేందుకు ఆంతరంగిక శాఖను నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ దశరథను ఈ పార్లమెంటు సభ్యునిగా చేర్పించాలని వ్యాగత పత్రానికి సమాధానం ఇస్తూ శ్రీ మీనన్ అన్నారు. రాష్ట్రంలోని ప్రతిపోలీసు కూడా దీనిలో సభ్యుడుగా చేరాలన్నారు.

దేశంలో తంతివిభాగం పరిశీలనకు సంఘం

సుధీర్ కంజీలాల్ అధ్యక్షుడుగా

న్యూఢిల్లీ, మే 6: దేశంలో తంతి తపాలాలలో తంతి విభాగం ఎట్లా పనిచేస్తున్నదీ, సమీక్షించడానికి, సమీక్షించి, అది ఇంకా బాగా పనిచేయడానికి తగు సిఫార్సులు చెయ్యడానికీ, కేంద్ర ప్రభుత్వం ఒక విచారణ సంఘాన్ని నియమించింది.

దీనికి అధ్యక్షుడుగా శ్రీ సుధీర్ కె. కంజీలాల్‌ను నేమించారు. ఈయన తంతి తపాలాశాఖ డిప్యూటీ డైరెక్టరు.

తంతి విభాగం డైరెక్టరు శ్రీ ఇ. వి. పాయ్, చీఫ్ సూపరింటెండెంటు శ్రీ సి. హెచ్. వైష్ణవ్, తంతివిభాగం డిప్యూటీ డైరెక్టరు శ్రీ సి. బి. ఆసిజా, శ్రీ ఎం. ఎల్. గౌర్‌లు ఇందులో సభ్యులు. శ్రీ ఆసిజా ఈ సంఘం కార్యదర్శిగా పని చేస్తారు.

విచారణాంశాలు

వీరు విచారణచేసే అంశాలు ఇవి: (1) ఇప్పుడు తంతి విభాగం ఎట్లా పని చేస్తున్నదీ పరిశీలించాలి. అంటే తంతి విభాగకార్యాలయాల పరిపాలన దగ్గర నుంచి, తంతులుతీసుకోవడం, పంపడం, బట్వాడా చెయ్యడం, వరకు జరిగే అంతా వ్యవహారాన్ని పరిశీలించి, ఆ వ్యవహారాన్ని ఎట్లా ఇంకా బాగుచేయవచ్చో, సూచించాలి.

(2) ఈ క్రింది విషయాలను పరిశీలించి తగు సిఫార్సులు చెయ్యాలి: (1) ఇంజనీరింగు పద్ధతులను గురించి, తంతివార్తా ప్రసార సంబంధాలను గురించి పరిశీలన చెయ్యాలి. (2) ప్రస్తుతం తంతితపాలా కార్యాలయాలు చాలాబోట్లకలిసి వుంటున్నాయి. వీటిని విడదీసి, వేరు వేరుగా పెడితే, ఎట్లా వుంటుందో పరిశీలించాలి. (3) మెరిక్రింద పద్ధతిని ప్రవేశపెట్టడానికి ప్రస్తుతం వున్న ప్రమాణాలు చాలా, లేదో, విచారించాలి. రికార్డిచ్చింగు పద్ధతి పనిచేస్తున్న వైఖరిని గూర్చి గూడా పరిశీలన చెయ్యాలి.

(3) ఉద్యోగులను గురించి, కార్యాలయ కొమాటలను గురించి, పరిశీలించి, అవసర మనుకున్న మార్పులను, సంస్కరణలను సూచించాలి. (1) తంతి వార్తా ప్రసార వ్యవహార సిబ్బంది; తదితర సిబ్బందులయొక్క విద్యాదిక ప్రమాణాలను గురించి పరిశీలించాలి. (2) ప్రస్తుతంవున్న సిబ్బంది తరగతులను గూర్చి, వారి విద్యాదిక మైన అర్హతలను గురించి విచారణ చెయ్యాలి. (3) తంతి కార్యాలయాలలో పని చేస్తున్న వివిధ తరగతుల ఉద్యోగులకు (ప్రమోషన్లు (పైకెయ్యడం మొదలైనవి) ఎట్లా చేస్తే బాగుంటుందో సిఫార్సు చెయ్యాలి. (4) ఉద్యోగులకు శిక్షణ మొదలైన వాటిని గురించి పరిశీలన చెయ్యాలి. (5) ఉద్యోగులు ఉత్సాహంగా పని చెయ్యాలంటే ఏమిచేస్తే బాగుంటుందో సూచించాలి. (6) కార్యాలయం భవనాలు, మొదలైనవాటిని గూడా విచారణచెయ్యాలి. (7) ఇతరసౌకర్యాలను గూర్చి సిఫార్సులు చెయ్యాలి.

8 నెలల్లో పనిపూర్తికావాలి

దేశంలో వివిధప్రాంతాలలో వున్న తంతివిభాగ కార్యాలయాలను ఈ సంఘంవారు చూస్తారు. సౌకర్యాలు గ్రహిస్తారు. ఉద్యోగుల సౌకర్యాన్ని, ఉద్యోగి సంఘాల సౌకర్యాన్ని గూడా గ్రహిస్తారు. ఈ పనివంతా వీరు ఒక కార్యస్థానాన్ని ఏర్పాటు చేసుకున్న అనంతరం 8 నెలలలో ముగించుకొని, ప్రభుత్వంవారికి నివేదికను సమర్పించాలి.

25 సంవత్సరాల తర్వాత తరిగి

తంతి తపాలా శాఖలో తంతి విభాగం పని చేస్తున్న పద్ధతిని గూర్చి పరిశీలన చెయ్యించాలని కేంద్రప్రభుత్వం చాలాకాలంగా అనుకుంటున్నది. ఇట వంటి పరిశీలన జరిగి ఇప్పటికి 25 ఏండ్లు కావస్తోంది. 1932 లో బ్రిటిష్ వాళ్లు అధికారంలో వున్నప్పుడు ఇటువంటి సంఘాన్ని నేమి, పరిశీలన చేయించారు. ఆ తర్వాతి, ఈవిభాగం బాగా విస్తరించింది. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందింది. అందువల్ల ఇప్పుడు ప్రభుత్వం ఈ విచారణ సంఘాన్ని నియమించింది.

తూర్పు పడమరలను కలిపిన మహాకవి

టాగూరుకు రాష్ట్రపతి భక్త్యంజలి

న్యూఢిల్లీ, మే 6: "భారతదేశాన్ని తన్నుతాను తెలుసుకొని ఇతరులకు తెలిసేటట్లు చేసి, సాహిత్యం ద్వారా తూర్పు, పడమరలను రెన్నిటినీ హితం చేసిన మహనీయుడు టాగూరు" అని రాష్ట్రపతి డాక్టరు రాజేంద్రప్రసాద్ అన్నారు.

టాగూరు జన్మదిన సందర్భంలో రాష్ట్రపతి ఇంకా ఇట్లా తెప్పారు.

"రవీంద్రుని జన్మదినం భారతదేశ సాహిత్య, సాంస్కృతిక, రాజకీయ చరిత్రలో ప్రారంభమైన నూతనకాన్ని జ్ఞాపకం చేస్తుంది. పాశ్చాత్య విజ్ఞానం అంటే వ్యామోహం వున్నా భారతీయుల మనస్సును ఆలోచనలను పాశ్చాత్యులకు తెలియ తెప్పటకు ముందుకు తచ్చింది మహాకవి టాగూరేఅన్నారు."

స్వీడన్ రాకుమారి ప్రేమ పైఅంక్ష

లండన్ మే 6: ప్రేమించి, పెండ్లి చేసికొనే శ్రీ డగ్లస్ హోం అనే యువకుని కలిసికొనే వీలులేదని స్వీడన్ రాకుమారి మార్గరెటాకు ఆమె పితామహుడు ఆరవ గస్టావా తెలివారని "సండే ఎక్స్‌ప్రెస్" పత్రిక చెప్పింది.

శ్రీ డగ్లస్ హోం బ్రిటన్‌లోని లార్డ్ సభలో కన్సర్వేటివ్ పక్షీయుడు. ఎర్ల్ ఆఫ్ హోం తిమ్మని కుమారుడు. వయస్సు 35 సంవత్సరాలు. ఈయన ఒక లండన్ ప్రచారసంస్థలో ఉద్యోగిగా ఉన్నాడు. అది కాక, ప్రతిరోజూ పాయింటు కాలం ఒక హోటల్‌లో పియానో వాయిస్తాడు.

రాకుమారిని వివాహం చేసికోవడానికి అనుమతిరావటంటూ అతడు వ్రాసిన ఉత్తరానికి ఇదిస్వీడన్ రాజు సమాధానం.

రాకుమారిని డగ్లస్ హోం వివాహమాడడం అసాధ్యమని మార్గరెటా తల్లి శ్రీ హోంకు తెలియజేసింది.

"శ్రీ హోంకు రాకుమారి సుందరాడదానికి తగిన డబ్బులేదు. తగిన శోభా లేదు. అతడు రాకుమారిని వివాహమాడడం అసాధ్యం." అని మార్గరెటా అక్షరాలపై అజమాయిషీ కలిగించిన కౌంట్ ఎర్ల్ ఎబన్ తెలిపారు. దీనికి, శ్రీ హోం ను వివాహమాడితీరాలని రాకుమారి భావిస్తే, దీనిని నిరోధించేశాసనం ఏమీ స్వీడన్‌లో లేదనీ, ఇప్పుడామెవయస్సు 23 సంవత్సరాలు కావడంవల్ల వివాహ విషయంలో ఆమె తల్లిదండ్రుల అనుమతిని పొందవలసిన అవసరం లేదనీ కూడా ఆయన తెలిపారు.

మార్గరెటాకు ఆమె వివాహమాడుతు చెప్పిన అభ్యంతరంపై న్యాయాన్యాయాలను దానికి లండన్‌లో శ్రీ హోం వివరించారు. కాని నిన్న ఉదయం రాకుమార్తెకు ఆయనఒక ఉత్తరం వ్రాశారు. దీనికి లక్కతో సీల్ వేశారు. రాకుమారిని వివాహమాడకు తిలంపును ఆయన విడనాడనని ఈత్రిక వ్రాశింది.

జోర్డాన్ పూర్వసైనిక అధిపతుల నేరవిచారణ

లండన్, మే 6: జోర్డాన్ పూర్వ సైన్యాధిపతులు జనరల్ నవారీ, జనరల్ హియాలీలను, దేశద్రోహ నేరాలకు విచారించదగలరని, రెయూటర్ రేడియో ప్రకటించింది.

వీరిద్దరూ డెమాస్కస్‌నుంచి సైకిళ్ళపట్లు క్రింద పడి వారం వార్తలు వచ్చాయి. ఇద్దరూ తమ పదవులకు రాజీనామాలిచ్చి జోర్డాన్‌నుంచి మాయమైపోయినవారే.

కాశ్మీర్ పాకిస్తాన్‌లో చేరి తీరుతుంది

—సురావర్దీ

కాంకార్, మే 6: "కాశ్మీర్ పాకిస్తాన్‌కు చెందవలసినదే, చెంది తీరుతుందికూడా" అని పాకిస్తాన్ ప్రధాని శ్రీ సురావర్దీ ఇక్కడ పత్రికా ప్రకటన చేశారు.

పాకిస్తాన్ అభివృద్ధి చెందాలంటే శాంతి అవసరం. ఇంగుకు సమిష్టి రక్షణ వ్యవస్థలో చేరక తప్పదన్నారు.

శ్రీ సురావర్దీ రెండురోజులు కాయ్‌లాండులో వుంటారు.

కృత్రిమ మంగా తుపానుల సృష్టి

మాస్కో మే 7: కృత్రిమ మంగా తుపానులు సృష్టించడానికి, సోవియట్ శాస్త్రవేత్తలు నల్లసముద్ర తీరంలో క్రిమియాలోని సేమిక్ వద్ద ఒక పరిశోధనాగారం నెలకొల్పినట్లు, "సోవియట్ యూనియన్" రివ్యూలో వెల్లడించబడింది.

ఈ పరిశోధనాగారంలో గంటకు 40 మైళ్ళ వేగంగల గాలిని సృష్టించవచ్చునట. ప్లేగ్ అనే సోవియట్ శాస్త్రజ్ఞుడు యీ పరిశోధనాగారాన్ని యేర్పాటు చేశాడు.

అణు ప్రమాదాలకు బీమా

లండన్, మే 7: బ్రిటిష్ జనరల్ బీమా కార్పొరేషన్ మిగతాబీమా కంపెనీల సహకారంతో అణుశక్తి ప్రమాద బీమాను ప్రారంభించడానికి సంకల్పించినట్లు కార్పొరేషన్ మేనేజరు వెల్లడించారు.

ఈ రకమైన బీమా వ్యాపారానికి రక్షణల పూనను ప్రత్యేకించడానికి యీ కంపెనీ నిశ్చయించింది.

రష్యాలో స్పెయిన్ దాచిన బంగారం

మెల్బోర్నపురం, మే 6: స్పెయిన్‌లో 1987 లో అంతర్యుద్ధం సంభవించినప్పుడు, రిపబ్లికన్లు, రష్యాలో దాచి ఉంచిన 500 టన్నుల బంగారం, వీరికి పంపిన ఆయుధాలకొంద వ్యయం అయిపోయిందని సోవియట్ ప్రభుత్వం, ఇక్కడి రష్యా రాయబార కార్యాలయం ద్వారా ప్రకటించింది.

తూర్పు పాక్‌లో అల్పసంఖ్యాకుల స్థితి

ప్రస్తుతం కొంత మేలే అని దేశాయ్ ప్రకటన

కలకత్తా, మే 7: తూర్పు పాకిస్తాన్‌లోని అల్ప సంఖ్యాకుల స్థితి ప్రస్తుతం కొంత మెరుగేనని, బలవంతం అనుమతి పత్రాలను కోరడం తగ్గిందనీ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పాకిస్తాన్‌లోని భారత హైకమీషనరు శ్రీ పి. సి. దేశాయ్ తెలిపారు. అల్ప సంఖ్యాకులకు సంబంధించిన అనేకవిషయాలలో ప్రస్తుతం తూర్పు పాకిస్తాన్ ప్రభుత్వం శ్రద్ధ వహిస్తోందనీ, అల్ప సంఖ్యాక వర్గాల సమస్యలను పరిశీలించడానికి ఆర్థికమంత్రి శ్రీ మనోరంజన్ ధార్ అధ్యక్షతన ఈ మధ్యనే ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారనీ ఆయన తెలిపారు.

ఢాకానుండి కరాచీ వెడుతూ శ్రీ దేశాయ్ ఇక్కడ దిగారు. ఈ రాత్రికి బయలుదేరి కరాచీ వెడతారు.

బొంబాయిలో పట్టపగలు రు 50 వేల దోపిడీ

బొంబాయి, మే 7: తూర్పు బొంబాయిలో ఎంతో రద్దీగా ఉండే ఫ్రీర్ రోడ్డులో ఈరోజు ఉదయం ముగ్గురు సాయుధ వ్యక్తులు ఒక టాక్సీని అడ్డగించి, 50 వేల రూపాయలను అపహరించారు. ఒక వ్యాపారసంస్థ ఉద్యోగులు ముగ్గురు ఈ సొమ్మును తమ శాఖ కార్యాలయానికి తీసికొని వస్తుండగా ఈదోపిడీ జరిగినట్లు తెలుస్తోంది. వీరిని కత్తులతో ఉన్న ముగ్గురు వ్యక్తులు కారుమ అడ్డగించి, ఉద్యోగులను, డ్రైవరునుబయటకు గెంటవేసి, ఆకారులోనే పారిపోయారు. కాని రాత్రిఅయ్యేసరికి పోలీసులు పలువురిని అరెస్టు చేశారు. వీరివద్ద 40 వేల రూపాయల సొమ్ము కూడా దొరికింది. ఈ సొమ్మును వీరు బొంబాయి శివారైన పెర్లో ఒక గుడిసెలో పాతిపెట్టారు.

రు 170 వేల దొంగ బంగారం స్వాధీనం

పారిస్‌నుండి వచ్చిన ఒక అమెరికన్ వైమానిక సంస్థకాయాకు ఇంజనీరు శ్రీ యస్. జి. స్మిత్ వద్ద 170 వేల రూపాయలు విలువచేసే బంగారాన్ని కాంతక్ విమానాశ్రయంలోని కస్టమ్స్ ఉద్యోగులు స్వాధీనం చేసికొన్నారు. ఇక్కడ, పనిచేసే ఈ సంస్థకాయాకు ఒక ఇంజనీరు మూడు వారాలపాటు సెలవు పెట్టగా, ఆయన స్థానంలో పని చేయడానికి శ్రీ స్మిత్ వచ్చారు. ప్రత్యేకంగా తయారుచేసిన కోటులో ఈ బంగారం కాదాడనీ, ఒక్కొక్కటి 85 తులాల బంగారం 30 బంగారపుకడ్డీలు దొరికాయనీ అధికారులు తెలిపారు. దర్యాప్తుకోసం ఈయనను పోలీసులు నిర్బంధంలో ఉంచారు.

కరాచీలో బాగ్దాదుకూటమి సైనికసమితి సమావేశం

కరాచీ, మే 7: బాగ్దాద్ కూటమి దేశాల సైనిక సమితి సమావేశం జరుగుతుందని అభిజ్ఞవర్గాల వారు చెప్పారు.

కేరళంలో దేవాలయాల భూములమీద పన్నులు రద్దు!!

శ్రీపదం, శ్రీపాదరం పన్నుల తొలగింపును గూర్చి ప్రభుత్వం ఆలోచన

త్రివేంద్రం, మే 7: దేవాలయాల భూములమీద, తిరువాన్కూరు మహారాజా స్వంతి భూముల మీద వున్న పన్నులను తొలగించడాన్ని గురించి రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు కేరళ రెవిన్యూమంత్రి శ్రీమతి కె. ఆర్. గౌరి, నేడు పత్రికల ప్రశ్నలకు సమాధానం ఇస్తూ చెప్పారు.

శ్రీపదం అంటే

ఇందులో దేవాలయాల భూముల మీద వేసే పన్నులను శ్రీ పదం పన్నులని, మహారాజా స్వంతి భూములమీద వేసే పన్నులను శ్రీ పాదరం పన్నులని అంటారు. ఈరకంపన్నులుతిరువాంకూరు ప్రాంతంలో తప్ప, ఇతరత్ర ఎక్కడా లేవు. ఇప్పుడు వీటిని రద్దు చెయ్యడాన్ని గురించే రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు శ్రీమతి గౌరి చెప్పారు.

కవులు భూములమీద ఆదాయం

కేరళలో ప్రభుత్వం 65592 ఎకరాల భూమిని ఇతరులకు కౌలుకు ఇచ్చింది. వీటిమీద ప్రభుత్వానికి రు 746077 లు ఆదాయం వస్తోందని గూడా శ్రీమతి గౌరి సభ్యులకు తెలియజేశారు.

స్థలం చూపించిగాని స్థలం లేదనం

ఈ సందర్భంలో కేరళలో పోట్ల ప్రక్క భూములను ఆక్రమించుకున్న వారిని గురించిన ప్రశ్నలు చాలా వచ్చాయి. కాంగ్రెస్ ప్రతిపక్షం నాయకుడు, పోట్లప్రక్క స్థలాలను ఆక్రమించుకొన్న వారిని, ఆ స్థలాల్లోంచి వెళ్ళిపొడతారా? వెళ్ళిపొట్టంగా? అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రెవిన్యూ మంత్రి శ్రీమతి గౌరి ఇట్లా సమాధానం చెప్పారు: "పొట్టయ్యం త్రివేంద్రం మొదలైన చోట్ల పోట్లప్రక్క నేలలను కొంత మంది ఆక్రమించుకున్నారు. కొన్ని రాజకీయ పక్షాలు ఈ చెయ్యడాన్ని వెనుక వుండి చేయించాయని మాకు తెలుసు. అయినా, ఆ స్థలాలను ఆక్రమించుకున్న వారికి వేరే చోట్ల స్థలాలను చూపించిగాని వెళ్ళగొట్టలేము."

మరి పెద్ద మనుష్యుల సంగతో!

ఒక కమ్యూనిస్టు: పిల్ల సంగతి పక్క! వేల కొద్దీ ఎకరాలు ఆక్రమించుకున్న పెద్ద మనుష్యులువున్నారు. వారి సంగతి ఏమి చేస్తామంటారు?

మంత్రి-ఒక్కచోటలు మినహాయిస్తే తక్కిన అన్ని ఆక్రమణలను గురించి ప్రభుత్వం తగు తర్యలను అవలంబిస్తుంది.

10 కొత్త ఆస్పత్రులు

స్థానిక స్వపరిపాలనా శా